నాటి నేటి మేటి సినీ వీరులకు
నవచలన చిత్రవారపత్రిక
సినిమా రంజని

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 281
ఉదయం

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

ఆంధ్రపత్రిక వారి
కలువబాల
నవీన వినూత్న పక్షపత్రిక
3 సీరియల్స్ వుంటాయి! 4 కథలదాకా వుంటాయి. ఇవిగాక వనితలకు కావల్సిన అన్ని రకాల శీర్షికలూ. ప్రత్యేకం వంటలు-క్రీడలు-సంఘ జీవితంతో మహిళల పాత్ర ఒకటేమిటి? అన్ని వయసుల స్త్రీలకు కావాల్సిన అందం, ఆనందం కాలక్షేపం 'కలువబాల' మీకు అందిస్తుంది!

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు మంగళవారం 28-6-88 సంపుటం : 75 సంచిక : 88 పుటలు : 8 వెల : రు. 1.00

రద్దీని తట్టుకునేందుకు కాపీరైట్ రద్దు

పాఠ్యపుస్తకాలముద్రణ ప్రైవేట్ సంస్థలపరం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూన్ 27 :

పాఠ్యపుస్తకాలపై పెక్స్‌బుక్ ప్రెస్‌కు గల కాపీరైట్‌ను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకొన్నదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు వెల్లడించాడు.

వివిధ తరగతులకు ప్రభుత్వం పాఠ్యప్రణాళికలనునిర్ణయిస్తుందనీ, దానిని అనుసరించి ప్రైవేటు ముద్రణాలయాలు గూడా పాఠ్యపుస్తకాలను ముద్రించి ప్రచురించవచ్చునని శ్రీ రామారావు అన్నాడు.

ముఖ్యమంత్రి సోమవారం ఇక్కడ సంబంధిత అధికారుల సమావేశంలో పాఠ్యపుస్తకాల ముద్రణ, సంపిణీని గూర్చి సమీక్షించాడు.

పాఠ్యపుస్తకాల ముద్రణ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పెక్స్‌బుక్ ప్రెస్‌లో మాత్రమే జరుగుతుంది. పుస్తకాలకు గిరాకీ హెచ్చుగా ఉంది. ఈ గిరాకీని పెక్స్‌బుక్ ప్రెస్ తట్టుకోలేకపోవడంలో పుస్తకాల సంపిణీలో విపరీతమైన జాప్యం జరిగి విద్యార్థులు ఇబ్బంది పడవలసి వస్తోంది.

ఈ పరిస్థితిని తప్పించి విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందేట్టు చూడడానికి పాఠ్యపుస్తకాలపై కాపీరైట్‌ను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

అయితే ప్రైవేటు ముద్రణాలయాల వారు పాఠ్యపుస్తకాల కృత్రిమకొరతను సృష్టించకుండా ఉండానికి పెక్స్‌బుక్ ప్రెస్ వారుగూడా ఈ పుస్తకాల ముద్రణను కొనసాగిస్తారని ముఖ్యమంత్రి వెల్లడించాడు.

ముద్రించిన పుస్తకాలను అధీకృత విక్రయ కేంద్రాల ద్వారా విద్యార్థులకు సకాలంలో అందేట్టు చూడడానికి జాప్యాన్ని తొలగించడానికి తగు పద్ధతులు రూపొందించవలసినవనీ, ఈ సందర్భంగా అందే ఫిర్యాదులను తక్షణం విచారించి చర్యలు తీసుకోవలసిందని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించాడు.

పాఠ్యపుస్తకాలు రాష్ట్రంలోనినుండి మూల గ్రామాలకు సైతం సకాలంలో అందేట్లు చూడాలని ముఖ్యమంత్రి కోరాడు.

నెహ్రూ జంతు ప్రదర్శనశాలలో పులుల సఫారీని ముఖ్యమంత్రి శ్రీ రామారావు సోమవారం ప్రారంభించారు.

అటవీ శాఖా మంత్రి శ్రీ ముద్దు కృష్ణమనాయుడు గూడా ఈ చిత్రంలో ఉన్నారు.

ఎం.ఎల్.ఎ. లకు ఆఫీసుభవనాల నిర్మాణం

హైదరాబాద్, జూన్ 27:

రాష్ట్రంలోని 294 మంది శాసన సభ్యులకు వారి వారి నియోజకవర్గ కేంద్రాలలో పక్కా కార్యాలయభవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ఇలాంటి పథకం దేశంలోమరెక్కడా లేదని ముఖ్యమంత్రి శ్రీఎన్.టి. రామారావు అన్నాడు.

నియోజకవర్గం ప్రజలు తమ ఇబ్బందులు, కష్టనిష్ఠురాలు శాసన సభ్యునికి చెప్పుకోవాలంటే అతని కోసం ఎక్కడెక్కడికో వెళ్ళవలసి వస్తోందని, అందువల్ల ఎం.ఎల్.ఏలకు ఇలాంటి కార్యాలయాల అవసరం ఎంతైనా ఉన్నదని ముఖ్యమంత్రి అన్నాడు.

శాసన సభ్యులు తమ పదవిలో ఉన్నంతవరకు ఈ కార్యాలయాలను వినియోగించుకొని, ప్రజల ఇక్కట్లు తొలగించడానికి కృషి చేయాలన్నాడు.

తమది సంక్షేమ ప్రభుత్వం గనుక ప్రజాసంక్షేమానికి ఉద్దేశించిన ఈ నిర్ణయం తీసుకొన్నామని శ్రీ రామారావు చెప్పాడు.

ఏపార్టీ గెలవాలన్నా అన్నికులాల ఓట్లూకావాలి: ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూన్ 27 :

సమాజాన్ని కులాలుగా విభజించేందుకు రాజకీయపు ఎత్తుగడలలో కొందరు స్వార్థపరుల చేస్తున్న ప్రయత్నాలను ప్రజలంతా పంచుటేతంగా ఉండి వమ్ము చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు పిలుపు ఇచ్చారు.

హైందవ సమాజం ఎప్పుడు కులాలుగా విభజింపబడలేదని, స్వార్థపరులైన దగాకోరులు కొందరు కావాలని కులాలు అంటగడుతూ పరిపాలనకు కూడా మచ్చ అంటగడుతున్నారని విమర్శించాడు. సోమవారంనాడు నెహ్రూ 'జూ'పార్క్‌లోపులుల సఫారీపార్క్‌ను ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా మాట్లాడుతూ ఏ పార్టీ పరిపాలనకు వచ్చినా అన్ని కులాలు ఓట్లు వేస్తేనే వస్తుందని, ఏఒక్కకులం వారో వేస్తే అధికారంలోకిరాదని అన్నాడు.

ముఖ్యమంత్రి మొదట ఉపన్యాసం చేసి ముగించిన తర్వాతే కార్యక్రమంలో వందన సమర్పణ జరిగింది. అతర్వాత అటవీశాఖ పెద్దపులి పురిచిత్రంతో కూడిన పతాకాన్నివిహంగరించగా అపహుమానానికి అర్థం తాము చెబుతామని అంటూ అకస్మాత్తుగా ఆయన కులతత్వాన్ని మాట్లాడాడు.

జంతువులుకులతత్వం ఉండదని, మనుషులకే అది ఉందని, తినేతిండిలో, పీల్చేగాలిలో ఇంకలేనప్పుడు మనుషులకు మాత్రం ఎందుకీ కులాలనిఅయన ప్రశ్నించాడు.

కేవలం సిద్ధాంతాలు వల్లించి పేజీలు తిరగవేస్తే మంచి జరగదని, ఆచరణకు విత్తశుద్ధి కూడా అవసరమని ముఖ్యమంత్రి అన్నాడు. అదే స్ఫూర్తిలో దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా తమ ప్రభుత్వం పేదలకు 2రూపాయల కిలోబియ్యం, జనతా వస్త్రాలు పంపిణీ, పక్కా గృహాల నిర్మాణం చేపడుతున్నదని తెలిపాడు.

అధ్యక్షత వహించిన రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు ప్రసంగిస్తూ దేశంలోనే మొదటిసారిగా పులుల సఫారీపార్క్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేశామని చెప్పారు. తిరుపతిలో 8 వేల ఎకరాలలో వెంకటేశ్వర జూ పార్క్‌ను, విశాఖపట్టణంలో మూడున్నర కోట్ల వ్యయంతో మెరైన్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

అడవీశాఖ ప్రధాన కన్‌సర్వేటర్ శ్రీ హెచ్. కె. బాబు స్వాగతం చెప్పారు. వన్య ప్రాణుల సంరక్షణ ప్రధాన అధికారి శ్రీ పుష్పకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

కొండపల్లిని పట్టిస్తే రు. 2లక్షల బహుమానం

(విద్యారణ్య)

హైదరాబాదు, జూన్ 27 :

రాష్ట్రంలో నిరంతరంగా వరమేధానికి పాల్పడుతూ, విధ్వంస కాండను కొనసాగిస్తున్న నక్సలైట్లను అణిచివేయటానికి ప్రభుత్వం పటిష్టమైన వ్యూహాన్ని రూపొందించింది. కాగా సుమారు 96మంది తీవ్రవాద నాయకులను పట్టి ఇచ్చిన వారికి పెద్దఎత్తున బహుమతులను ప్రకటించింది.

ఈ బహుమతుల వివరాలనుపోలీసు శాఖ ఒక సర్క్యులర్ రూపంలో ఆయా ప్రాంతాలకు పంపించింది. మరో విశేషం నిడుదికన్నా ఆయా తీవ్రవాద నాయకులపైవున్న బహుమతులను ప్రభుత్వం రెట్టింపు చేసింది.

పీపుల్స్‌వార్‌గ్రూప్‌కు చెందిన నక్సలైట్లను పోలీసుశాఖ అత్యంత తీవ్రవాదులుగా పరిగణించిహెచ్చుమొత్తంలో బహుమతులను ప్రకటించింది.మహాడి 96మందిలో 95మంది పీపుల్స్‌వార్ గ్రూప్‌కు చెందినవారేనట. ఒక్కడు మాత్రం పైలాగ్రూప్ నాయకుడు పైలా వాసుదేవరావు.

పీపుల్స్‌వార్‌గ్రూప్ నాయకుడు కొండపల్లి సీతారామయ్యకుపట్టి ఇచ్చిన వారికి లేదా అచూకీ తెలిపినవారికి రెండులక్షలరూపాయలను బహుమతిగా ప్రభుత్వం ప్రకటించింది. మిగతా పీపుల్స్‌వార్ నాయకులపై ఒక్కొక్కరి మీద లక్షరూపాయలచొప్పున బహుమతులను ప్రకటించింది.

పీపుల్స్ వార్ గ్రూప్‌కే చెందిన మరికొందరు నాయకులు ఐ.వి. సాంబశివరావు, ముక్కునూరి రెడ్డి, ముప్పాల లక్ష్మణ్‌రావు, ముల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ ప్రహ్లాద్, పులి అంజయ్య సంబళ్ళ శేషరావు అలియాస్ కృష్ణ, గంధంరామస్వామి అలియాస్ సాగర్‌లను పట్టి ఇచ్చిన వారికి లేదా అచూకీ తెలిపిన వారికి లక్షరూపాయల చొప్పున బహుమతులను ప్రకటించాడు.

తాగా పైలా గ్రూప్ నాయకుడైన పైలా వాసుదేవరావు మీద కేవలం రు.25వేలు మాత్రమే బహుమతిని ప్రకటించాడు.

పోలీసు ఉన్నతాధికారి ఒకరు 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో మాట్లాడుతూపై విషయాన్ని తెలిపాడు.

ఇదేలావుండగా పోలీసులకు, నక్సలైట్లకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్లలో 1987లో 29 మంది, 88లో 22 మంది నక్సలైట్లు చనిపోయారు.

ఇదే విధముగా ఎన్‌కౌంటర్లలో 1987లో నక్సలైట్లు 19 మంది పోలీసులను చంపివేశారు. వీరిలో ఇద్దరు సబ్‌ఇన్స్‌పెక్టర్లు, నలుగురు హెడ్ కానిస్టేబుళ్ళు, 13 మంది కానిస్టేబుళ్ళు ఉన్నారు.

కాగా 1987లో 77 మంది, 1988లో 28 మంది అమాయకులను నక్సలైట్లు చంపేశారని ఆ ఉన్నతాధికారి తెలిపాడు.

ఢిల్లీకి పయనమైన గూర్కా నాయకుడు

డార్జిలింగ్, జూన్ 27 :

గూర్ఖాలాండ్ సమస్య విషయంపై చర్చలు జరపడానికి జి.ఎన్.ఎల్.ఎఫ్. నాయకుడు శ్రీ సుభాష్‌ఘీసింగ్ ఢిల్లీ వెళ్ళారు. అయన అక్కడ హోం మంత్రి శ్రీ బూటాసింగ్‌తో చర్చలు జరుపుతారని అభిజ్ఞ వర్గాల భోగట్టా. శ్రీ ఘీసింగ్ మంగళవారం సాయంత్రం ఢిల్లీ చేరుకొంటున్నారు.

నిరాయుధీకరణ
నిరంతర శాంతి సాధన
అవసరమంటున్నారు
అదే పనిగా రాజీవ్‌గారు!
ఇరుగు పొరుగు జియ్యాగారు
ఇవేమి పట్టించుకోరు
ఇరకాటాల పోరు
ఇబ్బడి ముబ్బడి అవుతున్న తీరు!
మంచితనం
మరి చేతకానితనమా
మన పనితనం
మరీ పనికిమాలినతనమా!

– శ్రీరమేశ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 27:

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు. 30 కోట్ల ఖర్చుతో నిర్మించిన 7473 గృహాలను జూలైలో ప్రారంభించి, మరో రు. 30 కోట్ల పెట్టుబడితో నిర్మించే 5 వేల గృహాలకు శంకుస్థాపనలు చేయాలని నిర్ణయించింది.

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి శ్రీ జి. రాజేశంగౌడ్ సోమవారం సచివాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జూలై 1వ తేదీ నాటికి హౌసింగ్ బోర్డు నెలకొల్పి 28 సంవత్సరాలు పూర్తి అవుతోందనీ, అవతరణదినోత్సవ సందర్భంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో రు. 30 కోట్లలో నిర్మించిన 17 కాలనీలకు జూలైలో ప్రారంభోత్సవాలు, మరో రు. 30 కోట్లలో 18 చోట్ల ఇళ్ళ నిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తామని తెలిపాడు.

విశాఖపట్టణం సమీపంలోని పోరిన మల్లాయపాలెంలోనిర్మించిన 908ఇళ్ళ కాలనీకి, విజయవాడ భవానీపురంలో నిర్మించిన 1368 ఇళ్ళకు అనంతపురంలోని చెయ్యి ఇళ్ళకు, హిందూపురంలోని 182ఇళ్ళకు వచ్చేనెలలో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు చేస్తారని శ్రీ గౌడ్ చెప్పాడు.

ఇంకా తణుకు, ఒంగోలు, తిరుపతి శ్రీకాళహస్తి, ప్రొద్దుటూరు, అనోని, నిజామాబాద్, వడ్డేపల్లి (వరంగల్) మహబూబాబాదు, జోగిపేట, జహీరాబాద్, మిర్యాలగూడా, వికారాబాద్, చీకటిపల్లిలలో నిర్మించిన ఇళ్ళ కాలనీలు జూలై నెలలో ప్రారంభించబడతాయి.

శ్రీకాకుళం, విజయనగరం,ఏలూరు, నర్సాపురం, రామచంద్రాపురం, తిరుపతి, కర్నూలు, నంద్యాల, జమ్మికుంట, కరీంనగర్, తిప్పన్నపేట (జగిత్యాల), మెదక్, నల్గొండ, సూర్యాపేట, పనపర్తి, లక్ష్మీగూడా, పోచారం, కందికల్లు, సనత్‌నగర్, విజయవాడ (భవానీపురం)లలో నిర్మించే ఇళ్ళ

7 వేల గృహాలు ప్రారంభం; మరో 5 వేలకు శంకుస్థాపన

కాలనీలకు వచ్చేనెలలో శంకుస్థాపనలు జరుగుతాయి.

జూలైలో శంకుస్థాపనలు చేస్తున్న 5 వేల ఇళ్ళ నిర్మాణం రెండేళ్ళలో పూర్తి చేస్తామని శ్రీ గౌడ్ తెలిపాడు.

రాష్ట్ర హౌసింగ్ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డిగూడా పత్రికా ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నాడు.

హౌసింగ్‌బోర్డు జూలైలో నిర్మించే ఇళ్ళలో 5శాతం శాసన సభ్యులకు రిజర్వు చేస్తామని మంత్రి చెప్పాడు.

అదే విధంగా హైదరాబాదు చుట్టుప్రక్కల లక్ష్మీగూడా, పోచారం, కొత్తపేట్లలో నిర్మించే ఇళ్ళలో ఒక శాతం జర్నలిస్టులకు రిజర్వు చేస్తామని అయన అన్నాడు.

బోర్డుకు పోచారంలో750 ఎకరాలు, కొత్తపేట్లలో 1300 ఎకరాలు స్థలం ఉన్నట్లు మంత్రి చెబుతూ, ఈ రెండు బోర్డు ఉప పట్టణాలను సకల సౌకర్యాలతో ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు తెలిపాడు.

2010 నాటికి మధ్యతరగతి వారికి ఇళ్ళ సమస్య ఉండదు

రాష్ట్రంలో మధ్య తరగతి వారికి 2010 సంవత్సరం నాటికి ఇళ్ళ సమస్య లేకుండా చేస్తామని శ్రీరాజేశంగౌడ్ చెప్పాడు.

ఇళ్ళ స్థలాలు కలిగిన వారికి ఇళ్ళ నిర్మాణానికి హడ్కో ద్వారా హౌసింగ్ బోర్డు రుణాలు ఇప్పిస్తుందని అయన చెప్పాడు.

నత్త నడక

బలహీనవర్గాల గృహ నిర్మాణం మినహా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, హౌసింగ్‌బోర్డు ఎన్ని ఇళ్ళను నిర్మించిందని ఒక విలేఖరి మంత్రిని అడగ్గా, అందుకు అయన సూటిగా సమాధానం ఇవ్వకుండా బోర్డు కార్యక్రమాలు నత్తనడక నడిచాయనీ, తమ ప్రభుత్వ హయాంలో కార్యక్రమాలు వేగం అందుకొన్నాయని అన్నాడు.

బోర్డు అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, ఇంతవరకు బోర్డు కార్యక్రమాలను సమీక్షించడం జరగలేదన్నాడు. బోర్డు అవతరణ దినోత్సవ సందర్భంగా జూలై 1న పోలో ప్రదర్శన ఏర్పాటు చేశామనీ, బోర్డు పని తీరుపై ప్రత్యేక సంచికను ఆర్‌ఓ మంత్రి ఆవిష్కరిస్తారని చెప్పాడు.

బోర్డు ఇళ్ళు కేటాయించిన వారికి పాస్ పుస్తకాలు ఇవ్వాలని నిర్ణయించామనీ, మండలగా దాగ్‌లింగంపల్లి వారికి ఈ పుస్తకాలు ఇస్తామని అయన చెప్పాడు.

బోర్డుకు 12 డివిజన్లు ఉన్నాయనీ, దాగానేచేసిన డివిజన్‌కుమంచినేపనిచేసిన ఉద్యోగులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేస్తామన్నాడు.

వి.పి.సింగ్ కన్వీనర్‌గా జులైలో ఫెడరల్ పార్టీ

భువనేశ్వర్, జూన్ 27:

కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా జనతా, కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు ఏర్పాటు చేయదలచిన ఫెడరల్‌పార్టీ నచ్చే సార్వజనీన సమావేశాలుఅరంభమయ్యేలోపున, అంటే జూలై 27లోగా రూపుదిద్దుకోగలదనిజనతాపార్టీ సీనియర్ నాయకుడు శ్రీ బిజూ పట్నాయక్ అన్నారు.

ఈ కొత్తపార్టీకి జనమోర్చా నాయకుడు శ్రీ వి.పి.సింగ్ సమన్వయకర్త కాక కన్వీనర్‌గా వుండవచ్చని ఆయన వెల్లడించాడు. కొత్తపార్టీ ఉమ్మడి కార్యక్రమం ప్రాతిపదికపై పనిచేసే యునైటెడ్ ఫ్రంట్‌లా వుంటుందని ఆయన వివరించాడు.

జనతాపార్టీ, లోక్‌దళ్,తెలుగుదేశం, అస్సాం గణపరిషత్, ద్రవిడమున్నేత్ర కజకం, జనమోర్చాలు కొత్త పార్టీలో భాగాలుగా వుంటాయని శ్రీ పట్నాయక్ అన్నాడు.

ఈ విధంగా ఏర్పడిన కొత్తపార్టీ డి.యం.కె., ఉభయ కమ్యూనిస్టుపార్టీలూ, ఇతర వామపక్షాలతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకోగలదని ఆయన అన్నాడు.

కొత్త పార్టీలో భాగస్వాములైన వివిధ పార్టీలు వచ్చే పార్లమెంటు ఎన్నికలలో ఒకే పతాకం క్రింద ఒకే ఎన్నికల చిహ్నంలో పోటీ చేయగలవని శ్రీ పట్నాయక్ వెల్లడించాడు.

కొత్త పార్టీ విధానాలు, కార్యక్రమాలు రూపొందించబడుతున్నాయని ఆయన అన్నాడు.

తెలుగుదేశం, డి. ఎం. కె. అస్సాం గణపరిషత్ వంటి ప్రాంతీయపార్టీలు తమ అస్తిత్వాన్ని కొత్త ఫెడరల్ పార్టీలో విలీనం చేయటానికి అంగీకరిస్తాయా అని ప్రశ్నించగా శ్రీ పట్నాయక్ ఎన్నికలలో పోటీకి సంబంధించి ప్రాంతీయపార్టీలు అందుకు అంగీకరించగలవని అన్నాడు.

అయితే ఈ ప్రాంతీయపార్టీలు తమ తమ రాష్ట్రాలలో తమ స్వంత అస్తిత్వాన్ని, వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకొనగలవని శ్రీ పట్నాయక్ వివరించాడు. ఫెడరల్‌పార్టీలో భాగస్వామ్యంగంపజేలు ఒకవేళ ఎన్నికల్లో మెజారిటీసాధిస్తే శ్రీ వి.పి.సింగ్‌ను తమ నాయకుడుగా, రానున్న ప్రధానమంత్రిగా అంగీకరించగలవా అని ప్రశ్నించగా, ఎవరు ప్రధాని అన్న విషయాన్ని చివరకు నిర్ణయించేది కొత్తగా ఎన్నికైన ఎం.పి.లేనని శ్రీ పట్నాయక్ అన్నాడు.

పి.టి.ఆర్.కు మంత్రిపదవి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 27:

''అలహాబాద్‌లో కాంగ్రెస్ ఓడిపోయిందని చెప్పడంకాదు. తిరుపతి లోక్‌సభ ఉపఎన్నిక పెట్టమనండి, కాంగ్రెస్ సత్తా చూపిస్తాం. అప్పుడు చూద్దాం. ఎవరు రాజీనామా చేయాలో'' అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావును కేంద్రపరిశ్రమలమంత్రి, పి.సి.సి, అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు చాలెంజ్ చేసారు.

శ్రీ వెంగళరావును నేటి ఉదయం ఇక్కడ పత్రికా ప్రతినిధులు కలిసికొని అలహాబాద్ ఉపఎన్నికపై ముఖ్యమంత్రి శ్రీఎన్.టి. రామారావు వ్యాఖ్యను గురించి అడుగగా,''ఎక్కడి విషయమో ఎందుకు ? మన రాష్ట్రంలోనే తిరుపతి లోక్‌సభకు ఉపఎన్నిక జరగాలి కదా. ఈ ఎన్నిక జరపమనండి, ఎవరి సత్తా ఏమిటో తెలుస్తుంది. మహానాడు తర్వాత తమ బలం పెరిగిందని చెబుతున్నారు కదా! ఈ ఉప ఎన్నిక పెడితే అయన పరాక్రమం ఏమిటో తెలుస్తుంది' అన్నాడు. లోక్‌సభ ఉప ఎన్నికల నిర్వహణకు కూడా రాష్ట్ర ప్రభుత్వాలే నిధులు చేయవలసి ఉన్నదని మరో ప్రశ్నకు శ్రీ వెంగళరావు బదులు చెప్పారు.

''అలహాబాద్‌లో కాంగ్రెస్ ఓడిపోయినందువల్ల ప్రధానమంత్రి పదవికి శ్రీ రాజీవ్‌గాంధీ రాజీనామా ఇవ్వాలని శ్రీ ఎన్.టి.ఆర్ కోరారు. మరిఇక్కడ మేం చోలవరం, రాజోలి గూడెం, కాళహస్తి నియోజక వర్గాల నుంచి అసెంబ్లీకి జరిగిన ఉపఎన్నికలలో గెలిచాం, గుంటూరు జిల్లా పరిషత్ గెలిచాం. అయిన రాజీనామా ఎందుకు ఇవ్వలేదు? పైగా హైకోర్టు అయిన అభిసేతి పర్యంతం పాల్పడినట్లు ధృవపరచింది. అప్పుడుకూడా ఆయన రాజీనామాఎందుకు ఇవ్వలేదు? ముఖ్యమంత్రి రాజీనామా ఇవ్వడానికి ఇవి సరిపోవా? ఇలాంటి పరిస్థితిలో ఉన్న శ్రీ రామారావుకు శ్రీ రాజీవ్‌ను రాజీనామా కోరే నైతిక హక్కు ఎక్కడ ఉంది?'' అని శ్రీ వెంగళరావు ప్రశ్నించాడు.

తిరుపతి ఉపఎన్నిక పెట్టుమనండి; రాజీనామా విషయం తేలిస్తాం

ఏ. సి. సి. పునర్వ్యవస్థీకరణను గురించి ప్రశ్నించగా, ఎ.ఐ.సి.సి.లో పదవీ ఎత్తివేత త్వరలో మార్పులు జరగబోతున్నాయనీ, అ తర్వాత పి. సి. సి. పునర్వ్యవస్థీకరణ జరుగుతుందనీ అయిన చెప్పారు.

రాయలసీమ, తెలంగాణాల్లో పర్యటన

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి సకలచర్యలు తీసికొంటున్నామని మరో ప్రశ్నకు శ్రీ వెంగళరావు జవాబు చెప్పాడు. నెల్లూరుజిల్లాలో ఇందుమిందన్నింటినీ పర్యటించామనీ, రేపు ప్రకాశం, గుంటూరుజిల్లాలకు వెడుతున్నాననీ చెప్పాడు. జూలై రెండవవారంలో రాయలసీమ జిల్లాలో పర్యటిస్తానని, పార్టీమెంటు సమావేశం ప్రారంభం కావడానికి ముందు తెలంగాణా జిల్లాలలో పర్యటించదలిచానని అయిన తెలిపాడు. అ తర్వాత ప్రాంతీయ సమీక్షలను నిర్వహించగల మన్నాడు.

రాష్ట్రంలో పరిశ్రమలు: జపాన్ ఆసక్తి

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు స్థాపించడానికి జపాన్ ఏమైనా ఆసక్తి చూపిందా అని ప్రశ్నించగా, ''ఇందుకు జపాన్ ఎంతో ఆసక్తి చూపుతోంది. ఇక్కడ విద్యుత్ యిస్తే, కొన్ని పరిశ్రమలైనా వస్తాయి'' అని శ్రీ వెంగళరావు చెప్పాడు.

రాష్ట్రంలోని నిర్వచ్ఛక్తి పరిస్థితి గురించి అడిగినప్పుడు, రామగుండం కర్మాగారంలో విద్యుత్ కేంద్రంలో ఒక యూనిట్‌లో 500మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుందని కేంద్రమంత్రి చెప్పారు.

చెట్టు కోసం 50ఏళ్ళ కొట్లాట

సిరిసిల్లా (అస్సాం), జూన్ 27: కోర్టుకెక్కినవాడు, కాటికెళ్లినవాడు ఒకటే అంటాడు కొంటె పెద్దలు. ఎవరేమనుకుంటే మాకేమని ఇద్దరు ఇడుగు పొడుగువాడు ఒక చెట్టును పంచుకునే విషయమై గత 50ఏళ్ళ నుండి కోర్టుకు తరుగుతున్నారంటే ఎంత బిడికంటాడు!

అస్సాంలోని కచర్ జిల్లాగోసీగ్రామ్ అనే గ్రామంలో శ్రీ లలిత్ మోహన్ నాథ్, శ్రీ మానిక్ చంద్రనాథ్ అనే ఇద్దరు ఇడుగుపొడుగుగా నివసిస్తుండేవారు. వీరి రెండు యిళ్ళతుమధ్య తగుదునమ్మా అంటూ ఒక పెద్దచెట్టు తష్టవేసివుంది. ఆ చెట్టు నాదంటే-నాదంటూ లలిత్, మానిక్‌లు గొడవపడి 50ఏళ్ళక్రితం కోర్టుకెళ్ళారు. పదవ కోర్టువాడు 'లోక్ అదాలత్' న్యాయస్థానానికి ఈ కేసుపై తీర్పు చెప్పమని ఉత్తర్వులు జారీచేశారు.

లోక్ అదాలత్ న్యాయధీశులు శ్రీ జె.సి. దాస్ తీర్పు చెబుతూ ప్రఖ్యాత రష్యన్ రచయిత లియోటాల్‌స్టాయ్ చెప్పిన కథ ఒకదానిని ఉదహరించి ఒక చెట్టు విషయంలో 50 ఏళ్ళ నుండి కోర్టుకు తిరగడానికి సిగ్గుగాలేదా అంటూ చీవాట్లు పెట్టి ఆ చెట్టును ఉమ్మడి ఆస్తిగా ప్రకటించాడు. అటు తదువాత లలిత్, మానిక్‌లు చెట్టాపట్టాలేసుకుని ఇంటిదారి పట్టారనుకోండి.

ఇంతకీ టాల్‌స్టాయ్ కథసంగతి ఏమిటంటే ఆయన ఇంటిదగ్గరలో వున్న యిద్దరు మిత్రులు ఒక కోడి గుడ్డు ఎవరికి చెందాలన్న విషయంలో గొడవపడి ఒకరి ఇల్లు మరొకరు కాల్చుకున్నారట. అదండీ టాల్‌స్టాయ్‌గాడు తిరిగి జీవించి వైన చెప్పినమిత్రులకుచెప్పిన కథ.

బి. డి. ఎల్. హెచ్. ఎం. ఎస్.దే

హైదరాబాద్, జూన్ 27:

కూకట్‌పల్లిలోని బి. డి. ఎల్. కెమికల్స్ రిమిటెడ్ ఫ్యాక్టరీలో ఆదివారం నాడు జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో ఐ. ఎన్. టి. యు. సి-హైహెచ్. ఎమ్. ఎస్. పూర్తి విజయాన్ని సాధించింది.

అధ్యక్ష పదవికి బి. ఎన్. టి. యు. సి. తరపున పోటీ చేసిన శ్రీ వి. జనార్దన్‌రెడ్డిపై హెచ్. ఎమ్. ఎస్. అభ్యర్థి శ్రీ ఎమ్. మాధవరెడ్డి పెద్ద మెజారిటీతో గెలుపొందాడు. కార్మిక సంఘం మిగతా పదవులన్నింటినికూడా హెచ్. ఎమ్. ఎస్. కైవసం చేసుకుంది.

వీప్-వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీ కె. సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీ అహ్మద్‌ఖాన్, శ్రీ జి. రాంచందర్ ప్రధానకార్యదర్శిగా శ్రీ ఎస్. జ్ఞానేశ్వర్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ టి.వి. చంద్రన్, శ్రీ అనిరాజ్, శ్రీ సుందర్‌రాజు, కోశాధికారిగా శ్రీ సాంబురంగారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా శ్రీ అంథోని, శ్రీవిజయ్ కుమార్, శ్రీ పి. ప్రకాష్, శ్రీవీరేశం, శ్రీ జంగయ్య, శ్రీ హర్బన్‌సింగ్‌లు ఎన్నికయ్యారు.

హెచ్.ఎమ్.ఎస్. అభ్యర్థుల్ని ఎన్నుకున్నందుకు కార్మికులకు శ్రీ మాధవరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆదివారంరాత్రి 10గం.లకుగాని ఎన్నికల ఫలితాలు అధికారికంగా వెలువడలేదు. కిట్లలెక్కింపు సమయంలో బి.ఎన్.టి.యు.సి, హెచ్.ఎమ్.ఎస్. ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. రెండుసార్లు పోలీసులు ఫ్యాక్టరీకు దిగారు. ఫ్యాక్టరీ ఆవరణ అంతా భయంకర వాతావరణం అలుముకుంది. పోలీసులు ఫ్యాక్టరీ సెక్యూరిటి సిబ్బంది రంగంలోకిదిగి ఇరువర్గాలవారిని శాంతపరిచారు.

బి.డి. పర్. ఫ్యాక్టరీ ఎన్నికల సందర్భంగా పోలీసు బందోబస్తుభారీగా కనిపించింది. సివిల్ డ్రెస్‌లో కూడా పోలీసు అధికారులు ఫ్యాక్టరీ ఆవరణలో కనిపించారు. మొత్తానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎన్నికలు/ సాఫీగా సమ్యంగా ముగిసాయి.

కర్ణాటక జనతాలో కొల్కిరాని సయోధ్య

బెంగుళూరు, జూన్ 27:

కర్ణాటక జనతా పార్టీ శాఖలో ఏర్పడిన సంక్షోభాన్ని నివారించేందుకై తరలి వచ్చిన పార్టీ అగ్రనాయకుల అభిప్రాయభేదాలు లోను, ముఖ్యమంత్రి శ్రీ హెగ్డే లోను జరుపుతున్న చర్చలు వెంకటపరోజుకు చేరుకున్నాయి.

ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డేతో అల్పాహార విందు సమావేశంలో జనతా నాయకులు శ్రీ చంద్రశేఖర్, అధ్యక్షులు శ్రీఅజిత్‌సింగ్, శ్రీమధు దండావతే, శ్రీ ఇందూభాయ్ పటేల్ పాల్గొని చర్చలు జరిపారు. అయితే చర్చలలోని అంశాలను వెల్లడించడానికి వారు నిరాకరించారు.

రాజీవ్ గద్దెదిగితేకాని బోఫోర్స్ రహస్యాలు బయటపడవు: జైపాల్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 27:

ఉత్తరాది రాష్ట్రాలలో ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో ప్రతిపక్షాల అభ్యర్థుల ఘన విజయం ప్రధాని శ్రీరాజీవ్ గాంధీపట్ల ప్రజలకుగల అవిశ్వాసాన్ని రుజువు చేస్తోందని జనతా పార్టీ నేత ఉరీ పార్టీ ఉప నాయకుడు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

ఈ ఉపఎన్నికల ఫలితాలవల్ల కాంగ్రెస్ ముఖ్య మంత్రులను- రాత్రికి రాత్రి మార్చడం. కేంద్రంలో మంత్రులను మార్చడంవల్ల ఫలితం ఉండదనీ, దేశ ప్రధాన మంత్రిని, కాంగ్రెస్ నాయకత్వాన్ని మార్చవలసిన పరిస్థితి ఏర్పడిందని శ్రీ జైపాల్‌రెడ్డి సోమవారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో అన్నారు.

బోఫోర్స్ శంకరోణంలో తన తప్పిదాన్ని, ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పరాజయాన్ని కప్పిపుచ్చుకోడానికి శ్రీరాజీవ్‌గాంధి అమాయకులైన తన అనుచరుల శాఖలను మార్చారని శ్రీరెడ్డి విమర్శించారు.

ఈ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల పరాజయం నుండి ప్రజల దృష్టిని మళ్ళించడానికే ప్రధాన మంత్రి ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర ముఖ్య మంత్రులను మార్చి, కేంద్ర మంత్రి వర్గంలో మార్పులు, చేర్పులు చేశారని ఆయన అన్నాడు.

బోఫోర్స్ శంకరోణంలో శ్రీ విన్ చద్దాకు సంబంధం ఉన్నట్లు హిందూ దిన పత్రికలో డాక్యుమెంట్లతో సహా రుజువైనప్పటికి ఆయనను ఇంతవరకు అరెస్ట్ చేయకపోవడంవల్ల శ్రీ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు. ఈవ్యవహారంలో శ్రీచద్దాను పట్టుకోవడం తప్ప కేంద్ర సంస్థలు మరేమీ చేయలేవని ఆయన అభిప్రాయపడ్డారు.

శ్రీ రాజీవ్‌గాంధి ప్రధాన మంత్రి పదవి నుండి వైదొలగనిదే బోఫోర్స్ శంకరోణంలో అజ్ఞాతంగా ఉన్న వ్యవహారాలు బయటపడవని శ్రీ రెడ్డి అన్నారు.

అకాలీ నాయకుల బహిష్కరణ

లూధియానా, జూన్ 27

సమిష్టి అకాలీదళ్ అధ్యక్షవర్గం పార్టీకి చెందిన ఏడుగురు సీనియర్ నాయకులను పార్టీ నుండి అరుసంవత్సరాలపాటు బహిష్కరించింది.

లూధియానాలో ఆదివారం సమావేశమైన పార్టీ అధ్యక్షవర్గం ఈ నిర్ణయం తీసుకుంది. అధ్యక్షవర్గంలోని 18మందిలో 9మంది ఈ సమావేశానికి హాజరయినట్లు పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

బహిష్కరించిన సభ్యులలో పార్టీ కార్యదర్శి శ్రీ మరిజిత్‌సింగ్ (రంకత్లా); పార్లమెంటుసభ్యుడు శ్రీ వమీందర్‌సింగ్; ఎస్‌జిపిసి శాశ్వతాధ్యక్షులు శ్రీ రంగ్‌రేటా, కార్యదర్శి శ్రీ మాన్‌సింగ్‌లుఉన్నట్లు ఆయన తెలిపారు.

సాగర్ విద్యుత్ కేంద్రం సంవత్సరంలోగా పూర్తి

నాగార్జునసాగర్, జూన్ 27:

నాగార్జునసాగర్ ఎడమకాలువ జల విద్యుత్ కేంద్రం నిర్మాణం పనులు వచ్చే సంవత్సరంలోగా పూర్తికాగలవని ఎన్.ఇ. శ్రీ జి. మురహరి విలేఖరులకు తెలిపారు. ఈ జలవిద్యుత్ కేంద్రానికి రెండుయూనిట్లుఉంటాయని, దీనిద్వారా అరవై మెగావాట్ల విద్యుత్ శక్తి ఉత్పత్తి అవుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం దీని సివిల్‌పనులు పూర్తికానున్నాయని ఆయన అన్నారు.

గ్రేట్ బ్రిటన్‌కుచెందిన 'బోవింగ్' అనే సంస్థ ఈ రెండు యూనిట్లకు జనరేటర్లను సరఫరాచేసిందని, ఈ జనరేటర్లను అమర్చే బాధ్యతనుకూడా ఈ సంస్థ చేపడుతుందని శ్రీ మురహరి చెప్పారు. ఎడమకాల్వకు నీరు విడుదలచేసే కాలంలోనే ఈ జలవిద్యుత్‌కేంద్రం పనిచేస్తుందని ఆయన స్పష్టంచేశారు. నాగార్జునసాగర్‌వద్ద అణువిద్యుత్‌కేంద్రం నిర్మాణంఅవశ్యకతనుగుర్తించి ఆయన ప్రస్తావిస్తూ,జలవిద్యుత్ కేంద్రాలద్వారా ఉత్పత్తి అవుతున్న విద్యుత్ రాష్ట్ర అవసరాలను తీర్చలేకపోతోందని ఆయన అన్నారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి బొగ్గును ఎక్కువగా వాడవలసివస్తున్నది. మన బొగ్గు నిల్వలు తరిగిపోయే ప్రమాదం ఉందని, అందేగాక థర్మల్, హైడల్ విద్యుత్తులకన్నా అణువిద్యుత్ తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అవుతుందని ఆయన చెప్పారు. ప్రజాందోళనను దృష్టిలో ఉంచుకొని నాగార్జునసాగర్‌వద్దకాక మరొకచోట అణువిద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటుచేయదలుచుకుంటే స్థలాన్ని ఏర్పాటుచేయుటకు మరియొక పదిక్షణ పట్టవచ్చని ఆయన అభిప్రాయపడ్డాడు. అ తర్వాత నిర్మాణానికి మరికొంత కాలం పట్టవచ్చని, ఈ విధంగా దాప్యం జరిగితే మన రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్ కొరత ఏర్పడుతుందని శ్రీ మురహరి చెప్పారు.

మంత్రి ప్రకటనపై బాబూరావు వర్గీయుల కినుక

అనకాపల్లి, జూన్ 27: అనకాపల్లి మండలాధ్యక్షుడు శ్రీ కొణతాల బాబూరావు, రాష్ట్ర పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ దాడి వీరభద్రరావుల మధ్య విభేదాలను పరిష్కరించినట్లు విశాఖజిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ రెడ్డి సత్యన్నారాయణ,పార్లమెంటు సభ్యుడు శ్రీ పెతకంశెట్టి అప్పల నరసింహం చేసిన పత్రికా ప్రకటనలపై ఇక్కడి బాబూరావు వర్గీయులు ప్రతిస్పందించారు.

ఈ సందర్భంగా 16 వ తేదీన జిల్లా ఇన్‌చార్జి మంత్రితో జిల్లాలోని ఇతర తెలుగుదేశం నాయకులతో గోపాలపట్నంలో పార్లమెంటు సభ్యుడు శ్రీ పెతకంశెట్టి అప్పలనరసింహంఇంటిలో రహస్య సమావేశం జరిగింది. ఈ సమావేశం జరగడానికి శ్రీఅప్పలనరసింహమే చొరవ తీసుకున్నాడు. ఈ సమావేశంలో ఈ ఇరువురి ఆరోపణలు తెలుసుకునేందుకు పరిష్కర్తలు ఇరువురుకు అవకాశం ఇచ్చారు.

తొలుత తన ఆరోపణలను శ్రీ బాబూరావు పేర్కొన్నారట.

మంత్రి ఏకపక్షంగా అనకాపల్లి మండలం పరిధిలో వ్యవహరిస్తున్నారని, ఈ మండలం పరిధిలో గల కార్యక్రమాలకు మండల అధ్యక్షునికి సమాచారం లేకుండా చేస్తున్నారని, ఇటీవల తన అరెస్టు సందర్భంగా పోలీసులను తన మంత్రి ప్రోత్సహించినట్లు తనకు పోలీసుల నుండి సమాచారం అందినట్లు చెప్పారని తెలిసింది.

ఆ తరువాత మాట్లాడిన మంత్రి శ్రీ వీరభద్రరావు తనకు బాబూరావు అరెస్టు సంగతి తెలియదని, ఇకపై కలిసి పనిచేద్దామని, మీకు ఇష్టం లేకపోతే తన పదవికి రాజీనామా చేస్తానని పరికరని తెలిసింది.

ఈ విషయంలో ఆ సమావేశంకు హాజరయిన శాసనసభ్యులు, జిల్లా తెలుగుదేశం నాయకులు ఈ విధేయతకు స్వస్తి పలకాలని, శ్రీ దాబూరావు, ఉపమంత్రి శ్రీ వీరభద్రరావులు ఇరువురు ఐక్యంగా వుండాలని, రానున్న పంచదార కర్మాగారం ఎన్నికల సందర్భంగా ఇరువురు కలిసి పనిచేయాలని వారు కోరారట.

కుదిరిన అంగీకారం

శ్రీ దాబూరావుపై దళిత నాయకుడు శ్రీ సన్యాసిరావు సెట్టిన పోలీసు కేసును ఉపసంహరింపజేయడం, అనకాపల్లి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరును బదిలీచేయాలని అన్నారు.

శ్రీ దాబూరావు వర్గీయులకు పరువరాచేసిందని, ఈ సంస్థ చేపడుతుందని శ్రీ మురహరి చెప్పారు. ఎడమకాల్వకు నీరు విడుదలచేసే కాలంలోనే ఈ జలవిద్యుత్‌కేంద్రం పనిచేస్తుందని ఆయన స్పష్టంచేశారు. నాగార్జునసాగర్‌వద్ద అణువిద్యుత్‌కేంద్రం నిర్మాణంఅవశ్యకతనుగుర్తించి ఆయన ప్రస్తావిస్తూ,జలవిద్యుత్ కేంద్రాలద్వారా ఉత్పత్తి అవుతున్న విద్యుత్ రాష్ట్ర అవసరాలను తీర్చలేకపోతోందని ఆయన అన్నారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి బొగ్గును



శేషం "చైతన్య రేఖలు" ఆవిష్కరణ

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 27:

తెలుగు సాహిత్యంలో వస్తున్న మార్పులను, పరిణామాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పత్రికల మీద వుందని అధికార భాషా సంఘం చేర్మన్ డా. నండూరి రామకృష్ణమాచార్యులు అన్నారు.

స్థానిక శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో శ్రీశేషం రామానుజాచార్యుల 'చైతన్యరేఖలు', శ్రీ సుందర దేశికుల "భోగిమంటలు" కవితా సంకలనాల ఆవిష్కరణోత్సవ సభలో శ్రీరామకృష్ణమాచార్యులుపై విధంగా అన్నారు. సమకాలీన సాహిత్య విశేషాలద్వారా సమాజాన్ని జాగృత పరచాలని కూడ ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఆంధ్ర శాఖాధ్యక్షులు డా. తులశేఖరరావు రాసిన కవితా సంకలనాలను ఆవిష్కరించారు.

సాహిత్య పరమావధి లోకకల్యాణం కావాలేగాని కీర్తి, డబ్బు కాదని శ్రీ తులశేఖరరావు అన్నారు. ఈ కృషిలో రామానుజాచార్యులు కృతకృత్యులయినారని ఆయన ప్రశంసించారు.

శ్రీయుతులు ఇరివెంటి కృష్ణమూర్తి, సుధామ రెండు కవితా సంకలనాలను పరిచయం చేశారు. అనంతరం శ్రీ రామానుజాచార్యులు, శ్రీ సుందర దేశికులు తమ కవితాగానాన్ని చేశారు. శ్రీ కృష్ణమాచార్య కవులిద్దరినీ స్మరించారు.

కె. సి. కెనాల్ నీరు అందని రైతుల ఇక్కట్లు

కర్నూలు, జూన్ 27:

కడప, కర్నూలు జిల్లాలలోని 3 లక్షల ఎకరాలకు ఈ ఖరీఫ్ పంటకాలానికి తుంగభద్రడాంనుండి కర్నూలు కడప కాలువ ద్వారా 1200 క్యూసెక్కుల నీటిని జూన్ 25 నుండి వదిలారు. అయితే తుంగభద్రడాంలో నీటి మట్టం తక్కువగా వున్నందున 3 వేల క్యూసెక్‌లు దాటా వదలాల్సిన నీరు, కేవలం 1200 క్యూసెక్ లేదనిలారు. అయితే జూన్ 15కే కె.సి. కెనాల్ ద్వారా నీటిని విడుదల చేస్తామన్న అధికారులు జూన్ 20కి దీనిని పొడిగించారన్నది గమనార్హం. అటు తర్వాత కూడా జూన్ 25కే నీరు వదిలిన తుంగభద్రడాంలో నీటిమట్టం తక్కువ వుందని 1200 క్యూసెక్‌లే వదలడం మిగిలిన నీరిని వర్షాలు పడి డామ్ నీటిమట్టం పెరిగితే జూలై 10 తరువాత వదులుతామని అధికారులు అంటున్నారు.

ఇదిలావుండగా దేశంకొన్ని ప్రాంతాలలో ఈ ఏడాది 90 శాతం వర్షాలు సాధారణంగా ఉరుపవనాలు వల్లే పడుతాయని, ఆ వర్షాలవల్ల సాగుభూములకు మెట్టభూమిల్లో విత్తనాలు చల్లుకోవడానికి పనికి రావని వాతావరణశాఖ అధికారుల అభిప్రాయం. ఇందుకు విరుద్ధంగా ఇరవై రోజుల్లో కెసికెనాల్‌కు నీరు ఇస్తాననడం ఆశ్చర్యం.

వాతావరణ శాఖ అనుకున్నట్లు వర్షాలు పడకపోతే ఉరుపవనాలు కూడా సరియైన సమయంలో రాకపోతే ఈ ఏడాది కూడా రైతులు తీవ్రంగా నష్టపోతారు. కడపు ఏర్పడే ప్రమాదం వుంది.

సాధారణంగా ప్రతిఏడాది ఈ సమయానికి కృష్ణా, తుంగభద్రా నదులకు పుష్కలంగా నీరు వచ్చి అక్కడి నాగార్జునసాగర్‌కు నీరు చేరుతుంది. తద్వారా 770 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగేది. 2 వేల క్యూసెక్‌ల నీరు నాగార్జునసాగర్ చేరితినే విద్యుత్ ఉత్పత్తి సాధ్యమౌతుంది.

శ్రీశైలండామ్ నుండి నాగార్జునసాగర్‌కు నీరు వదిలితే, ఆ నీరు వ్యవసాయ భూములకు, ఇతర జనరేటర్‌లో నడిచే నేర్యపునీటి బావులకు అందుతుంది. అయితే ఈ నీరు ఇంతవరకు అందకపోడాన రైతులు ఆందోళన చెందుతున్నారు.

కర్నూలు జిల్లాలోని 54 మండలాలలోని 34 మండలాలలో జూన్‌మొదటి వారంలో కొద్దిగా వర్షాలు పడ్డాయి. మిగిలిన వాటికి కొద్దిగా కూడా వర్షాలు లేవు. రైతులు తమ భూములన్ని దున్నుకొని వానల కొరకు ఆకాశవంక చూస్తున్నారు. (వి)

గుల్బర్గాకు 29న ప్రత్యేక రైలు

హైదరాబాద్, జూన్ 27:

హజరత్ ఖాజా బందానవాజ్ ఉరుసుకు వెళ్ళగోరే యాత్రికుల సౌకర్యార్థం దక్షిణ రైల్వే ఒక ప్రత్యేక రైలునడుపుతుంది. 29 రాత్రి 10 గంటలకు హైదరాబాదునుంచి యీ రైలు బయలుదేరుతుంది. దేగంపేట, తాండూరు, వికారాబాద్, వాడి, పెరంపల్లి, షాహాబాద్‌లలో ఆగుతుంది. జూలై 2న యీ రైలు గుల్బర్గానుంచి తిరుగు ప్రయాణం సాగిస్తుంది. ఎస్సీ, ఎస్టీ ఛార్జీలు వసూలు చేస్తారు.

సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా టీచర్ల ఒకరోజు సమ్మె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 27:

కేంద్రప్రభుత్వం, అఖిలభారతవిశ్వవిద్యాలయాలు, కళాశాలల ఉపాధ్యాయుల సంఘాల సమాఖ్యమధ్య గత సంవత్సరం సెప్టెంబర్ 4వ తేదీన కుదిరిన ఒప్పందాన్ని అమలు జరపనందుకు నిరసనగా దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 5వ తేదీన ఒకరోజు సమ్మెను జరపాలనిఖిల విద్యాలయాలు, కళాశాలల టీచర్ల సంఘాల సమాఖ్య నిర్ణయించింది.

ఈ సమాఖ్య కార్యదర్శి శ్రీవి.కె. తివారీ సోమవారంనాడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తమ సమాఖ్యలో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రెండు నెలలలో అమలు జరుపుతామని అప్పటి కేంద్ర మానవ వనరులశాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు హామీ ఇచ్చి ఆరునెలలు అయినప్పటికి ఇప్పటి వరకు అమలు జరపలేదని అన్నారు.

ఈ ఒకరోజు సమ్మెలో భాగంగా సెప్టెంబర్ 5వతేదీన, ఢిల్లీలోను రాష్ట్ర రాజధానిలోను కోర్టు అరెస్టులకుకూడా సిద్ధమైనట్లు ఆయన తెలిపారు.

ఆగస్టు 4వ తేదీన ఢిల్లీలో రాలీలు ప్రదర్శనలు జరుపుతామని ఆయన తెలిపారు.

కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో 13సంవత్సరాల సర్వీసు పూర్తిచేసిన టీచర్లకు 3700నుంచి 5700రూపాయల సవరించిన వేతనాలను వర్తింపజేయాలనేది ప్రధాన డిమాండ్ అని ఆయన తెలిపారు.

సోవియట్ సైనికుల స్మృతిచిహ్నం

మాస్కో, జూన్ 27:

అఫ్ఘనిస్తాన్ పోరాటంలో అశువులు బాసిన 13వేల మంది సోవియట్ సైనికుల జ్ఞాపకార్థం, మాస్కో నదీతీరాన వున్న ప్రసిద్ధి చెందిన ఫ్రెండ్‌షిప్ పార్కులో ఒక స్మృతిచిహ్నాన్ని నెలకొల్పారు. రష్యా వార్తాసంస్థ టాస్ ఈ విషయాన్ని వివరిస్తూ 'సోవియట్ యువ దినోత్సవాన్ని' పురస్కరించుకుని వేలాదిమంది యువకులు తమ సీనియర్ సైనికులకు నీరాజనాలర్పించారు.

1979 డిసెంబరు నుండి ఈ ఏడాది మే 15 వరకు అఫ్ఘన్ పోరాటంలో 13,310 సోవియట్ సైనికులు చనిపోగా35,478మంది తీవ్రంగాగాయపడ్డారని 'టాస్' పేర్కొంది. ఇటీవల జరిగిన సోవియట్ సేనల ఉపసంహరణ కార్యక్రమంతో ఈ పోరాటం అంతమైనదని చెప్పవచ్చు.

రాష్ట్రప్రభుత్వ అధికార ప్రతినిధి ఎస్.వి. ప్రసాద్

హైదరాబాద్, జూన్ 27:

రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల డైరెక్టర్ శ్రీ ఎస్.వి. ప్రసాద్‌ను అధికార ప్రతినిధిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని పత్రికా ప్రకటనలను శ్రీ ప్రసాద్ జారీ చేస్తారు.

సచివాలయంలోని అన్ని శాఖలు, శాఖాధిపతులు తమ పత్రికా ప్రకటనలను శ్రీ ప్రసాద్‌ద్వారా విడుదలచేస్తాయని ప్రభుత్వం ప్రకటించింది.

ఫ్రాన్స్ విమాన ప్రమాదం నలుగురి మృతి

మర్‌సాన్ (ఫ్రాన్స్), జూన్ 27:

ఫ్రాన్స్ ఎయిర్ బస్ ఏ – 320 విమానమొకటి ప్రమాదానికి గురి కావడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు మరణించగా, 98మంది గాయపడ్డారని అధికారవర్గాలు పేర్కొన్నాయి.

ఇక్కడికి సమీపంలోని మర్‌సాన్ హోడ్‌సీమ్ విమానాశ్రయం వద్ద జరిగిన వైమానికదళ విన్యాసాలలో ఈ విమానం పాల్గొంది.

డార్జిలింగ్ ప్రాంతంలో తెగిపడినతలలు

డార్జిలింగ్, జూన్ 27:

సాదర్ డివిజన్‌లోని ఒక రైల్వే స్టేషన్ సమీపాన రెండు నరికేసినతలలు కనపడటంతో ఆ ప్రాంతమంతటా ఉద్రిక్తత నెలకొన్నది.

రైల్వే స్టేషన్ సమీపాన ఒక పాలిథిన్ కవరులో చుట్టబడిన తలభాగం గత రాత్రి నుండి కన్పించకుండా పోయిన దిజాన్‌బరి పంచాయతీ లీఫీస్ హెడ్ గుమాస్తా శ్రీ జయనారాయణ్ ప్రధాన యొక్క తలగా గుర్తించారని డార్జిలింగ్ కౌంటర్ శ్రీ ఆర్. కె. హాండా తెలిపారు. సుభియా టోకరీ ప్రాంతంలో దొరికిన రెండవ తల ఎవరిదయినదీ ఇంకా గుర్తించలేదని ఆయన చెప్పారు.

మహారాష్ట్ర మంత్రివర్గ విస్తరణ

బొంబాయి, జూన్ 27:

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్‌పవార్ సోమవారంనాడు తన మంత్రివర్గాన్ని విస్తరించారు. కొత్త మంత్రులు 29మందిచేత రాష్ట్ర గవర్నర్ శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.నీరిలో 10మంది కాబినెట్ మంత్రులు,19మంది సహాయ మంత్రులు.

ఇందుతో మంత్రివర్గంసంఖ్య36కు పెరిగింది. నీరిలో 17మంది కాబినెట్ మంత్రులు, మరో ఇద్దరినిత్వరలో మంత్రి వర్గంలోకి తీసుకుంటామని శ్రీ పవార్ వెల్లడించారు.

గోస్వామి-వాధ్వా కమిటీ విచారణ వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 27:

ఢిల్లీ లాయర్ల సమ్మెలో జరిగిన కొన్ని అవాంఛనీయమైన సంఘటనలపై దర్యాప్తు జరుపుతున్న గోస్వామి-వాధ్వా కమిటీ తన విచారణను జూన్ 29కి వాయిదా వేసింది. ఈకమిటీ నేరుగా సంఘటనవిషయంలో పోలీసులు లేక లాయర్లలో ఎవరు సాక్ష్యం చెప్పాలనే విషయం నిర్ణయించాల్సి వుంది. కాని నిర్ణయమైన కేసులను విచారించాల్సిన పని వున్నందున ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తులైన శ్రీగోస్వామి, శ్రీ వాధ్వా సైవిచారణను 29కి వాయిదా వేసినట్లు కమిటీ సన్నిహితవర్గాలు పేర్కొన్నాయి.

తండ్రి స్వప్నానికి తనయుల రూపకల్పన

న్యూఢిల్లీ, జూన్ 27:

దివంగత నటుడు శ్రీ రాజ్‌కపూర్ నగంలో వదిలేసిన డ్రీమ్ సీనిమా 'హెన్నా'ను అతని కొడుకులు పూర్తి చేయబోతున్నారు.

రాజస్థాన్‌క్లబ్ నేడిక్కడ ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో రాజ్‌కపూర్ పెద్దకొడుకు, సినీనటుడు శ్రీ రణధీర్ కపూర్ పై విషయం వెల్లడించారు.

ఈ సమావేశంలో కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ మోతీలాల్‌వోరా రాజస్థాన్ క్లబ్ తరపున రు. 1.51లక్షల చెక్కును జనూజిల్లా మెజిస్ట్రేటుకు అందజేశారు. ఈ మొత్తాన్ని జనూ ప్రాంతంలోని కడుపు ఏర్పడిన ఛాగాల్లో బావులు త్రవ్వడానికి ఖర్చుచేస్తారు.

సభలు-సమావేశాలు

ఎ. వి. కళాశాల

రోమల్‌గూడాలోని ఎ. వి. కళాశాల ఆడిటోరియంలో సాయంత్రం 6 గంటలకు వ్యవసాయ అభివృద్ధి విషయాల శాస్త్రవేత్తల సంఘం ఆధ్వర్యాన శ్రీ వి. రంగారావు (ప్రాజెక్టు డైరెక్టరు - రాజేంద్రనగర్) ప్రసంగిస్తారు.

మెడికల్ ఎంట్రెన్స్ ఫలితాలు-2

సాంకేతిక ఇబ్బందుల వల్ల 27వ తేదీ సంచికలో ప్రచురించలేక పోయిన మెడికల్ ఎంట్రెన్స్ ఫలితాలను కొన్నింటిని ఈ సంచికలో ప్రచురిస్తున్నాం.

91484(11569) 91618(15050) 91816(05455)
91485(00440) 91620(10465) 91819(06780)
91487(06462) 91622(01867) 91830(08718)
91488(15582) 91623(06584) 91833(03150)
91490(11264) 91626(14670) 91834(14912)

91491(03019) 91630(05188) 91835(00121)
91495(01873) 91636(10808) 91838(02205)
91496(03736) 91638(08285) 91839(08664)
91497(00493) 91639(03663) 91841(01832)
91498(03582) 91640(16009) 91844(07851)
91641(11642)
91500(03918) 91647(10007) 91846(02581)
91501(01792) 91649(06757) 91847(02689)
91502(01688) 91651(10026) 91848(01226)
91503(02590) 91653(06330) 91850(10260)
91505(07187) 91853(02592)
91654(09732)
91507(00716) 91655(09940) 91855(04313)
91508(08320) 91659(15788) 91859(02040)
91511(10605) 91660(12153) 91860(12403).
91512(01119) 91661(05530) 91862(11701)
91514(08337) 91870(11337)
91662(07815)
91515(14048) 91667(03378) 91873(02782)
91518(01569) 91672(03175) 91875(08796)
91519(02447) 91673(03058) 91876(11812)
91522(03269) 91681(15554) 91877(03623)
91526(12541) 91880(03763)
91683(04000)
91527(01382) 91689(06313) 91881(15436)
91529(00826) 91692(10018) 91882(09158)
91530(05185) 91695(06670) 91884(05590)
91531(04405) 91698(15453) 91885(00682)
91533(05341) 91887(15496)
91790(15002)
91534(00642) 91704(03297) 91888(08837)
91535(12074) 91706(10368) 91889(00261)
91536(10042) 91707(13099) 91890(06484)
91537(04221) 91708(12276) 91892(06186)
91538(04382) 91894(12454)
91709(14151)
91539(00463) 91715(15970) 91897(11822)
91540(00349) 91718(12862) 91898(15202)
91541(01393) 91719(05754) 91904(00387)
91543(13001) 91722(03095) 91911(04808)
91547(00696) 91915(15871)
91548(04067) 91726(12297)
91552(04285) 91732(14592) 91919(13254)
91555(13357) 91733(03566) 91921(03823)
91557(00117) 91735(08224) 91922(01360)
91560(03962) 91737(15855) 91930(11522)
91933(04372)
91562(06635) 91740(14450)
91563(05719) 91741(14426) 91938(09623)
91564(15196) 91746(14832) 91939(15974)
91565(12937) 91747(10658) 91940(08610)
91566(15678) 91748(01287) 91942(11125)
91945(15993)
91567(01749) 91749(10974)
91568(09126) 91750(08904) 91948(12855)
91569(07249) 91751(01048) 91949(07399)
91573(05818) 91752(15370) 91956(09673)
91574(09406) 91753(00102) 91957(12555)
91962(10317)
91575(07487) 91754(04963)
91576(06570) 91757(08380) 91966(01869)
91577(00607) 91758(07128) 91970(15989)
91578(11298) 91759(03651) 91973(15590)
91580(01372) 91760(10481) 91983(07792)
91984(06109)
91581(04527) 91762(10105)

ఆదిలాబాద్‌జిల్లా జనతాపార్టీ మహాసభలు

బెల్లంపల్లి, జూన్ 27 :

ఈనెల 28; 29 తేదీలలో రెండు రోజుల జిల్లా జనతాపార్టీ మహాసభలు బెల్లంపల్లిలోని టి.సి.ఒ.ఎ, ఆవరణలో జరుగుతాయని జిల్లాకన్వీనర్ శ్రీ గట్టు బాబు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు ఈ మహాసభలకు కర్నాటక సహకార శాఖామాత్యులు శ్రీ ఎం.సి. ప్రకాశ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన చెప్పారు.

ఈనెల 29వ తేదీన బెల్లంపల్లిలో ఫుట్‌బాల్ గ్రౌండులో జరిగే బహిరంగ సభలో జనతాపార్టీ పార్లమెంటరీ బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ మధుదండావతే (ఎం.పి), జనతాపార్టీ పార్లమెంటరీ బోర్డు ఉపనాయకులు శ్రీ యస్.జైపాల్ రెడ్డి(యం.పి) రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ దాబుల్‌రెడ్డి, మరియు రాష్ట్ర హెచ్.ఎం.ఎస్ యూనియన్ అధ్యక్షులు శ్రీనాయిని నర్సింహారెడ్డి(ఎం.ఎల్.ఎ). సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. సుందరేశన్, రాష్ట్ర జనతాపార్టీ కార్యదర్శి శ్రీ నారాయణదాస్ ప్రసంగిస్తారని శ్రీ గట్టు బాబు వివరించాడు. రాష్ట్ర యువజనతా అధ్యక్షులుశ్రీ పి.జె. సూరి, జనతాపార్టీ కార్యనిర్వాహక సభ్యులు శ్రీ యు. పాండయ్య తదితరులు హాజరవుతున్నారని ఆయన చెప్పారు.

శ్రీలంక ప్రాంతాల విలీనం తగదు

కొలంబో, జూన్ 27 :

తమిళుల పెత్తనం వుండే విధంగా తూర్పు ఉత్తరరాష్ట్రాల శాశ్వత విలీనం చట్టరీత్యా సాధ్యంగా దని జాతీయ భద్రతా మంత్రి శ్రీ లలిత్ అతులత్ ముదలి పార్లమెంటులో చెప్పాడు. రాష్ట్రీయ మండలుల చట్టం క్రింద తూర్పు రాష్ట్రంలో రిఫరెండం జరుపవచ్చని ఉత్తరాది రాష్ట్రంలో విలీనానికి అంగీకారమా కాదా అనేది అప్పుడే తేల్చుకోవచ్చని చెప్పాడు. ఏమయినా ముందు పోరు విరమణ జరగాలని శాంతిసేనలు వెనక్కి రావాలని అప్పుడే రెఫరెండం సాధ్యమని వివరించాడు.

తమిళ ఈలం పోరు విరమణకు పెట్టిన షరతులపై ప్రకటన చేయాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ అనూరా బండారునాయకే కోరగా మంత్రి అలాగేనని అన్నాడు.

తుల్ప్ నాయకులు మద్రాసు నుంచి యీ వారాంతానికి కొలంబో తిరిగి వస్తారని వార్తలు వెలువడ్డాయి. అసెంబ్లీ వారు తూర్పు, ఉత్తర రాష్ట్రాలకు వెడతారని 'డైలీ న్యూస్' తెలిపింది. రాష్ట్రీయ మండలులు ఎన్నికలకు తుల్ప్ నాయకులు రాకకు సంబంధం కలదని విశ్లేషణలున్నాయి.

లేపాక్షిలో గెస్ట్ హౌస్

అనంతపురం, జూన్ 27 :

ఆంధ్రప్రదేశ్‌లోలేపాక్షి ఒక ప్రసిద్ధ పర్యటన స్థలంగా యున్నందున అనేక మంది భారతీయులు, విదేశీయులు వస్తూయున్నందున అచ్చటి పర్యటనసందర్భంగా విశ్రాంతి కొరకు ఒక యాత్రిక గృహం ముఖ్య అవసరంగా భావించి కేంద్ర ప్రభుత్వ సహకారంతో భారత్ సేవక్ సమాజ్ వారు యాత్రిక గృహమును నిర్మించుటకు నిర్ణయించినట్లు భారత్ సేవక్ సమాజ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. షెక్ సాహెబ్ తెలిపారు. ఆయన లేపాక్షిలో అర ఎకరం స్థలంముప ప్రభుత్వ స్థలం గాని లేదా విరాళం యిచ్చు దాతల ద్వారా కాని స్థలమును సైనంస్థకు స్వాధీనపరచ వలయునని ప్రభుత్వ అధికారులను మరియు దాతలను కోరాడు. స్థల నిర్ణయం జరిగిన వెంటనే యాత్రిక గృహమును నిర్మించుటకు శ్రద్ధ వహించగలనని ప్రధాన కార్యదర్శి తెలిపాడు. (వి)

సంజయ్‌గాంధీ 8వ వర్ధంతిని రాష్ట్ర యువజనకాంగ్రెస్ విద్యానగర్‌లో జరిపిన దృశ్యం. వైస్‌ప్రెసిడెంట్ శ్రీ బి. ఎస్. శ్రీధర్, సంయుక్త కార్యదర్శి శ్రీ నాగేశ్వరరావు సిటీ యూత్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సంతోష్‌కుమార్ చిత్రంలో ఉన్నారు.

నల్లగొండజిల్లా ప్రణాళికా మండలి విజ్ఞప్తి

నల్లగొండ, జూన్ 27 :

నల్లగొండ జిల్లాకు 2 కోట్ల 60 లక్షల రూపాయలను తెలుగు గ్రామీణ క్రాంతిపథం పనుల నిమిత్తం అతి త్వరగా విడుదల చేయాలని జూన్ 21న జరిగిన జిల్లా ప్రణాళికా సంసమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఏకగ్రీవంగాతీర్మానించింది. ఈ సంవత్సరం 5 వేల పంపుసెట్లకు బదులుగా గత సంవత్సరము మాదిరిగానే ఈ సంవత్సరము కూడా 10 వేల పంపుసెట్లకు విద్యుత్ సరఫరా కల్గించాలని మరొక తీర్మానములో రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

ఉపాధి హామీ పథకములు యిచ్చి ఉన్నత విద్యా ప్రమాణాలుగల గురుకుల పాఠశాలలలో మొదటి తరగతియందు జరిగిన విద్యార్థులను ఎంపిక చేసే విధానములో గతసంవత్సరము చాలా అవకతవకలు జరిగాయని, రాజ్యసభ సభ్యులు శ్రీ యల్. నర్సింగ్ నాయక్ అభిప్రాయపడినందున, అర్హతగలవిద్యార్థులకు సీట్లు లభించలేదని వరంగల్ జిల్లా వారికి కూడా నల్లగొండ జిల్లాలో సీట్లు యివ్వటంవల్ల నల్లగొండ జిల్లా గిరిజనులకు అన్యాయం జరిగిందని ప్రణాళికా మండలిలో ఆరోపణలు చేశారు. దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేయగా సభ్యులలోఒకకమిటీని వేశారు. శ్రీ వైద్య సుందరయ్య కన్వీనర్‌గా, శ్రీ అరిందం లక్ష్మీనారాయణ, శ్రీ బద్దుచౌహాన్ సభ్యులుగా కమిటీలో వుంటారు. ఈ సంవత్సరం గిరిజన విద్యార్థుల ఎంపికను ఈ కమిటీయే పర్యవేక్షిస్తుంది.

జిల్లాలో ఈ సంవత్సరము మూడు స్కూల్ కోడ్ల వ్యయంతో 30 కి.మీ. రోడ్లను నిర్మిస్తారని, కొన్ని రహదార్లను అభివృద్ధి పరుస్తారని సమావేశము నకు అధ్యక్షత వహించిన రాష్ట్రీయరహదారుల భవనాలశాఖ మంత్రి శ్రీ కె. జానారెడ్డి వెల్లడించాడు.

కాసనసభా నియోజకవర్గానికి ఒక్క గ్రామం చొప్పున 12 గ్రామాలను జిల్లాలో కాసన సభ్యులు సూచన మేరకు ఎంపిక చేసి సమగ్ర అభివృద్ధి చేయటానికి నిర్ణయించారు.

జిల్లాలో చేపట్ట విత్తనాలు 5 కోట్లు అవసరమయితే ఈసంవత్సరం 4కోట్ల, 41లక్షల 90వేలు సరఫరా అవుతున్నాయని వాటిని సమృద్ధం, నాగార్జున సాగర్ చెట్వలలో పెంచి కొరతగా వున్న నీడలింగ్స్‌ను పూరించాలని నిర్ణయించారు.

జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ షెడ్యూల్ కులాల ఆర్థికసంస్థ వెనుకబడిన తరగతుల సేవా సంస్థ, గిరిజన సహకార సంస్థ యిచ్చేరుణాలనుసమర్థవంతంగా వినియోగించుకోలేకపోతున్నారని సభ్యులు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ శ్రీ పి. దయాకర్ తెల్పారు. జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ బొండుగుల నరసింహారెడ్డి కాసనసభ్యులు శ్రీమతి పద్మదేవి శ్రీ నర్రా రాఘవరెడ్డి, శ్రీ అర్. దామోదర్‌రెడ్డి, శ్రీ గుర్రం యాదగిరి రెడ్డి, శ్రీ బి. చౌహాన్ శ్రీ అరిందం లక్ష్మీనారాయణ తదితరులు హాజరయ్యారు. (వి)

రక్షణ శాఖలో లంచాలు మామూలేనట!

వాషింగ్టన్, జూన్ 27 :

రక్షణశాఖ అధికారులు కాంట్రాక్టర్లలో మోసాలు, లంచాలు పట్టటంవంటి సంఘటనలను అర్థం చేసుకోవచ్చునని, ఉద్యోగులు కాంట్రాక్టర్లు అందరికైనా ఎవరూ నిఘాచేయడంలేదని అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ అన్నారు.

వృధావ్యయం, మోసం, దుర్వినియోగంవంటి వాటిని నిర్మూలిస్తాననే ప్రతిజ్ఞలో పదవిని చేపట్టిన శ్రీ రీగన్ పెంటగన్‌లో మోసాలపై వ్యాఖ్యానిస్తూ "యిలాటి సంఘటనలు జరుగుతున్నందున విచారిస్తున్నా"మని మాత్రమే అన్నాడు. దీనిలో తన బాధ్యత ఎంత మాత్రములేదని సమర్థించుకోవటానికే ఆయన ప్రయత్నించాడు.

లోరంబోలో ఏడు పారిశ్రామిక దేశాల అధినేతల సమావేశంలోపాల్గొని వచ్చిన శ్రీ రీగన్ పదవీకాలం యిక ఎనిమిదినెలలు ఆయనకు పెంటగన్‌కేసు, ఇరాన్-కాంట్రా తిరుగుబాటుదారులకుంభకోణాలతో పూపిరి తీసుకునే సమయం కూడా వుండదు.

పెరవలిలో సుబ్బన్న అష్టావధానం

పత్తికొండ, జూన్ 27 :

ఈ నెల 19న కమలా కళానికేతన్ సాహితీసంస్థ పత్తికొండ, రాయలసీమ గ్రామీణ బాంకు పెరవలిశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పెరవలి గ్రామంలో శ్రీ రంగినాథ స్వామి ఆలయ ఆవరణలో శతావధాని డా॥ వి. వి. సుబ్బన్న (ప్రొద్దుటూరు)అష్టావధానము. కళాతపస్వి శ్రీ అళావాది ప్రభాకరరావు (నగరి) "ప్రహ్లాద చరిత్ర"పై ఉపన్యాసం నిర్వహించబడ్డాయి. అవధానిని శ్రీ రామాంజనేయులు సన్మానించగా శ్రీ వి. సీతారామారెడ్డి అధ్యక్షత వహించాడు. శ్రీ అళావాదిని శ్రీ శేఖర్‌బాబు సన్మానించగా శ్రీ పి. హనుమంతరెడ్డి అధ్యక్షత వహించాడు. పృచ్ఛకులుగా శ్రీయుతులు అళావాది. పి. జయానందరావు, జి. బాలకొండప్ప యాదవ్, మేడకుర్తి పుల్లయ్య, పి. లక్ష్మీరెడ్డి, జమాల్ సాహెబ్, నారాయణమూర్తి, శ్రీమతి గంగమ్మ వ్యవహరించారు. వృచ్ఛకులను శ్రీ శేఖర్‌బాబు ఉచితరీతిన సత్కరించాడు.

పాలుత శ్రీ పి. రాజయ్య పరిచయ వాక్యాలతో సభ ప్రారంభించబడింది. శ్రీ ఎన్.వి. క్రిష్ణయ్య ముఖ్య అతిథులను పరిచయం చేశారు.

కమలాకళానికేతన్ సాహితీ సంస్థ కార్యదర్శి శ్రీనవప్పగారి తిరుపన్న కార్యక్రమములు జయప్రదం చేసినందులకు గ్రామప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ వందన సమర్పణగావించారు. (కం)

మెక్సికోలో గ్యాసొలిన్ ట్యాంక్ ప్రేలుడు : 12 మంది మృతి

మెక్సికో, జూన్ 27

మెక్సికో పట్టణానికి ఉత్తర భాగాన వున్న మోంటెర్రివద్ద గుడువారం రాత్రి ఒక గ్యాసొలిన్ ట్యాంక్ ప్రేలిపోవడంతో కనీసం 12 మంది మరణించారని, అనేకమంది గాయపడ్డారని అధికార వర్గాలు తెలిపాయి.

జాతీయ చమురు సంస్థకు చెందిన 1.6 మిలియన్ లీటర్ల గ్యాసోలిన్ ట్యాంక్ బ్రద్దలు కావడంతో ఒక్క ఉదుటున మంటలు ఆకాశంలోకి లేచాయని. ఈ ప్రమాదానికి కారణాలు ఏమిటో ఇంకా తెలియరాలేదని మెక్సికో వార్తా సంస్థ 'నొటిమెక్స్' తెలిపింది.

ప్రమాదం సంభవించిన కొద్ది సేపట్లోనే ప్రజలు భయభ్రాంతులై తమ ఇళ్ళ నుండి పరుగులు తీశారని అగ్నిమాపక దళాలు వచ్చినప్పటికి మంటల నార్పడం కష్టమైందని రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పాడు.

ఆస్తి తగాదాలో తల్లిని హత్యచేసిన తనయుడు

గుంటూరు, జూన్ 27 : ఆస్తి తగాదాలో కన్నతల్లితో కుమ్మక్కయి కన్న తండ్రి ఎదుటే కత్తితో కన్నతల్లిని దారుణంగా హత్యచేసిన సంఘటన అరండల్ పేట పోలీసు స్టేషన్ పరిధిలోని బారదా కాలనీ ఆరవ లైనులో అదివారం రాత్రి 6గంటల ప్రాంతంలో జరిగింది.

పోలీసుల కథనం ప్రకారం సాంబశివరావుపేటలో ఎక్సరేక్లినిక్ నడుపుతున్న బొమ్మగాని రాములు (30) నటి సాయంత్రంతండ్రి విజయంతో తన తల్లి రోశమ్మ (50)తో కుమ్మక్కయి కన్నతండ్రి ఎదుటే కత్తితో కన్నతల్లిని దారుణంగా హత్యచేసి పోట్లు పొడిచి పరారైనాడు. అనుపత్రికకు తీసుకువస్తుండగా రోశమ్మ మరణించింది.

అక్కడ ఉన్న తండ్రి బండువులు రాములుకు మద్దత్తు ఇచ్చారని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డి.సి.పి. శ్రీ కామరాజు నేతృత్వంలో ఏసీ.బి. శ్రీ రంగనాథ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. (వి)

హిందీ గ్రంథాలకు పారితోషికం పెంపుదల

న్యూఢిల్లీ, జూన్ 27 :

పరిసరాల పరిరక్షణకు సంబంధించిన హిందీ గ్రంథాల స్వతంత్ర రచనకు పారితోషికాన్ని పెంచుతున్నట్లు కేంద్ర అటవీ, పరిసరాల శాఖామంత్రి తెలియజేశారు. ప్రథమ బహుమతిగా ఇదివరకు ఇస్తున్న రూ. 5000/- స్థానే రూ. 10000/-లు ఇవ్వనున్నాడు.

అలాగే ద్వితీయ బహుమతిని రూ. 3000/-ల నుంచి రూ. 7వేలకు పెంచాడు. తృతీయ బహుమతి రూ. 2000/-లను రూ. 5000లకు పెంచాడు.

కొత్త డిజైన్ ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
SURAJBHAN & CO. ఫోన్: 522714
అమ్మకం మరియు కొనుగోలు
గుల్జార్ హౌజ్, హైదరాబాద్
GANESH & CO.
అబిడ్స్, హైదరాబాద్ ఫోన్: 239861
గుల్జార్‌హౌజ్
ఫోన్: 521587.

అవంతి గరేలి
సరిగ్గా మీకు అనుకూలమైన ధరలో
* పరీక్షలు చేసినపుడు ఒక లీటరుకు 85 కి.మీ.
* అమిత సుఖవంగా కదలు దేడుటకు కిక్-స్టార్ట్
* మూడు గియర్లు చేతితో అవరేట్ చేయబడునవి
* సంపూర్ణ సంరక్షణ మరియు సమ్మకమునకు చేతి మరియు కాలి బ్రేకులు
స్థానికవన్నులలో కలిసిఅం.వ్ర.లో ధర రూ. 7,075/-
VIP-3
ఇది కైనెటిక్ ఇండియా వారి ఉత్పాదన.
M/s. కృష్ణా ఎంటర్‌ప్రైసెస్
బోయిగూడా, ఇందిరాపార్కు ఎదుట, హైదరాబాదు
శ్రీ రాజేశ్వరి ఎంటర్‌ప్రైసెస్,
ఆంధ్రా బ్యాంక్ వెనుక, మహబూబ్‌నగర్

దక్షిణాదికి విద్యుత్ పంట

హైదరాబాద్, జూన్ 27 : మొట్టమొదటిసారిగా 500 మెగావాట్ల రామగుండం సూపర్‌థర్మల్‌పవర్ ప్రాజెక్టును అదివారంనాడు జయప్రదంగా ప్రారంభించడంతో దక్షిణాదిన థర్మల్ విద్యుత్ ఉత్పాదనకు మంచిఊపు లభించింది. జాతీయ థర్మల్ విద్యుత్‌సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. ఎస్. దామోదరం కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు.

నిర్దేశసమయంకంటె ఒకనెలముందుగానే ప్రారంభమైన ఈ కేంద్రం దక్షిణప్రాంతంలో మొట్టమొదటి 500 మెగావాట్ల ఉత్పత్తి కేంద్రం అవుతుంది. కాగా ఇది జాతీయ థర్మల్ విద్యుత్‌సంస్థకు చెందిన అరవయూనిట్, మిగిలిన ఐదు యూనిట్లు సింగ్రౌలి(2), కోర్బా(2), రిహాండ్(1)ఉన్నాయి.

నేడు ఈ యూనిట్ ప్రారంభంతో రామగుండం ప్రాజెక్టు శక్తి 1100 మెగావాట్లకు పెరిగింది. 500 మెగావాట్ల యూనిట్ కాక 200మెగావాట్ల ఉత్పత్తి చేసే మూడు యూనిట్లున్నాయి. ఇవన్నీ ఎన్‌టిపిసి మొత్తం ఉత్పాదక శక్తి6,010మెగావాట్లకు పెరిగింది అ సంస్థ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

ఇదిలా ఉండగా రామగుండంలో మరో రెండు 500 మెగావాట్ల యూనిట్ల నిర్మాణం చురుకుగా సాగుతున్నది. ఈయూనిట్లు ఏడవ ప్రణాళికా కాలంలోప్రారంభమౌతాయి. దాంతో రామగుండంప్రాజెక్టు మొత్తం ఉత్పత్తిశక్తి 2100 మెగావాట్లకు చేరుకుంటుంది. నిర్దేశసమయపు ప్రకారం 500 మెగావాట్ల ఒక యూనిట్ 1989-90లోను, రెండవ యూనిట్ 1990-91లోను ప్రారంభం కావాల్సిఉంది.

కరీంనగర్ జిల్లాలోని గోదావరినది దక్షిణంవైపు ఉన్న రు. 1,702.18 కోట్ల అంచనా ఖర్చుతో రామగుండం ప్రాజెక్టు నిర్మించబడుతూన్నది. ఈ కేంద్రం నుంచి ఉత్పత్తి అయిన విద్యుత్‌ను దక్షిణ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక, గోవా రాష్ట్రాలకు 400 కె.వి. ట్రాన్స్‌మిషన్ లైనుల నెట్‌వర్క్ ద్వారా సరఫరా చేస్తున్నారు. ఈ మొత్తం 2,457 సర్క్యూట్ కిలోమీటర్లు.

1987-88 సంవత్సరంలో రామగుండం విద్యుత్ కర్మాగారం 40,700 లక్షల యూనిట్ల ఉత్పత్తి సాధించింది. అఖిలభారత కర్మాగారాల ఉత్పత్తి 56.4 శాతం అన్నమాట.

ఉత్పాదకతలో ఈ కర్మాగారానికి 1985, 86, 87 సంవత్సరాల్లో వరుసగా భారత ప్రభుత్వ "ఉత్పాదకతా అవార్డు" సంపాదించింది కూడా.

యూత్‌కాంగ్రెస్ నాయకుని డిమాండ్

పాలనగర్, జూన్ 27 :

మల్లెంబాట్టీ లేఖలను మరణవాంగ్మూలంగా స్వీకరించి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి రామారావు, ఆయన అల్లుడు శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ అర్బన్ వింగ్ కార్యదర్శి శ్రీ నాయనపల్లి శివకుమార్ డిమాండ్ చేశాడు.

ప్రియురాలి పిల్లలపై కామాకుని దురాగతం

న్యూఢిల్లీ, జూన్ 27 : ఇక్కడి రాజేంద్రనగర్ కాంతిలో నివసిస్తున్న హరీష్ అరోరా అనే ఒక ఎలెక్ట్రికల్ వస్తువుల వ్యాపారి పిల్లలు ఇద్దరిని, ఆ పిల్లల తల్లి, అరోరా భార్యకు ప్రియుడైన వ్యక్తి దారుణంగా ఒక అట నిప్పంటించిన సంఘటనం చెలరేగిన తదనంతరం శుక్రవారం నాడు మధ్యాహ్నం జరిగింది. ఆ ఇద్దరు పిల్లలో మూడున్నర సంవత్సరాల శివ అరోరా అనే ఆడ పిల్ల రామ్‌మనోహర్‌లోహియా ఆస్పత్రిలో చేర్పించబడిన కొలదినేపటికి దక్షిణ ఢిల్లీనుట్లు ప్రకటించాడు. ఆమె అన్న అడున్నర సంవత్సరాల "సన్నీ" 70 శాతం గాయాలతో ఇంకా ఆ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి "చాలా విషమం"గా వుందని డాక్టర్లు పేర్కొన్నారు.

ఈ దురాగతానికి పాల్పడిన అజిత్ సింగ్ అరోరా భార్య ఇందుతో గత 5 సంవత్సరాల క్రితం అక్రమ సంబంధం వుందట. తననుకూడా తన పిల్లలతోపాటు అంతం చేయాలని పథకం పన్నిందనీ, ఏదో అజాగ్రత్త క్షణంలో పొరపాటున ఆ పథకం పూర్తిగా పారలేదనీ శ్రీ హరీష్‌అరోరా పెట్రేగిపోయి,పోలీసువాడుపశ్చిమవిహార్‌లో వుంటున్న అజిత్‌సింగ్‌ను అరెస్టు చేశాడు. స్థూలంగా మూసివున్నందువలన ఆ పిల్లలు ఇద్దరూ పశ్చిమవిహార్‌లోని తమ ఇంటికి దగ్గరలో ఒక ప్రయివేటు ట్యూటరుదగ్గర చదువుకోవటానికి రోజూఉదయంఒకసైకిలుపిల్లలో వెళ్ళేవారు. కాని అరోరాకూడా తనఅన్నతో పాటువెళ్ళేది.

ఆ రోజున ట్యూషన్ చెప్పించుకుని తిరిగివస్తూ వుండగా అజిత్‌సింగ్ వాళ్ళని మాయమాటలుచెప్పి ఉదయం 11గంటలవేళ తనమోటారుసైకిల్‌పై పూసాహిల్, డి.డి.ఏ. పార్కుకు తీసుకుని వెళ్ళాడనీ, వారి కాళ్ళూ చేతులూ క్రాటిలో కట్టి,దేవాలయం ఆకారంలోకట్టిన ఒకకాంక్రీటు నిర్మాణంలో బహుశా వారి వొంటిపై పెట్రోలుపోసి నిప్పంటించాడనీ అరోరా పేర్కొనబడింది.

పార్కుచుట్టూ ఒడలుకాలి పడిపోయి వున్నపిల్లలన్నూ, బి.టి.బి. విద్యార్థులు తమ పనిమీదవచ్చియూరి మధ్యాహ్నం 12.02 గంటలకు పోలీసుకంట్రోలు రూముకు తెలియపరచారు.

కొన్ని నిమిషాలలోనే 12.20కి ఆ పిల్లలను లోహియా ఆస్పత్రికి తరలించారు. ఆపిల్లలకు 95 శాతం గాయాలు అయాయి,అనిద్ధ తదనాత పరిణామించింది.

అనుపత్రి వద్ద సన్నీ హీన స్వరంతో చెప్పిన కొన్ని మాటలు ఆధారంగా పోలీసులువారి ఇల్లు నెం. ఎ2/207 పశ్చిమ విహార్ కనుగొన్నారు. మధ్యాహ్నం 3గంటలకు ఆ పిల్లల తల్లిదండ్రులు ఇంకు,హరీష్ అరోరాలు ఆస్పత్రికి తీసుకొని రాబడ్డారు. ఆ తర్వాత వారిని ప్రశ్నించే నిమిత్తం పోలీసులు తీసుకొని వెళ్ళారు.

ప్రాథమికదర్యాప్తులో అజిత్‌సింగ్ పశ్చిమవిహార్‌లోని ఎ2లో కాపురం చేసే విధంగా వుంటున్నాడని వెల్లడైంది. ఇందులో అతనికి అక్రమ సంబంధం ఏర్పడి, ఆ విషయం అరోరాకు తెలిసి, ప్రస్తుతం ఎ2 విధంగాలోని ఇంటికి మారాడు. అయినా వారిద్దరూ కలుసుకుంటూనే వున్నారు.

ఆమెకూ తనకుగల సాన్నిహిత్యం ఏవిధ మైనఆటంకంవుండరాదనే యత్నంలో యీ హత్యకు అతను పాల్పడినట్లు పోలీసువారు భావిస్తున్నారు.

సూతన వాయు సేనాధిపతి
ఎయిర్ మార్షల్
సురేంద్ర కుమార్ మెహ్రా.

ఏడవ తరగతి పరీక్షలో 402 మార్కులు తెచ్చుకొని శింగనమల హైస్కూలులో ప్రథమ స్థానం పొందిన కుమారి ఎస్. షబీనా బాన్

ఆదాయం పన్ను సర్వే బృందం
మిమ్మల్ని కలుసుకునేందుకు
వస్తూన్నది

దేశమంతటాగల వ్యాపార మరియు వృత్తిపరమైన సంస్థలలో ఆదాయం పన్ను విభాగం ఒక సర్వేను నిర్వహిస్తూన్నది.

ఈ సర్వే బృందం మీకు సహాయపడేందులకై ఉద్దేశింపబడింది. మన పన్ను పునాదిని విస్తృతపరచటం దాని ఉద్దేశం.

సర్వే బృందాలకు మీ పూర్తి సహకారాన్నియటం మీ మంచి కొరకే

సర్వే బృందం, మీ వద్దకు వచ్చినపుడు
— సర్వే బృందం మీకు ఇచ్చిన నిర్ధారిత ఫారాన్ని పూర్తి చేయండి.
— బృందానికి అవసరమైన సహకారాన్ని తెలియపరచండి.

మీరు పన్ను చెల్లింపుదారుడు కానప్పుడు మరియు మీ ఆదాయం పన్ను కట్టవలసియున్నదై ఉన్నప్పుడు.
— రిటర్నును తయారు చేయటంలోను దాఖలు చేయటంలోను మీకు సహాయపడవలసిందిగా సర్వే బృందాన్ని అడగండి.
— మీకు ఏదైనా విచారణ కావలసియున్నప్పుడు సర్వే బృందపు ముఖ్య అధికారిని కలుసుకోండి.

మీకు ఏదైనా సమస్య ఉంటే, మీ సమీపంలోని ఇన్‌కమ్‌టాక్స్/డిప్యూటీ కమిషనరు/కమిషనరు/డైరెక్టరు ఆఫ్ ఇన్‌కంటాక్స్/డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ ఇన్‌కమ్‌టాక్స్ (ఇన్వెస్టిగేషన్)ను సంప్రదించండి.

గుర్తుంచు కోండి
పూర్తి మరియు సరైన ఆదాయాన్ని స్వచ్ఛందంగా తెలియజేస్తే, 'అది మిమ్మల్ని జరిమానాల, శిక్షల నుండి రక్షిస్తాయి.

ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు

davp 88/172

ఇ.యం.ఇ.కి కొత్త డైరెక్టర్ జనరల్

హైదరాబాద్, జూన్ 27 :

అతివిశిష్ట సేవా పతక గ్రహీత. లెఫ్టినెంట్ జనరల్ శ్రీ కె.టి. పరాశర్ ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఇంజనీరింగ్ మిలటరీ కళాశాల డైరక్టర్ జనరల్‌గా నియమితులైనారు. ఆయన జులై 1, 1988న పదవీ బాధ్యతలు స్వీకరిస్తాడు.

గత 35సంవత్సరాలుగా ఆయన అనేక ఉన్నత పదవులలో విశిష్టమైన సేవలు అందించారు. 1987 రిపబ్లిక్ ఉత్సవాలలో అయనకు అతివిశిష్టసేవా పతకం బహూకరించబడింది. ఈనెల 29వతేదీన న్యూఢిల్లీకి వెళ్ళి నూతన పదవీ బాధ్యతలు స్వీకరిస్తాడు.

శింగనమల మండలంలో తాగ్రా పథకం

శింగనమల, జూన్ 27 :

తాగ్రా పథకం క్రింద శింగనమల గ్రామంలో 15 మందికి బుట్టలు అల్లుకోవడానికి ఒక్కొక్కరికి అయిదు వందల ప్రకారం మొత్తం 7500 రూపాయలను శింగనమల మండలాధ్యక్షులు శ్రీ టి. శేషానందరెడ్డి యిటీవల పంపిణీ చేశాడు.

అంచనాలను మించి యిచ్చేది
గ్రోమోర్



ఎందువల్లనంటే, దమ్ములోనే కాక
పైరు మీద కూడా వేయుటకు అనువైనది.

అంతేకాదు....
* భాస్వరం, నత్రజని అత్యధికంగా సమపాళ్ళలో వున్న ఒకే ఒక ఎరువు.
* ప్రతి గ్రోమోర్ 28-28-0 బస్తాలోను 50 కిలోల ఎరువు! వాలా వాటిలోలా 40 కిలోలు కాదు.
* ప్రతి గ్రోమోర్ 28-28-0 బస్తాలోను 28 కిలోల పోషక పదార్థాలు ఏ ఇతర కాంప్లెక్స్ ఎరువులోను లేనంత నత్రజని 14 కిలోలు. కనుక శ్రేష్ఠమైన బంగారు పంట రాలగలదు.
* గ్రోమోర్ 28-28-0లో నత్రజని అమ్మోనియా రూపంలోనేగాక అమైడ్ (యూరియా) రూపంలో కూడా వుంది. అందువలన, నత్రజని అమ్మోనియా రూపంలో ఎక్కువ కాలం మొక్కలకు లభ్యమవుతూ వుంటుంది.

గ్రోమోర్ 28-28-0 చేనుకు చేవ, రైతుకు రొక్కం - గ్రోమోర్

OBM 829 TGVA

ఒదులేడుని యొసరింపు నరవర యప్పియము తన మనంబునకగు డా
నొదులక రచియనునికి పరాయణము పరమ ధర్మపథముల శిల్పన్
ఆంధ్రపత్రిక
శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

పయి పయి మెరుగులే

—*—

మంత్రివర్గం పునర్నిర్మాణం అనేది ఒకప్పుడు ఒక ముఖ్యమయిన విషయంగా ఉంటే ప్రస్తుతం అది ఇంచుమించు ఒక ఆటగా మారిపోయిందనుకోవచ్చు. శ్రీమతి ఇందిరాగాంధీ జీవించి ఉన్నప్పుడు ఆమె తమ పార్టీలో తమబలాన్ని నిర్ధారణ చేసుకునేందుకు తరుచు మంత్రులశాఖలని మార్చేవారుట. బలం నిర్ధారణ చేసుకునేందుకు మాత్రమే కాకుండా ముఖ్య మంత్రులని మార్చినప్పుడు వచ్చే "సమస్యల" పరిష్కారం కోసం కూడా శ్రీమతి ఇందిరాగాంధీ, ఆమె కుమారుడు శ్రీ రాజీవ్‌గాంధీ మంత్రివర్గం పునర్నిర్మాణాలు చేస్తూ వచ్చారనుకోవాలి.

శ్రీ రాజీవ్‌గాంధీ చేసిన తాజా పునర్నిర్మాణంలో కొందరికి స్థాయి పెరిగింది. (ప్రమోషన్ వచ్చిందన్నమాట), మరికొందరి శాఖలు మారాయి. మొదట్లో ఆంధ్రప్రదేశ్‌కి చెందిన (ఆ తరువాత వేరే రాష్ట్రాలనుంచి ఎన్నికఅయిన) శ్రీయుతులు పి. వి. నరసింహారావు, శివశంకర్‌ల పోర్టు పోలియోలు మారాయి. మాజీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శంకర్‌రావు చవాన్‌కి ఆర్థికశాఖ వచ్చింది. ఇది ఒక ముఖ్యమయిన శాఖ కనుక శ్రీ చవాన్‌కి వచ్చిన బదిలీ ఆయనకి ఒక పెద్ద అవమానంగా పరిగణించబడకపోవచ్చు. లక్నో నుంచి కొత్తఢిల్లీకి వచ్చిన శ్రీ బీర్‌బహదూర్ సింగ్‌కి వాణిజ్యశాఖ లభించింది. ఇదికూడా ఒక ముఖ్యమయిన పోర్టుఫోలియోయే అనవచ్చు.

గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉండిన శ్రీ మాధవ్‌సింగ్ సోలాంకీకి కేంద్రమంత్రివర్గంలో స్థానందొరకటం ఒకవిశేషమే. అయన రాష్ట్రంలో కాంగ్రెసుకి బలం తగ్గుతున్నట్లు కనిపించటంచేతనే శ్రీ సోలాంకీ కేంద్రమంత్రివర్గంలో చేరారని భావించాలి.

ఇవన్నీ పయిపయిన దిద్దిన మెరుగులే అనకతప్పదు. తక్కిన రాజకీయపక్షాల సంగతి ఎలాగ ఉన్నప్పటికీ దేశం మొత్తంమీద పెద్దపార్టీగా ఉన్న కాంగ్రెసు.ఐలో కొన్ని లోతయిన మార్పులు రావాలి. ఆ రాజకీయపక్షంలో ప్రజాస్వామ్యం పెరగాలి. ప్రధానమంత్రిగా ఉన్నవారు పార్టీకి అధ్యక్షుడుగా కూడా ఉండనవసరంలేదు. పార్టీ పదవులకి సక్రమంగా ఎన్నికలు జరగాలి.

అల్విన్ నిస్సాన్ అమ్మకం

—*—

ప్రభుత్వరంగసంస్థలు ప్రయివేటువ్యక్తుల పరంకావడం ఎవరికీ ఇష్టంఉండదు. కాని నష్టాలను భరించలేక ప్రభుత్వం తన సంస్థలను అమ్మివేయడం చాలాకాలంనుంచీ వస్తున్నదే. నష్టాలపై నడచే ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్ వ్యక్తులు కొనుక్కొని, వాటిని లాభదాయకంగా నడుపుతున్నారు. దీనినిబట్టి ప్రభుత్వసంస్థల నిర్వహణ సమర్థవంతంగా నడవడం లేదని స్పష్టం అవుతోంది.

రాష్ట్రప్రభుత్వం తమ ఆల్విన్ నిస్సాన్ సంస్థను మహేంద్రా, మహేంద్రా కంపెనీకి అమ్మివేసింది. పూర్వం శ్రీ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజమండ్రి పేపర్ మిల్లును ప్రభుత్వం ప్రయివేట్ వారికిఅమ్మివేసింది. ఎప్పుడైనా ప్రయివేట్ సంస్థలలోని వారు ప్రభుత్వరంగంలోనికి రావాలని చూస్తారేకాని ప్రభుత్వసంస్థల ఉద్యోగులు ప్రయివేటురంగానికి వెళ్ళాలని అనుకోరు. ఆల్విన్‌నిస్సాన్‌ను ప్రయివేట్ వారికి అమ్మరాదని ఆసంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. ఇది సహజమే. భరించలేని నష్టాలవల్ల అమ్మవలసి వస్తోందని రాష్ట్రప్రభుత్వం చెపుతోంది. ఈ అమ్మకంలో తప్పులేదనీ, ప్రభుత్వమే అన్నిటినీ నిర్వహించలేదనీ కూడా ప్రభుత్వవాదంగా ఉంది. ఇక్కడ ఒక విషయం ఉంది. ప్రభుత్వం స్వయంగా నెలకొల్పిన పరిశ్రమలు కొన్ని, ప్రభుత్వానికి చెందిన పరిశ్రమాభివృద్ధిసంస్థ భాగస్వామ్యంతో నడతే ప్రయివేట్ పరిశ్రమలు కొన్ని ఉన్నాయి. రెండవవర్గం పరిశ్రమల నిర్వహణ బాధ్యత మొదటినుంచీ ప్రయివేట్ వ్యక్తులదే. ఆ పరిశ్రమ స్వయంపోషకం అయ్యేవరకు ప్రభుత్వ సంస్థల వాటాలు ఉంటాయి. తర్వాతవాటిని తీసివేసికోంటారు. ప్రభుత్వరంగ సంస్థల విషయం అలాకాదు. అందుచేత ఆల్విన్ నిస్సాన్ విషయంలో ప్రభుత్వవాదం సరికాదనే చెప్పాలి. పైగా ఇది మంచి సంప్రదాయంకూడాకాదు. ఈ అమ్మకానికి కేంద్రప్రభుత్వం కూడా అనుమతి ఇచ్చినట్లు పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు. నష్టాలతో నడపలేని సంస్థను మూసిపేస్తే వందలాదిమంది కార్మికులు, ఉద్యోగులు ఉపాధి కోల్పోతారనీ, అందువల్ల ఇలాంటివాటికి అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం విధాననిర్ణయం తీసుకున్నదనీ కేంద్రమంత్రి చెప్పారు. కేంద్రం కూడా స్కూటర్ ఇండియా సంస్థను అమ్మిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఏ పరిశ్రమ నయినా నష్టాలవల్ల మూసివేయడంకన్నా, మరొకరికిఅమ్మడమే మంచిది. కాని ప్రభుత్వమే తన పరిశ్రమలను అమ్మితే, ఆ రంగంపై ప్రజలకు విశ్వాసం ఉండడం కష్టం. స్కూటర్ ఇండియా సంస్థను అమ్మినప్పుడు తెలుగుదేశం పార్లమెంటు సభ్యులు కేంద్రాన్ని నిశితంగా విమర్శించారు. కాని ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వమే తన సంస్థను ప్రయివేట్ వారికి అమ్మింది. అప్పుడు కేంద్రంపై ఈపార్టీచేసిన విమర్శ ఇప్పుడు రాష్ట్రప్రభుత్వానికికూడా వర్తిస్తుంది. అందువల్ల ఏవిషయాన్ని అయినా పరిస్థితులను బట్టి ఆలోచించాలి.

వన్యప్రాణి సంరక్షణావశ్యకత

"ప్రకృతిమాత ముద్దుబిడ్డలైన వన్యప్రాణుల సంఖ్య ఇలాగే అంతరిస్తూపోతే, ఈ రంగురంగుల మనిషి జీవితం ఏదో ఒకనాటికి నిర్వీర్యం; నిస్తేజమైపోతుంది"— స్వతంత్ర భారత ప్రథమ ప్రధాని ప్రియతమ "జవహర్ లాల్ నెహ్రూ" వన్యప్రాణుల పట్ల ప్రేమతో అన్నమాటలిని. ప్రకృతిలో వన్యప్రాణులు కూడా ఒక భాగం కనుక, ఆ వన్యప్రాణుల సంఖ్యకూడా సమతూకంలో ఉంచాల్సిన అవసరం ఎంతయినా ఉంది. లేకపోతే ప్రకృతి సౌందర్యమంతా నుదాసనలేనిసుమంలా మారి పోతుంది.

అడవిమానవునికి ఆహారాన్ని, కప్పుకోవటానికి వస్త్రాన్ని అందించిన అడవి జంతువుల చరిత్ర, నగరాల మనిషి చరిత్రతో ముడిపడి ఉండడం కేవలం అతిశయోక్తికాదు. అనాగరిక మానవుడు అల్లునేయటం, బట్టలు కట్టుకోవటం నేర్చుకున్నది కొన్ని వేలేళ్ళ నాటి మాట. వివిధ రకాల వనమూలికల్ని, వాటి ఉపయోగాల్ని తెలుసుకోవటంలోమనిషికి దూర్దర్శక మైంది జంతువులే. అడవిక మానవుడు కనుగొన్న విమానంయొక్కరూపకల్పనకు ఆధారం పక్షే కదా!

అంతేకాదు, ఒకదేశంలో వున్న అపురూపమైన జంతువును మరోదేశం రాని జంతువుతో కేంద్రాలకు అవిచ్ఛిన్నతనంద్వారా అయా దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలు మరింత పెంపొందే అవకాశముంది. అంతమైన వన్యప్రాణులు విదేశీయాదాయం లభ్యం అకర్షించటం ద్వారా ఎంతో విదేశీ మారక ద్రవ్యాన్ని అర్జించి పెడుతున్నాయి కూడా. అన్నింటికీమించి, జంతు ప్రపంచాన్ని కాలక్షేపంగా వివిధ జంతువులను, వాటి ప్రవర్తనను పరికించటంద్వారా అంతిమమనసుకు ఎంతో ఆహ్లాదకరం కలిగిస్తుందన్నది నిజం. అందుకే వన్య ప్రాణుల సంరక్షణ అవసరమని ప్రస్తుత ప్రపంచమంతా గొంతెత్తి అరుస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే సూర్యచంద్రులు లేని ఆకాశమెంత అందవిహీనమో, వన్యప్రాణులులేని అరణ్యాలూ అంతే.

అంటే, దురదృష్టవశాత్తు అనాదిగా మానవుడు ఎన్నో జంతువులను చంపుతూ వచ్చాడు. నేటికీ చంపుతున్నారుకూడా. అయితే ఆనాటి మానవుడు కేవలం తన ప్రాణరక్షణకోసమో, ఆహారపు అవసరాలు తీర్చుకోవటం కోసమో లేకపోతే ఎండ, వాన, చలి మొదలైన ప్రకృతిశక్తులనుండి తన శరీరానికి రక్షణ కల్పించుకోవటంకోసమో మాత్రమే జంతువులను వేటాడేవాడు. కాని అన్నిరంగాలలోను అభివృద్ధిని సాధించాడనుకుంటున్న నేటి నాగరిక మానవుడు మాత్రం, అందమైన అమాయకపు అడవి జంతువులను విచక్షణా రహితంగా వేటాడుతూ నాటి ఆటవిక మనిషికంటే అనాగరికంగా ప్రవర్తిస్తున్నాడు. తన ఆహారపు అవసరాలను తీర్చటానికి ఎన్నో ప్రత్యామ్నాయ వనరులున్నప్పటికీ అడవి జంతువులనే కావాలని వేటాడటం అనాగరికం కాదా! జంతు వర్గాలకోసం, రోమాలకోసం, దంతాలకోసం, తయారుచేయబడే వస్త్రులు, గ్లౌస్లు, బెల్టులు మొదలైనవాటిపట్ల పెరుగుతున్న మోజులో అయా జంతువులను మరింత ఎక్కువగా వధించటం అనాగరికమే కాదు, అమానుషం కూడా.

వైద్యశాస్త్రం పురోగమిస్తున్న నేటి ఆధునిక యుగంలో శాస్త్రప్రయోగాల నిమిత్తం కోతి, గినియాపంది వంటి కొన్ని జంతువులను చంపవలసిరావటం తప్పనిసరి కావచ్చు. కానీ, కేవలం వినోదంకోసమని అన్నెంపున్నెంఎరుగని అమాయక ప్రాణులు ప్రాణాలుతీయటం మాత్రం క్షమించదగిన నేరమే.

భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఈవిధమైన వన్యప్రాణి వినాశనం జరుగుతోంది. దీనివల్ల ఇప్పటికే ఎన్నో అపురూపమైన జంతువులు అంతరించిపోగా మరికొన్ని అతికాలంలోనే కనుమరుగయ్యే స్థితికి చేరుకున్నాయి. అంతర్జాతీయప్రకృతి పరిరక్షణ సంఘం వారు ప్రచురించే "రెడ్ డేటా బుక్" ప్రకారం ప్రస్తుతం ప్రపంచంమొత్తం మీద 200 రకాల క్షీరదాలు, 300 రకాల పక్షులు అంతరించిపోయేప్రమాదకర దశలో ఉన్నాయట.

భారతదేశంలో కూడా ఎన్నిఅపురూపమైన జంతువులు ప్రమాదకరపరిస్థితులలో చిక్కుకున్నాయి. ఈ కారణంగానే పెద్దపులి, సింహం, చిరుతపులి, ఏనుగు, ఒంటికొమ్ము ఖడ్గమృగం మొదలైన జంతువులకోసం ప్రత్యేక సంరక్షక కేంద్రాలు ఏర్పాటుచేసి వాటికి రక్షణ కల్పించటం జరుగుతోంది. ఆంధ్రరాష్ట్రంలోకే పరిమితమై, అంతరించిపోయిందనుకున్న "బట్టమేకపక్షి" (ఇండియన్ బస్టర్డ్) ఇటీవలే రాష్ట్రంలో దర్శనమిచ్చి పక్షి ప్రేమికులకు అమితానందాన్ని కలిగించింది.

ఏది ఏమైనా, అంతరించిపోయిన వన్యప్రాణుల్ని ప్రపంచదాన్నుండి కాపాడవలసిన బాధ్యత ఎంతయినా ఉందన్న విషయం నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకొన్నది.

జంతుసంరక్షణకోసం ప్రవేశపెట్టబడిన చట్టాలు ఎంతవరకు పనిచేస్తున్నాయి అంటే సమాధానం ఏమిటో అరదరికీ తెలుసు! వన్యప్రాణిసంరక్షణ వంటి బృహత్కార్యం కేవలం చట్టాలతో సాధించదగదు. ఇందుకోసం ప్రజలసహకారంకూడా ఎంతో అవసరమౌతుంది. ప్రభుత్వాధికారులు చట్టంలోని నిబంధనలు నిశ్చయితగా అమలు జరుపటానికి ప్రయత్నించాలి. ఏదో మొక్కుబడిగా చట్టాన్ని అనుసరించటమే కాదు; జంతు సంక్షేమంకోసం మనస్ఫూర్తిగా పాటుబడే స్థాయికి నిబ్బరంది ఎదగాలి.

పెరుగుతున్న పారిశ్రామికీకరణకు అనుగుణంగా అడవులను అధికంగా నరికివేయటంవల్ల అడవి జంతువులు వసతి కరువై, అవి జనావాస ప్రాంతాలపై బడి వేటాడబడుతున్నాయి. ఈ పరిస్థితిని నివారించడంకోసం అడవుల నరికివేతను అరికట్టాల్సిన అవసరత ఎంతైనా ఉంది.

చట్టాలను అమలు పరచటం కంటే ముందు వన్యప్రాణి సంరక్షణఅవసరతను, అవి అంతరించిపోవటం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయాలి. అంతేకాదు, పాఠశాలలద్వారా గ్రంథాలయాల ద్వారా ఇతర సమాచార సాధనాల ద్వారా వన్యప్రాణి సంరక్షణ అవశ్యకతను, వాటిని ప్రేమించటంలో వున్న ఆనందాన్ని ప్రజలుతెలుసుకొనేలా చేయాలి. ఈ విధంగా ప్రభుత్వం, ప్రజలు పరస్పర సహకారంతో కొన్నప్పుడే అభం శుభం తెలియని వన్యప్రాణులు నిర్భయంగా ప్రకృతి మాత ఒడిలో పరవళించి ఆడుకోగలుగుతాయి. అప్పుడే ఆధునిక మానవుడు కూడా ప్రకృతిసమతూకంవల్ల సమకూరే సత్ఫలితాలను అనుభవించగలుగుతాడు.

— వి. ఆర్. ప్రసాద్

కొత్తసేనాని



లేఖలు

వైద్య సదుపాయంలేని మల్లేశ్వరం

అయ్యా, పెరవలి మండలంలో గల మల్లేశ్వరం గ్రామంలో సరైన వైద్య సదుపాయంలేదని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విద్యైన ప్రమాదాలు జరిగినా వైద్యం కోసం పాత్రుని ఇండు మైలంకక కష్టపడి తలుకుచెప్పుటకు వైద్యం కోసం బాలా కష్టంగా తోచిని, మండలం ప్రజాపరిషత్తు అధ్యక్షులైన వా. బుద్దన ప్రభాకరరావుగారు మల్లేశ్వరంలో ఆరోగ్య కేంద్రం మంజూరైయిందని తెలియజేసినారు. కాని పెద్ద కొన్ని మాసాలు గడిచినా దాని పేరేలేదు. కనుక జిల్లా పరిషత్తు అధ్యక్షులైన ఎర్రా నారాయణ స్వామిగారిని వెంటనే ఆరోగ్య కేంద్రం పెట్టించాలని ప్రజలు కోరుకున్నారు.

తన దాళ్ళ సూర్యప్రకాశరావు, మల్లేశ్వరం, పెరవలి మండలం.

భూ.ఖా.పో. చేయండి

అయ్యా, భారతీయ జనతాపార్టీ అధ్యక్షులైన శ్రీ వెంకయ్యనాయుడు ఏక ప్రభుత్వం ఏర్పాటుచేయాలని ఆంధ్ర పత్రికలో చదివి ఆశ్చర్యపోయాను. ఆంధ్రప్రదేశ్‌లో వి. జె. పి.కి మంచి గుర్తింపు ఉందన్న సంగతి అందరికీ తెలుసు కాని గత కొద్ది కాలంగా ఆంధ్రప్రదేశ్ వి. జె. పి. అదనికలాగా పాలకపక్షంపై అధారపడి బ్రతుకుతోంది. ఇటీవల కాలంలో వి.జె.పి.ని అధికార పార్టీఅయిన తెలుగుదేశానికి గులాముపార్టీగాతయారుచేసారు. దానికి శ్రీ వెంకయ్యనాయుడే బాధ్యత వహించాలి.

తెలుగుదేశంపార్టీ కనుసన్నల్లో మెలిగే ఈ వి. జె. పి. కి తెలుగుదేశం కోసం ఒకప్పుడు భయంకరంగా పోరాడిన శ్రీ వెంకయ్యనాయుడు అధ్యక్షుడు కావడం తెలుగుదేశం పార్టీకి నాయకత్వానికి ఏమైనా మేలు జరుగుతుందేమోకాని, రాష్ట్రానికి వి.జె.పికి కానీ, రాష్ట్రప్రజలకుకాని మేలుచెయ్యకూడా ప్రయోజనం ఉంటదని అనుకోవచ్చు.

ఐలూరి నాగభూషణమ్, అయోధ్యనగర్. 1. లైను, విజయవాడ-3

రేపటి తరానికి మిగిలేది

అయ్యా, అందరము పాటుపడేది కూటికోసమే అని అంటారు! కూటికి పరిపడేంత ఆదాయం వచ్చినా ఇంకా కావాలనుకోవడం పొరపాటు! నేటి పరిస్థితులో విద్యారంగం చూసినా వ్యాపారరంగం. కార్మికరంగంలో ఎందులోనైనా ఎలా చేస్తే డబ్బు బాగా వస్తుందని చూస్తున్నాడు. వస్తువులుకూడా వాడు ఇబ్బంది పడకూడా అని ఆలోచించడం లేదు. విద్యారంగం అంటే ఈ డబ్బుండేసే చదువు. అలా విద్యా డబ్బుకు అమ్ముడు పోయినట్లు అయింది వ్యాపార సంస్థలలో పారదేడ్ వున్న వస్తువును అధిక ధరలు పెంచి అమ్ముతున్నాడు. ఉత్పత్తి తగ్గి కొను గోలు చేసేవారు దినదినం పెంచుతున్నందున రేపటి తరానికి ఎక్కువ చూసినా డబ్బు అగుపడుతుంది. కాని తిండానికి భోజనం పెట్టేవాడు కరువు అవుతారో అని చిన్నఆలోచన మీకు వినిపించాను.

బి. పరంధాముడు, భానాపురమ్, హనేరి, బిమ్మం-507004

ఉత్తరకాండ

యుద్ధకాండ పద్మజాస్వామి

సర్గ - 106

అబ్రవీన్ద తదా వృత్తం
తేషాం పద్యేన రాఘవః
దుర్వాసోఽథ గమన్నైవ
ప్రతిజ్ఞాం తాపసస్యచ 6

అందరినీ చూస్తూ తాపసుని ప్రతిజ్ఞ దుర్వాసుని రాక చెప్పాడు.

తద్భృత్యా మంత్రిణ స్సర్వే
సోపాధ్యాయా సమాహిత
పప్రచ్ఛుస్తు మహాతేజాః
వాక్యమేత దుదాహరన్ 7

మంత్రులు రామునిమాటలు విని పెదవి కదల్పలేక పోయారు. ఆ దశరథ సర్వజ్ఞుడు వచ్చిన్నదన్నాడు.

నాకు తెలుసును
దృష్టమేత న్మహాదాహో!
క్షయం తేరోమహర్షణం
తతో ధర్మేవి నష్టేతు
త్రైలోక్యం సచరాచరం
సదేవర్షిగణం సర్వం
వినశ్యేత్తు న సంశయః 10

ధర్మం నశిస్తే చరచరాత్మకమైన జగత్త్రయమున్నూ దేవ ఋషిగణాలతో సహ సర్వనాశనం అవుతుంది. సందేహంలేదు.

సత్యం పురుషశార్దూల!
త్రైలోక్య స్యాభిపాలనాత్
లక్ష్మణేన వినాద్య
జగత్సర్వస్థం క్షుధుష్యహ 11

నువ్వు నీ ధర్మపాలనతో ముల్లోకాలకు క్షేమం కలిగిస్తున్న పురుషోత్తమునివు కాబట్టి లక్ష్మణుణ్ణి విడిచి లోకానికి మేలు కలిగించు!

(సశేషం)

"నన్ను ఆపేదెవ్వరు ?"

కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్గడేను- జాతీయ స్థాయిలో మీరు చురుకుగా పార్టీ వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా శ్రీ చంద్రశేఖర్ అడ్డు పడుతున్న మాట వాస్తవమేనా?- అని ప్రశ్నించినప్పుడు నవ్వుతూ ఇలా బదులు చెప్పారట-

"జాతీయ స్థాయిలో రాజకీయాలలో నేను చురుకుగా పాల్గొనాలని అనుకుంటే ఎవరు నన్ను ఆపగలరు? దేనికైనా తగిన సమయం రావాలి కదా! శ్రీ చంద్రశేఖర్ నాకు అడ్డు పడడమేమిటి? కర్నాటక సంక్షోభానికి ఆయనే కారణమని అనడం కూడా సరికాదు. భేదాభిప్రాయాలు ఉండడం ప్రజాస్వామ్యంలో సహజమే. అయితే ముఖ్యతత్వాలు పరిస్థితిలో చిక్కుకుంటున్నాడు మరు. బలమ్ సారీ !"

కాసేపు గంభీరంగా ఉండిపోయింది మంజు.

"తప్పుచేసినవాళ్ళు— నావాళ్ళయినా- శిక్షింపబడాల్సిందే. అందుకు నేను బాధపడను పవన్. వాడు జైల్లో ఉండేసే బాగుపడతాడేమో !" అంది తాపీగా.

పవన్ దిగులు అంతా ఎగిరిపోయింది. "మంజూ. యూఆర్ గ్రేట్ !" అన్నాడు.

ఆ పొగడ్తకు పొంగిపోయింది మంజు. ఆమెకు దొంగనోట్ల విషయం జ్ఞాపకం వచ్చింది- హఠాత్తుగా.

"రమ్ము దొంగనోట్లు మార్చుతున్నాడా ?" సూటిగా అడిగింది.

చెప్పడం ఇష్టంలేనివాడిలా కాసేపు మౌనం వహించి చివరకు అన్నాడు "రమ్ము ఇప్పుడు వస్తారు. వాడినే అడుగు"

మంజు హృదయం అనుమానంతో అతలాకుతలం అయింది. ఆమె ఏదో అనేలోగా బయట మాటలు వినిపించాయి...

వాళ్ళు లోపలికి రాగానే—

దాదాంలా దూసుకుపోయి పావని పాదాలమీద వాలిపోయింది మంజు.

"ఎవరూ ?! మంజూ !! నీవేనా మంజూ ! నా ఒడిలో కూర్చుని గారాలు పోతూ గోపుముద్దలు తినే మంజూ ! ఎంత ఎదిగిపోయావ్ !"

ఆనందాశ్చర్యంతో అడుగుతూ మంజుని లేవదీసి ముఖంలోకి ఒక క్షణం చూసి, చప్పున తొగరియుతని బుగ్గంమీద, నుదుటిమీద ముద్దులు కురిపించింది పావని "మంజూ ! మంజూ ! మంజూ !"

తన దావాను అదుపులోపెట్టుకుని ఎప్పుడూ హుందాగా కనిపించే పావని యప్పుడు హద్దులు చెరిపేసి బాహాటంగా ఆనందాన్ని ప్రకటించడం చూసి చిదునవ్వులు చిందిస్తూ చుట్టూ నిలబడిపోయారందర్నూ.

ఆ ఆనందపు వెల్లువ చల్లబడ్డాక—

"ఇప్పుడేమీ మించిపోలేదమ్మా ! అసెను ఒడిలో కూర్చోబెట్టుకుని తాటి కాయంత ముద్దలు మింగించు గుటుక- గుటుకూ" అన్నాడు పవన్.

గిరుక్కున వెనక్కి తిరిగి—

"ఏయ్ కొక్కిరికిక్కిరీ ! ఎక్కువ తక్కువగా మాట్లాడావంటే చూడు—" అని చెయ్యెత్తి— హఠాత్తుగా పెద్దరికం జ్ఞాపకంవచ్చి చెయ్యి దించేసింది మంజు.

పన్నెండేళ్ళనాటి గిల్లికజ్జాలు జ్ఞాపకంవచ్చి అందరూ కిలకిలా నవ్వుకున్నారు.

ఆప్యాయంగా ప్రసాదం మంజు నోటికి అందించింది పావని.

నవ్వుతోందన్నమాటేగాని తమ మనసు కలుక్కుమంది.

(కొనసాగుతుంది)



[గత సంచిక తరువాయి]

44 మగవాళ్ళు ఆమె ఎరగనిది కాదు. కాలేజీలో, బస్సుల్లో, షాపింగ్‌లో అనుభవమే. రమ్కూడా తనని స్పృశించాడు. ఎప్పుడూ యిలాకాలేదు. ఇప్పుడెందుకింత పరవశం?

ఇదేనా "అది"?!

"ఇదో అమ్మాయి! నిద్రపోతున్నావా?" అల్లరిగా అడిగాడు.

"నాకెంత ఆనందంగాఉందో తెలుసా?" అంది ఆర్తిగా— కళ్లమూసుకుని.

"నాకెంత ఆందోళనగా ఉందో తెలుసా?!"

ఉలిక్కిపడి కనుతెరిచింది మంజు. పవన్ ముఖం నిజంగానే ఆందోళనగా ఉంది. దరహాసం మాయమయింది. కళ్ళలోనూ దిగులు కనిపిస్తోంది.

"వేళాకోళమా? నిజమా?" అడిగింది కంగారుపడుతూ.

ఎఫెక్ట్‌కోసం నటించడం అలవాటే అతనికి. వెంటనే సమాధానం చెప్పలేదతడు. ఏదో ఆలోచిస్తూ మెల్లిగా గంభీరంగా అన్నాడు

"రేపు మీ అన్నయ్య యింటిలోనుంచి బయటకు వెళ్ళకుండా చేయలేవూ? కనీసం ఆందోళనలో పార్టీపడకుండా..."

మంజు మరింత కంగారుగా అడిగింది "ఏం?"

"మీ కాలేజీ ఫంక్షన్‌కి నేను వచ్చినా నీవు రాలేకపోవచ్చని అన్నాను జ్ఞాపకం ఉందా?"

"అదంతా యిప్పుడెందుకు? సరిగాచెప్పు పవన్"

"అన్నయ్య జైల్లోఉంటే ఏ చెల్లి హాయిగా ఫంక్షన్‌కి వెళ్ళగలదు?"

ఉలిక్కిపడింది మంజు. "అయితే మదుని అరెస్ట్ చేస్తారా?"

"ఆందోళన ప్రశాంతంగా జరిగితే భయంలేదు... కాని నేను రక్షించలేని

గ్రంథ సమీక్ష

కళాసౌధము

(త్రిపదలు భాగము)

తంపర్ల కథానిధి

వెల : రు. 3.00లు

ప్రతులకు: టి కథానిధి; 11/308 లక్ష్మీ కటాక్షం, అరవిందనగరు; అనంతపురం.

అనేక అంశములపై రాసిన కవితా ఖండికల సంపుటి ఇది. వీరబ్రహ్మర్షి ఇంకితజ్ఞానంపై; మీరాబాయి, యోగంటి క్షేత్రము మొదలైన వ్యక్తులు, స్థలాలు తనకవికి ఇలా వృత్తులయినై కట్టి మీద తాయన రాసిన పద్యాలు చమత్కారంగా ఉన్నై.

- తడుసలేని బ్రహ్మోత్రంబు దివ్యరక్ష
  పేరంటు పెన్నిధానంబు చేదలార
  ఓటులిటువలసగుత్రింపి మొనగవలయు
  కవికథానివిసూత్రం క్రమమువినుడు

ఇంతా ఇట్లాంటి కవిత్వం రచించే పాఠకులున్నారా?

ది క్యూ చి

(వర్తమాన కవితావేదిక)

వెల : రు. 2.00 లు.

నిర్వహణ : సాహితీమిత్రులు,

ప్రతులకు : 1 - 8 - 1 / 117 సూర్యానగర్, చిక్కడపల్లి, హైదరాబాద్ - 500 020, నవయుగ బుక్ హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

సాహితీ మిత్రులు ప్రచురిస్తున్న దిక్కూచి 13వ సంచిక ఇది. "ఈ పత్రిక వెనుక ఏ ఒక్క వ్యక్తీ లేడు. ఇది సామూహిక ప్రచురణ. అందరూ భాగస్వాములే. చదువులు, చదువులు వీరి కవులు "దిక్కూచి" పేరికని తపుదిగా భావించాల్సిందిగా" వీరు విజ్ఞప్తి చేస్తున్నారు. సర్వశ్రీ జయధీర్ తిరుమలరావు, నందిన సిధారెడ్డి, శీలా వీర్రాజు అప్పర్, త్రిపురనేని శ్రీనివాస్, కందుకూరి శ్రీరాములు, అమ్మంగి వేణుగోపాల్, డా॥ దేవరాజు మహారాజు, జయప్రభ, కె. రవారెడ్డి, ఉజ్జ్వల్, అరిశెట్టిప్రభాకర్, పావనేని శివశంకర్‌ల కవితలు దీంట్లో ఉన్నై. వీళ్ళందరూ ఈ తరానికి ప్రతినిధులే.

శాంతి సౌధం

నేతేటి గణేశ్వరరావు.

వెల:- రు. 5.00లు

ప్రతులకు:- నేతేటి గణేశ్వరరావు, తెలుగు వండిట్, జిల్లా పరిషత్ హైస్కూలు, కడుపం, వయా నివాగామ్ -532457 శ్రీకాకుళం జిల్లా.

శ్రీ గణేశ్వరరావు పద్యరచన బాగా చెయ్యగలరని ఈ పుస్తకం చెబుతుంది. నమస్కారిన వ్యవస్థ ప్రాచీన ధర్మాన్నించే విడిపోయి చెడిపోయిందని వీరు నమ్ముతున్నారు. శాంతిని కోరుకున్నారు. విశ్వమానవ ప్రేమను ఆకాంక్షిస్తున్నారు. నేటి వ్యవస్థాగతిని వీరు పద్యంలో ఇట్లా చెబుతున్నారు,

ఎచ్చట యాత్రి నాదములె
ఎచ్చట దుష్టప శక్తి యుక్తంబులే
ఎచ్చట విప్లవ ధ్వజమ్ము
లెచ్చట హింసలు బందిపోటులే
ఎచ్చట నీ స్వతంత్రతను
నెచ్చట స్వార్థ మహాగ్నికలలే
మచ్చుకు పచ్చ దేశమొక
మారయినన్ కవినింప నెచ్చటన్

అద్దం

మాధవీ సనారా

వెల : రు 2.00

ప్రచురణ : స్టూడెంట్స్ బుక్ సెంటర్, గేట్‌బజార్, బరగ్‌పూర్ - 721301.

మాధవీ సనారాకు మినీకవితలురాయటంలో ఒక ప్రత్యేకతఉంది. ఆయన్ను అభినందించిన సందర్భంగా ఈ కవితల సంపుటిని తెచ్చినట్లు విస్కోటం సంస్థ బరగ్‌పూర్‌వాడు చెబుతున్నాడు, మినీ కవితా చదువరికృతికి ఈ ఖండిక ఉదాహరణ.

తప్పుచేశావా:
లేదే!
అతలంపు ఉందా!
లేదే!
మరైతే ఎందుకు భయం!
అందుకే!

— ఒక సమీక్షకుడు

ఇదీ పెయిర్‌పాక్స్

నవధారతి ప్రచురణ

వెల : రు. 2.00లు

ప్రతులకు : సాహిత్య నికేతన్; 3-4-852, బర్కతపురా; హైదరాబాద్ - 500027.

రామ్‌నాథ్ గోయెంకా సంస్థాపకుడు గురుమూర్తి ఇచ్చిన సహకారంతో ప్రారంభమైన పెయిర్‌పాక్స్ ఉద్యమం వార్తా పత్రికలు చదివే అంచాటున్న వారికి కొత్త విషయం ఏమీకాదు. ఏ పార్టీ అయినా ప్రతిపక్షానికి ప్రభుత్వ పక్షానికి ఎప్పుడూచెప్పేదే. సవ్యత్రా నష్టపోయేది ప్రజలు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం చేస్తోందను కుంటున్న ఆయుధాల కుంభకోణాల వివరాలు ఈ పుస్తకంలో ఉన్నై. కొంత ఎల్లో జర్నలిజానికి చెందిన భాష ఈ పుస్తకంలో ఉన్నా సమాచారం కోసం చదవదగ్గ పుస్తకం.

చీకటి బొమ్మ, వచన కావ్యం

నల్లా నరసింహమూర్తి,

వెల : రూ. 3.00లు;

ప్రచురణ : నల్లా నరసింహమూర్తి, కాం; కార్యదర్శి సాహితీ మిత్రమండలి, ఇం.నెం 4-2-16, ఎల్.ఐ.జి. ఆర్.కళాశాల ఎదుట అమలాపురం. 533201.

నల్లా నరసింహమూర్తిగారు లోగడ కవితలు, వ్యాసాలు రాసినవారు. వారు రాసిన ఈ చీకటిబొమ్మకావ్యం వచన కవిత్వంలో కుందుర్తి ఆశించిన కథా కావ్యానికి ఉదాహరణగా పేర్కొనవచ్చు. నికృష్టసమాజంలో వేశ్య జీవితాన్ని తాయన వర్ణించినతీరు గొప్పది.

గుండెం వెనుక
కన్నీటిదారా సముద్రాలు
ఆకాశంనుండి రాలిపోయిన
ఆశల నక్షత్రాలు
అనుభవాల దెబ్బలో
ఖండకాలిన గుండె
ఆకులులేని చెట్టులా
ఒంటరి బ్రతుకులో
వయస్సు కరిగి పోతున్నా
శరీరం కుళ్ళి పోతున్నా
చీకటి వాకిళ్ళలో
బొగ్గు మక్కలా
భవిష్యత్తును చెరుకుతోంది
కన్నీళ్ళతో
వేశ్య-

అనే జీవితంలోని కటిక చీకటిని తన కావ్యం ద్వారా కడుగు రసాత్మకంగా- వీక్షకుల్ని ప్రవాసంగా మన్ముందుంచారు నరసింహమూర్తిగారు.

పదును; నిధి;

వెల:- రు. 6.00లు

ప్రతులకు:- విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, "విజ్ఞానభవన్", బ్యాంక్ స్ట్రీట్ అబిడ్స్- హైదరాబాద్-1.

వచనకవిత్వంలో సమాజాన్నిచిత్రించటం ఈ తరం సంప్రదాయం. ఆ సంప్రదాయానికి బలంగా అనేక వచన కవితా సంకలనాలు, సంపుటులు వస్తున్నై. అట్లాంటి సంపుటుల్లో "నిధి"గారి పదును ఒకటి.

కులీనుల ఫలహారుల్లో
కూడుకుపోయింది దేశసంపద
పీడితుల పిడికిళ్ళలో
దిగుసుకుపోయింది దేశ సంపద

అనే వాస్తవాన్ని తాయన బాగానే గ్రహించారు. కాని వచన కవిత్వరచన ఇంకా ఒక పద్ధతిలో తాయన చేతిలో రూపుదాల్చవలసి ఉంది. అసలు భక్తదశ ఇది. పాద నిర్మాణం అస్తవ్యస్తంగా ఉంది. ఉదాహరణకు.

కొండలను కరగించగల్గిన
మనలుతున్న ధైర్యాలు
సముద్రాలను పరగించగల్గిన
అశ్రువులు నింపుకు
తప్ప ఏ భావాన్ని ప్రకటింపలేని
భారతనారి కళ్ళలాగ
నా కవితాత్మ.

ఈ పాదాల అస్తవ్యస్తత కవిత్వపు పటిష్టతనికి ఉదాహరణ. ఈ దాల్యా వస్థనువిడిచి యవ్వనంలోకి ప్రవేశిస్తే-

—'సురేష్'

మేఘ సందేశం

ఆంధ్రీకర్త : కైలాసవాసి జనమంచి వెంకట రామయ్య.

ప్రచురణ : 1. జనమంచి ప్రచురణలు 22-2-28- డోల్స్, హౌస్, వీరభద్రపురం, రాజమండ్రి-5

2. "మంజీర" 2-2-18/31 బాగ్ అంబర్‌పేట, హైదరాబాద్-13.

3. "చిరుమల" వైట్‌హౌస్ రోడ్డు హైదరాబాద్ - 17.

మూల్యము : రూ. 20

ఇది కాళిదాస కృతికి ఆంధ్రీకరణ. ప్రచారములో ఉన్న ఆంధ్రీకరణలలో దీనిలో వారిది అగ్రగణ్యమనా ఉందని నా అభిప్రాయం. త్రిపురాన వారిది నేయ పద్ధతి. వినడానికి ఇంపుగా ఉంటుంది. మొయిలు రాయనారం దాని పేరు. జయపురాధీశుని సంబంధంగలది.

ప్రస్తుతం చేతికి వచ్చినది జనమంచి వారిది. భాషాంతరీకరణం నిర్దుష్టంగా జరపడం ఒక యజ్ఞావరణం అని అనవలసేది. ఆ భావలోని అర్థచమత్కృతిని. భావగంభీరిమ యీ భాషలోనికి తేవడం బ్రహ్మి ప్రోద్రహ్మగా అవుతుంది. కాగా ఏవైనా అక్షరాలతో ఏర్పడిన సంస్కృత భాష నుంచి మన్నైవెదక్షరాలు తెలుగులోకి సంతరించడం అసామాన్యమే అయేది కాదని అనుభవజ్ఞుల తీర్మానం. అయితే మహాధారతాలు తెలుగులోకి రాలేదా? అని అడిగితే ఒక రకమే సమాధానం. మక్కికి మక్కిగా కాక స్వేచ్ఛగా మూలాన్ని ఉపయోగించుకుని సహజ కవితాశక్తితో సంగ్రహించి, మార్చి, కూర్చి అనువాదకర్తలు పరితాప్తులయ్యారు. భాషాంతరీకరణం భావప్రధానంగా స్వతంత్ర పక్కికగను అనుసరించి జరిగితే కృతార్థత నిర్మిస్తుంది— అయితే యీ మార్గం మేఘదూతలాంటి కావ్యాలకు నింపుగా పట్టదని నా ఉద్దేశం. దీనిలోకూడా స్వాతంత్ర్యం ప్రదర్శించవచ్చు. ఎంతవరకు రచనకుచెందిన వరాల ప్రయోగశక్తిని చూపుతూ రెండు భావలలో నిష్ణాతులైన వారికి మెప్పు కలిగించే సామర్థ్యం ఉన్నవారికి- అని చెల్లుతుంది. అలాటి సామర్థ్యం శ్రీ జనమంచి వేంకటరామయ్యగారి యీ తెనుగుసేతలో నిండుగా ప్రత్యక్షమౌతుంది.

మూలం :

"ప్రాప్యావంతీ సు దయన
కథా కోవిద గ్రామ వృద్ధాన్
పూర్వోద్దిష్టా మనుసర పురీం
శ్రీ విశాలాం విశాలాం
స్వల్పీభూతే సుచరితపలే
స్వర్గిణాం గాం గతానాం
శేషైః పుణ్యై ర్హృతమివ దివః
కాంతి మత్ఖండ మేకమ్"—

తెనుగు :

ఉదయను గావలం జదుడు
బొప్పగ తెప్పెడి యూరిపెద్దలం
బొదలు నవంతి జేరి చను
పుణ్య ఫలంబులు స్వల్పమై చనన్
వదలి దివంగతుల్ భువికి
వచ్చుచు తెచ్చిన పుణ్య శేషమై
యొదవిన స్వర్గఖండమన
కొప్పు విశాలకు శ్రీవిశాలకున్—

ఇలాగే సంగ్రహించడం, వివరించడం అనుసరించడం. వేంకటరామ కవి రాజు తెనుగుసేతలో ప్రత్యక్షమౌతుంది. వీరి తెనుగు ఉత్తర మేఘంలో 36 వరకే, మిగిలినది విద్వత్కవి శ్రీ మల్లయపల్లి శరభేశ్వరశర్మ చేతిలో రూపు సంతరించుకున్నది. శ్రీ శర్మ పూరణం పన్నెనిమిదున్నరు, అరణ్యపర్వ శేషమును ప్రబంధ పరమేశ్వరుని పూరణము తలపిస్తుంది. కాబట్టి అందుండి ఉదాహరించలేదు. ముందు మాటలలో ఆ ప్రసక్తి లేకపోతే తెనుగు చేత అంతా జనమంచి వారిదే అని నిక్కచ్చిగా అనుకోవచ్చు.

మహాకవి కాళిదాసు రచనపై గౌరవాదరాలున్న వారందరూ యీ మేఘ సందేశమును తైవసం చేసుకుంటారని నా ఆశయం.

— యామిజాల పద్మనాభస్వామి

ఆగస్టు విడుదల "నీగుండెల సవ్వడిలో..."

కొత్తదర్శకుడు వి. అశోక్‌కుమార్ దర్శకత్వంలో చిత్రాంజలి మూవీస్ నిర్మించే "నీ గుండెల సవ్వడిలో" చిత్రం షూటింగ్ మొత్తం పూర్తయింది డబ్బింగ్, రీకార్డింగ్ మాత్రం మిగిలి ఉన్నాయి. వాటిని జూలైలోపూర్తి చేసి ఆగస్టులో చిత్రాన్ని విడుదలచేయాలను కుంటున్నట్లు నిర్మాత చెప్పాడు.

ఈ చిత్రంలోని లయిడు పాటలను మొన్న 15వ తేదీ సాయంత్రం మద్రాసులోని ఎం.ఎం. థియేటర్‌లో పత్రికావిలేఖరులకు ప్రదర్శించారు. ఈ లయిడుపాటల్ని వి.గోపాలం సంగీత దర్శకత్వంలో నూతన గాయని గాయకులు కారద. గని కర్చిపాడారు.

ఈ చిత్రంలో నటించినవారందరూ దాదాపు కొత్తవారే. భరత్, మయూరి, వెంకట్, చంద్రబాబు, సీతారామయ్య, బాబూరావు, సీతాలత, రమ, చంద్రసేన ధూళిపాళ తదితరులు ప్రధాన పాత్రలు నటించారు.

తెమెరా : ఎం. శరత్, కూర్పు : నరేంద్ర, నృత్యాలు : రమ, నిర్మాత : కె.వి. రాజేంద్రన్, సమర్పణ: కుమార్ శర్మ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వి.అశోక్‌కుమార్.

—కె. ఉమామహేశ్వరరావు

సీనారంబైన్స్ "బంధువులొస్తున్నారు జాగ్రత్త" నిర్మాత శరత్‌బాబు, పి. సుశీల, శేఖర్, వేటూరి, చక్రవర్తి, గిరిజశ్రీభగవాన్, దర్శకుడు శరత్, ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం

"బంధువులొస్తున్నారు జాగ్రత్త" రికార్డింగ్ ప్రారంభం!

బిజీ హీరో రాజేంద్రప్రసాద్ కథానాయకుడిగా యువ దర్శకుడు శరత్ దర్శకత్వంలో యువ నిర్మాత చంపాని శరత్‌బాబు సినారంబైన్స్ పతాకంపై నిర్మిస్తున్న వినోదాత్మక కుటుంబకథా చిత్రం "బంధువులొస్తున్నారు జాగ్రత్త" పాటల రికార్డింగ్ జూన్ 21న మద్రాస్ ఎ.వి.ఎం. జి థియేటర్‌లో ప్రారంభం అయింది. వేటూరి వ్రాసిన-

"మధుర మదనతాపం
మదిని పంపు దీపం
నా గుండెలో నీకెండలా
వయ్యారి వర్ణాలు పెనవేసే"—

అన్న పల్లవి గల పాటని ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, సి. సుశీల పాడగా రికార్డ్ చేశారు. ఈ పాటను రాజేంద్రప్రసాద్, రజనీలపై చిత్రీకరిస్తారు. "నిజ జీవితంలో జరిగే సంఘటనలు శత కథలో ఎక్కువగా రసవిస్తాయి. ఎవరింటికైనా బంధువులొస్తే ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందో ఈ చిత్రం చెబుతుంది. సెంటిమెంట్‌తో కూడిన కామెడీ చిత్రంగా ఈచిత్రాన్ని దూసుకొస్తిం" అన్నాడు దర్శకులు శరత్ పాత్రధారులతో ముచ్చటిస్తూ!

జూలై 1 నుండి 25 వరకు మద్రాస్‌లోను, ఆగస్ట్ 1 నుండి 10 వరకు కేరళలోను జరిగే షెడ్యూల్స్‌తో నిర్మాణం పూర్తయ్యే ఈ చిత్రంలో రాజేంద్రప్రసాద్, రజని, సత్యనారాయణ, కుదరేలు సుధాకర్, కోట శ్రీనివాసరావు, వేలు, వీరభద్రరావు, బ్రహ్మానందం, వై.విజయ, శ్రీలక్ష్మి, అన్నపూర్ణ మరియు సూర్యకాంతం నటిస్తున్నారు.

కథ : గిరిజశ్రీ భగవాన్, మాటలు : సత్యానంద్, సంగీతం : చక్రవర్తి, కెమెరా : శరత్, కూర్పు : రమేశ్‌బాబు కళ : శ్రీనివాసరాజు, నిర్మాత : చంపాని శరత్, దర్శకత్వం : శరత్.

—బి. ఎ. రాజు

ఎత్తిపోతల పథకానికి కృషి : ఎం. పి. హామీ

కరీంనగర్, జూన్ 27 : గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర అనావృష్టి, కడుపు పరిస్థితులను స్థురపుపడుతున్న ఇందుర్తి నియోజకవర్గ ప్రాంతంలో ఎత్తిపోతల పథకానికై కృషిచేస్తానని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు శ్రీ గొట్టి మూతి హామీ ఇచ్చారు. ఆయన ఈ నెల 18వ తేదీన జరిగిన హుస్నాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

ఈ ప్రాంతంలో ఎత్తిపోతలపథకంను కేంద్ర జలవనరుల సంఘం ఇటీవలనే తిరస్కరించినప్పటికి, ఈ ప్రాంతానికి ఎత్తిపోతల పథకం వచ్చేవరకు ఎన్ని కష్టాలు ఎదురైనా విశ్రమించేది లేదని ఆయన అన్నారు. వైసులను పట్టి పీడిస్తున్న లోడ్‌షెడ్డింగ్ సమస్య పరిష్కారానికై మరుగుదు మంత్రులాధ్యక్షంలో విద్యుత్ బోర్డు అధ్యక్షుడిని కలిసి ఈ ప్రాంతంలో 133 కె. వి. సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఏర్పాట్లు చేయగలనని శ్రీ మూతి అన్నారు.

ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందకపోవడానికి కేవలం ఇళ్ళకుడి నాయకుల స్వార్థప్రయోజనాలే కారణమని ఆయన విమర్శించారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి కావడానికి సహకారమే ముఖ్యమని, అభివృద్ధికి ఆటంకవాదులు కల్పిస్తున్న అవరోధాలను ఎదుర్కోవడమే తన మొదటిపని అని ఆయన అన్నారు.

పట్టా సర్టిఫికెట్లు ఇప్పించండి

కరీంనగర్, జూన్ 27 : తెలుగు దేశంపార్టీ పందవ వార్షికోత్సవాల సందర్భంగా జనవరి 30 వ తేదిన జగిత్యాల్‌లో జరిగిన వెనుకబడిన తరగతుల సదస్సులో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖమంత్రి శ్రీజి. రాజేశంగౌడ్ ప్రభుత్వ సీలింగ్ భూమిని 75 మందికి పట్టాలు పంపిణీ చేశారని, అందులో సర్వేనంబర్ 126 లోగల పది మందికి పట్టాలు పంపిణీ చేసిన ఇంతవరకు పట్టాలు సర్టిఫికెట్లు ఇవ్వలేదని జగిత్యాల్ రెవిన్యూ డివిజన్‌లోని ఇల్లంతకుంట మండలం, కందికట్కూర్ గ్రామంకు చెందిన 10 మంది వ్యక్తులు జిల్లా కలెక్టరుకు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. 65 మందికి పట్టాసర్టిఫికెట్లుఇచ్చి,10 మందికి ఇవ్వకపోవడం వెనుక ఏదో రాజకీయం ఉండి ఉంటుందని వారు ఆ పత్రంలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పొరపాటేమకాని ఆ పట్టా సర్టిఫికెట్లు ఇప్పించాలని వారు కోరారు.

కరీంనగర్‌లో బి. ఇ. డి. కళాశాల

కరీంనగర్, జూన్ 27 : జట్పీ విద్యాసంవత్సరం అరంభానికల్లా కరీంనగర్‌లో బి.ఇ.డి. కళాశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి గత అదివారంనాడు ఇళ్ళకుడి చెప్పారు. తెలుగు అకాడెమీ ప్రాంతీయ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీ ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో బి. ఇ. డి. కళాశాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని దానిలో భాగంగా వచ్చే ఏడాది కరీంనగర్‌లో ఈ కళాశాలను ప్రారంభిస్తామని అన్నాడు.

విద్యార్థులు, తదితర పదవిపడులకు తెలుగు అకాడమీ పుస్తకాలు వారి ప్రాంతాలకు అందే సమీపంలో అందించ దానికిగాను తెలుగు అకాడమీ ఖైరేంద్రీ కరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం ఈ అకాడమీ ప్రాంతీయ కేంద్రాలను విజయవాడ, విశాఖపట్నం లిడుపతి, అనంతపురం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో స్థాపించామని, దశలవారీగా ప్రతిజిల్లాలో తెలుగు అకాడమీ ప్రాంతీయ కేంద్రాలను ప్రారంభించాలనే అలోచన ఉన్నట్లు అయన చెప్పారు.

తెలుగులో ఉత్తమ పుస్తకాలు అందించడానికి ఇతర భాషలలో బహుమతి పొందిన పుస్తకాలను అనువదించేందుకు, బి.ఎ. యస్, బి. ఏ. యస్, సెంట్రల్ సర్వీసెస్ లాంటి కేంద్ర సర్వీసెస్ కమిషన్ పోటీ పరీక్షలకు తెలుగులో హాజరయ్యే అభ్యర్థులకు అవసరమైన సమగ్ర గ్రంథాలను రూపొందించేందుకు తెలుగు అకాడమీ కృషి చేస్తుందని శ్రీ ఇంద్రారెడ్డి చెప్పాడు. రాష్ట్రంలో మునిసిపాలిటీ, పంచాయతీ రాజ్, విద్యాశాఖ పరిధిలోని వెనకబడిన పాఠశాలల భవనాల నిర్మాణానికి ఈ సంవత్సరం 78 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, ఈ 78 కోట్లలో 8 కోట్లు ఆనరేషన్ బ్లాక్ బోర్డు పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం సమకూర్చుతుందని 20 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుందని మిగిలిన 50 కోట్ల రూపాయలను సమకూర్చేందుకు ఇటీవల ఢిల్లీలో జరిగిన మానవ వనరుల సమావేశంలో ప్రిమిన్ అంగీకరించిందని మంత్రి చెప్పాడు.

తెలుగువారి చరిత్రకళాల అభివృద్ధికి, తెలుగు సాహిత్యాన్ని కాపాడేందుకు ప్రారంభించిన తెలుగు విశ్వ విద్యాలయానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా ఉన్నారని పాలనలో యు. జి. సి. గుర్తింపును ఇప్పటికోసమం అనుమతినిచ్చిన ఆయన అన్నారు. దేశంలో రాష్ట్ర గవర్నర్లు ఛాన్సలర్లుగా లేని 11 విశ్వ విద్యాలయాలకు నిధులు అందిస్తునికి యు.జి.సి. తెలుగు విశ్వవిద్యాలయాన్ని ముఖ్యమంత్రి ఛాన్సలర్‌గా పున్నారని నిధులు ఇవ్వడంలేదంటే దీని వెనక రాజకీయ పత్రిక్షలు పున్నాయని భావించక తప్పదని శ్రీ ఇంద్రారెడ్డి అన్నాడు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్రగృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ జి. రాజేశంగౌడ్ మాట్లాడుతూ పంచాయితీలలో ఎక్కువగా కనిపిస్తాయి. ఎవరింటికైనా బంధువులొస్తే ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందో ఈ చిత్రం చెబుతుంది. సెంటిమెంట్‌తో కూడిన కామెడీ చిత్రంగా ఈచిత్రాన్ని దూసుకొస్తిం" అన్నాడు దర్శకులు శరత్ పాత్రధారులతో ముచ్చటిస్తూ!

జూలై 1 నుండి 25 వరకు మద్రాస్‌లోను, ఆగస్ట్ 1 నుండి 10 వరకు కేరళలోను జరిగే షెడ్యూల్స్‌తో నిర్మాణం పూర్తయ్యే ఈ చిత్రంలో రాజేంద్రప్రసాద్, రజని, సత్యనారాయణ, కుదరేలు సుధాకర్, కోట శ్రీనివాసరావు, వేలు, వీరభద్రరావు, బ్రహ్మానందం, వై.విజయ, శ్రీలక్ష్మి, అన్నపూర్ణ మరియు సూర్యకాంతం నటిస్తున్నారు.

కథ : గిరిజశ్రీ భగవాన్, మాటలు : సత్యానంద్, సంగీతం : చక్రవర్తి, కెమెరా : శరత్, కూర్పు : రమేశ్‌బాబు కళ : శ్రీనివాసరాజు, నిర్మాత : చంపాని శరత్, దర్శకత్వం : శరత్.

—బి. ఎ. రాజు

బదిలీ వుత్తర్వులు బదిలీ అయిన వారికి వర్తించవా?

శేరిలింగంపల్లి, జూన్ 27 : ప్రస్తుతం రాష్ట్రంలో డివిజన్ బదిలీలను నిలుపుదల చేస్తూ ప్రభుత్వం గైకొన్న నిర్ణయం హర్షదాయకమే అయినా ప్రస్తుతం ప్రభుత్వ మాదేశించిన వుత్తరువులు బదిలీ అయిన వారికి మాత్రమే వర్తిస్తాయనీ, గత సంవత్సరం డివిజన్ బదిలీలకు గురికాబడిన వుపాధ్యాయులకు వర్తించక పోవడం శోచనీయమని డివిజన్ బదిలీలకు గురి అయిన ఒక వుపాధ్యాయుడు అన్నాడు.

డివిజన్ బదిలీలకు గురికాబడిన వుపాధ్యాయులు పలురకాలుగా మానసిక, ఆర్థిక బాధలకు గురై కాలాన్ని వెచ్చిబుచ్చుతున్నారనీ, ఇలాంటి వారిని విస్మరించి, కేవలం యిప్పుడున్న వారికి వర్తింపజేయక పోవటం ప్రభుత్వం యొక్క దమననీతిని తెలియపర్చుతున్నదని ఆయన అన్నాడు. కేవలం వుపాధ్యాయ సంఘాలు, ప్యాప్టో నాయకులు మౌనం వహించటం వుపాధ్యాయులకు నిరాశే తీరిని రోదని, అందువల్ల వుపాధ్యాయ సంఘాలు, ప్యాప్టో నాయకులు మరియు ప్రభుత్వ న్యాయమైన తమ కోర్కెను పరిశీలించి, గత సంవత్సరం బదిలీకాబడిన వుపాధ్యాయులకు 8-8-87 నాటి వారి స్థానాలకు బదిలీ చేయు వుత్తర్వులు రాసంగి, రాబోయే సంవత్సరం వారితోపాటు బదిలీకాబడిన టీచర్లకు కూడా డివిజన్ బదిలీలు వర్తించేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. (కం)

షెడ్యూల్ కులాల తెగలవారికి శిక్షణ

నల్లగొండ, జూన్ 27 : నల్లగొండ జిల్లాలోని షెడ్యూల్ కులము షెడ్యూల్ తెగలకు చెందిన విద్యావంతులైన నిరుద్యోగయువకులకు, విస్తృతశిక్షణ సేవా సంస్థ, దాసరిగూడెం, హైదరాబాద్ యందు సైంటిఫిక్ గ్లాస్‌బ్లోయింగ్, మెషిన్ షాప్ ప్రాక్టీసు, ఎంబ్రాయిడ్రీ డ్రెస్‌మేకింగ్ హీట్ అప్టి కల్చర్ (లెదర్ వైండింగ్) ట్రేడ్ మెంబులలో శిక్షణ యివ్వబడును. వయస్సు తరగతి షేడ్ ఐ.టి.ఐ. శిక్షణ పొందిన 18 సంలు నుండి 35 సంలులోపు వయస్సుగల అభ్యర్థులు వారి పరదాస్తులనుమ్యాకార్యనిర్వహణాధికారి- స్టేడ్, నల్లగొండ వారి ద్వారా జూలై 10వ తేదీలోగా పంపుకొనవలయును అని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెల్పారు.

ఎత్తిపోతల పథకానికి కృషి : ఎం. పి. హామీ

కరీంనగర్, జూన్ 27 : గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర అనావృష్టి, కడుపు పరిస్థితులను స్థురపుపడుతున్న ఇందుర్తి నియోజకవర్గ ప్రాంతంలో ఎత్తిపోతల పథకానికై కృషిచేస్తానని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు శ్రీ గొట్టి మూతి హామీ ఇచ్చారు, అయన ఈ నెల 18వ తేదీన జరిగిన హుస్నాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

ఈ ప్రాంతంలో ఎత్తిపోతలపథకంను కేంద్ర జలవనరుల సంఘం ఇటీవలనే తిరస్కరించినప్పటికి, ఈ ప్రాంతానికి ఎత్తిపోతల పథకం వచ్చేవరకు ఎన్ని కష్టాలు ఎదురైనా విశ్రమించేది లేదని ఆయన అన్నారు. వైసులను పట్టి పీడిస్తున్న లోడ్‌షెడ్డింగ్ సమస్య పరిష్కారానికై మరుగుదు మంత్రులాధ్యక్షంలో విద్యుత్ బోర్డు అధ్యక్షుడిని కలిసి ఈ ప్రాంతంలో 133 కె. వి. సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఏర్పాట్లు చేయగలనని శ్రీ మూతి అన్నారు.

ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందకపోవడానికి కేవలం ఇళ్ళకుడి నాయకుల స్వార్థప్రయోజనాలే కారణమని ఆయన విమర్శించారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి కావడానికి సహకారమే ముఖ్యమని, అభివృద్ధికి ఆటంకవాదులు కల్పిస్తున్న అవరోధాలను ఎదుర్కోవడమే తన మొదటిపని అని ఆయన అన్నారు.

విద్యుత్ కొరత నివారణకు చర్యలు

కరీంనగర్, జూన్ 27 : ప్రత్యేకమైన పరిశ్రమలకే ఇంధనపరుగా కొరత కారణంగా తక్కువ ఇచ్చారో పనిచేయుచున్న జల విద్యుత్ ఉత్పాదనలో కోత విధ్యదినందున విద్యుత్ కొరతను తీర్చుటకై థర్మల్ విద్యుత్, సహజవాయువు, అణువిద్యుత్ కేంద్రాలు నిర్మించుటకు ప్రభుత్వము యోచిస్తున్నదని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ నిమ్మ రాజిరెడ్డి తెలిపారు. ఆదివారం కరీంనగర్ జిల్లా పందుర్తి మండల కేంద్రంలో శ్రాంతి పథకంక్రింద రూ॥ 8 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నిరిల్లా సహకార విద్యుత్ సరఫరా సంఘం యొక్క మండల సేవాసదనము భవనాన్ని గత ఆదివారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభాసమావేశములో మంత్రి ప్రసంగిస్తూ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు అనులుచేస్తున్న స్టాప్ విధానం వలన జరిగే నష్టాన్ని విద్యుత్ సహకార సంస్థలకు ప్రభుత్వం చెల్లించుటకై సూత్రప్రాయంగా అంగీకరించిందని అన్నారు. విద్యుత్ మానవుని ప్రాథమిక అవసరాలకేగాక మానవుని జీవితం సుఖమయంగా గడుపుటకు ఎంతో ఉపయోగపడుచున్నదని, వచ్చే సంవత్సరం విద్యుత్ కొరతను తీర్చుటకై ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని మంత్రి శ్రీ రాజిరెడ్డి అన్నాడు.

చందుర్తి మండలం 21 గ్రామాలలోని 3,064 వ్యవసాయదారుల పంపుసెట్లకు 41 పారిశ్రామిక కనెక్షన్లకు 4,550 ఇండి పంపుల కనెక్షన్లకు ఈ సేవాసదనము ఉపయోగపడుచుందని అయన అన్నారు. 1970 సంవత్సరంలో ప్రారంభించిన నిరిల్లా సహకారవిద్యుత్ సరఫరాసంఘం సభ్యులు కారద. గని కర్చిపాడారు.

ఈ చిత్రంలో నటించినవారందరూ దాదాపు కొత్తవారే. భరత్, మయూరి, వెంకట్, చంద్రబాబు, సీతారామయ్య, బాబూరావు, సీతాలత, రమ, చంద్రసేన ధూళిపాళ తదితరులు ప్రధాన పాత్రలు నటించారు.

తెమెరా : ఎం. శరత్, కూర్పు : నరేంద్ర, నృత్యాలు : రమ, నిర్మాత : కె.వి. రాజేంద్రన్, సమర్పణ: కుమార్ శర్మ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వి.అశోక్‌కుమార్.

—కె. ఉమామహేశ్వరరావు

జోగిపేటలో మార్కెటింగ్ కౌంటర్

జోగిపేట, జూన్ 27: వ్యాపారస్తులు అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రజలను మభ్యపెట్టి వాటు చేసే వ్యాపారంలో పాఠ్య పుస్తకాలు, నోట్

భారతి చదవండి.

దక్షిణ మధ్య రైల్వే

'పొగ త్రాగని వారికి' రైళ్ళలో స్లీపర్ కోచ్‌ల కేటాయింపు

1) 1-7-1988నుండి పొగత్రాగని వారికోసం ప్రత్యేక స్లీపర్‌కోచ్‌లను రైలు నం. 29, హైదరాబాదు-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలునందు బోగీ నం. S-6 మరియు రైలు నం. 30 తిరుపతి-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ నందు బోగీనం. S-1లను దక్షిణమధ్య రైల్వే ఏర్పాటు చేస్తుంది.

2) పొగత్రాగని ప్రయాణీకులు యీ అవకాశమును వినియోగించుకొని, రిజర్వేషన్ అభ్యర్థిన పారంనందు యీ విషయాన్ని తెలుపండి.

3) ఈ బోగీలోని బెర్తులు మామూలు విందనలతోబాటే బుక్ చేయబడును. పొగత్రాగే ప్రయాణీకులు యితర బోగీలలో తమ రిజర్వేషన్ చేయించుకొని సహకరించ ప్రార్థిస్తున్నాం.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్
సికింద్రాబాద్

PUB 194/88-89

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పంచాయతిరాజ్ డిపార్టుమెంటు

జి.వో.ఆర్.టి.నెం. 691 తేది 31-5-1988

1923 సం॥ 38వ చట్టం ద్వారా సవరించబడిన 1894లోని 1వ చట్టం యొక్క 4వ సెక్షన్ క్రింద జారీచేయబడిన నోటిఫికేషన్ స్వరూపం

ఫారము-2

హైదరాబాద్ జిల్లా ముషీరాబాద్ మండలం, గగన్ మహల్ రోడ్ నందుగల ఈ క్రింది షెడ్యూలులోచూపిన భూమి ప్రజాహితకార్యాలకుఅంటే త్వరలోకట్టు పంచాయితీ భవనానికై చేయ రోడ్డునిర్మాణానికి అవసరమైనదని హైదరాబాద్ జిల్లా కలెక్టరువారు భావించినందున 1923 XXXVIII ద్వారా సవరించబడినట్లున్న భూ సేకరణం చట్టంలోని సెక్షన్ 4 (1)లో ఇవ్వబడిన నిబంధనల మేరకు ఇందుమూలంగా ఇందుకు సంబంధించిన వారందరికి నోటీసు ఇవ్వదమైనది, అదే చట్టంక్రింద సెక్షన్ 3 (సి) క్రింద పదవ జిల్లా కలెక్టరుగాడుఅదనపు ప్రత్యేకఉప కలెక్టరు, భూసేకరణ, ఎం.సి.హెచ్. హైదరాబాద్ వారికి వారిసిబ్బందికి మరియు పనివారికి చట్టంలోని 4 (2)లో గల అధికారాలను వెలాయించుటకు అధికారమిస్తూ పదవ జిల్లా కలెక్టరు చట్టంలోని సెక్షన్ 5 (ఎ)క్రింద కలెక్టరు విధులను నిర్వహించ వలసినదిగా అదనపు ప్రత్యేకఉప కలెక్టరు, భూసేకరణ ఎం.సి.హెచ్. హైదరాబాద్ వారిని నియమిస్తూ వారికి అధికారమిచ్చాడు.

షెడ్యూలు

జిల్లా: హైదరాబాద్ మండలం: ముషీరాబాద్ గ్రామం : హైదర్‌గూడ

భూమి వివరణ మాగాణి లేక మెట్ట ఇనాము లేక పోరంబోకు సర్వే నం.	పట్టాదారు/ అనుభవదారు	సేకరించిన స్థలము ఘనమీటరుగా
హౌస్.నం. 3-6-161 హైదర్‌గూడ, T.S. 31 బ్లాక్‌నం. బి వార్డ్‌నం. 68	శ్రీ మొహబాబాబాద్ s/o కిషన్‌చంద్	0.3 ఎకరాలు 44ఘ॥ మీటర్లు

కె. మాధవరావు
స్పెషల్ డి॥ కలెక్టరు, భూసేకరణ, హైదరాబాద్ జిల్లా
కలెక్టరు, హైదరాబాద్ జిల్లా
సెక్రటరీ టు గవర్నమెంటు, పంచాయతీరాజ్ డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్

తెలుగు పత్రికలు : Ro No. 20-36/Hyd./Adl/88

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

ఈ క్రిందగల కాంట్రాక్టులు ఇచ్చిన తేదీ నుండి రెండేండ్లపాటు నిర్వహించుటకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2) టెండరు ఫారములను రూ. 2/-లను చెల్లించి యీ టెండరు నోటీసు ప్రచురించిన తేదీనుండి అన్ని పని రోజులలో ఉ. 9.30 గంటల నుండి సా. 3 గంటల మధ్య యీ కార్యాలయం నుండి స్వయంగా పొందవచ్చును.

3) ప్రతి టెండరు దాదుడు ప్రతిపనికి ఎదుటిగా చూపిన మొత్తమును ధరావత్తు సొమ్ముక్రింద మొదటి సారీగా డివిజనల్ క్యాషియర్ (పే) దక్షిణ మధ్యరైల్వే/సికింద్రాబాద్ వారి వద్ద డిపాజిట్ చేయవలెను.

4) టెండరు ఫారములకు టెండరుదారుని ఫోటోగ్రాపును అంటించి ప్రతి కాంట్రాక్టు ఎదుటగా చూపిన తేదీలో మ. 3 గంటలకు లేదా అంతకు ముందుగా రిజిస్టర్డ్ పోస్టు విత్ అప్రూవ్‌డ్ అడ్రెస్ ద్వారాగాని లేదా యీ కార్యాలయంలో వుంచిన సీలుచేసిన టెండరుపెట్టెలోగాని వేయవలెను. కవర్లమీద యీ క్రింద తెలిపిన విధంగా స్పష్టంగా వ్రాయవలెను. టెండర్లు అదేరోజు సా. 4 గంటలకు తెరువబడును.

క్రమ సంఖ్య	కాంట్రాక్టు పేరు	చెల్లింపవలసివచ్చు సొమ్ము	టెండరు ఫారంజారీ చేయబడు తేదీ	టెండర్లు ఈ కార్యాలయమునకు చేరవలసిన తేదీ
1)	హైదరాబాద్ రైల్వే స్టేషన్‌వద్ద సైకిల్ / స్కూటర్ స్టాండు కాంట్రాక్టు. (C.C.G. 300 Cycle / Scooter. Hyd. B.G 88	5000/-	7-7-88	8-7-88
2)	కోలడిస్టు కాంట్రాక్టు సనత్ నగర్. (C.C. Coni. Coal dust SNF 88)	2000/-	6-7-88	7-7-88
3)	C/C/80/300/Cycle / Scooter/SC/Zone-I	16,000/-	4-7-88	5-7-88

పార్కింగ్ చార్జీలు. సైకిల్.....25 పైసలు, స్కూటర్/మోటార్ సైకిల్.....50 పైసలు — 6 గంటలకు లేదా అందులోని సగానికి

ఇతర వివరాలను యీ క్రింది సంతకం దారుని ఏ పని రోజున నైనా సంప్రదించండి.

(సం) డివిజనల్ రైల్వే మేనేజర్ (బిజి)
సికింద్రాబాద్

PUB 182/88-89

వన్యప్రాణుల వేటను అరికట్టాలి

కళ్యాణదుర్గము, జూన్ 27 :

కళ్యాణదుర్గము, శెట్టూరు, కుందుర్పి మండలములలోని చుట్టుప్రక్కలగల అటవీప్రాంతములలో కుందేలు, అడవి పిల్లి మొదలగు ప్రాణహాని కలిగించని అపాయకరములైన వన్యప్రాణుల్ని ఎక్కువభాగము సజీవంగా మారణాయుధములు ఉపయోగించకుండా అతి నేర్పుగా పట్టాడి బంధించి వాటిని కళ్యాణదుర్గములో అమ్ముచున్నారని కళ్యాణదుర్గం వాస్తవ్యులైన బి. పురుషోత్తమ్, నామాం వెంకటేశులు, బి. వెంకటేశులు, హెచ్. హంస్మో వారి బృందము తెలియజేస్తున్నారు.

దాదాపుగా ఒక సంవత్సరమునుండి ఈ క్రొత్త రకమైన వేట పద్ధతిని ఈ ప్రాంతపు ప్రజలు అనుసరిస్తున్నారని వారు తెలియజేస్తున్నారు. ఈ పద్ధతిలో అతిక్రమించ బడ్చరోకూడిన ఒక హెడ్‌లైట్ ఒక బ్యాటరీ మరియు కట్టె లాంటి పరికరములు ఉపయోగిస్తున్నారని వారు తెలియజేస్తున్నారు. ఈ మధ్యలో ఈ పద్ధతిని మరి అధ్యయనంచేయడంవల్ల అపాయకరములైన వన్యప్రాణులు అంతరించిపోతున్నాయని వారు విచారం వ్యక్తంచేస్తూ, సంబంధిత అధికారులు తగినచర్యలు తీసుకొని ఈ వేటను అరికట్టవలసిందిగా కోరుచున్నారు.

బోగస్ పాఠశాలల జోరు

సూర్యాపేట, జూన్ 27 :

సూర్యాపేట పట్టణంలో అమాయకులైన విద్యార్థులను, వారి తలిదండ్రులను దోచుకోవడానికి రకరకాల పేర్లతో బోగస్ పాఠశాలలు వెలుస్తున్నాయని సూర్యాపేట పట్టణ తెలుగు యువత కోశాధికారి శ్రీ తప్పిగాంది. తెలుగు యువత సభ్యుడు శ్రీ వై. వి. రమణ (ముదిరాజ్) కార్యదర్శి శ్రీ బి. వి. భాస్కర్‌ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు. అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, పరివర్ బిల్డింగ్ ఫండ్ పేర్లతో రకరకాల ఫీజులు వసూలు చేస్తూ ఈ పాఠశాలల వ్యవస్థాపకులు లక్షాధికారులు అవుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ పాఠశాలలలో అర్హతలు లేని ఉపాధ్యాయులను నియమించి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని విద్యాశాఖఅధికారులు ఈ బోగస్ పాఠశాలలను తనిఖీను చేసి తగు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. (కం)

వివాహాలు

హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ గడిదాసు వెంకట చలపతిరావు ప్రథమ పుత్రుడు చి॥ సుదాకర్‌కు, విజయవాడ కావూరస్తులు శ్రీ తోలేటి కృష్ణమూర్తి ద్వితీయ పుత్రిక చి, సౌ. అనూరాధకు విజయవాడలోని శివరామకృష్ణ క్షేత్రంలో ఈ నెల 23వ తేదీ రాత్రి 9.15 గంటలకు వివాహం జరిగింది. పలువురు బంధుమిత్రులు వి వా హ వి రు లై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

* * *

అనంతపురం వాస్తవ్యులు శ్రీ బి. జీవప్రకాశం కుమార్తె మార్తా జాయా దేవికి, కడప వాస్తవ్యుడు, మాజీ రెవెన్యూ అధికారి శ్రీదేవదానం దేవిడ్ కుమారుడు నోహసన్‌రాజ్‌కు అనంతపురంలో వివాహం జరిగింది.

* * *

రాదేపల్లి వాస్తవ్యుడు శ్రీ హెచ్. పక్కిరప్ప కుమారుడు సురేష్‌బాబుకు, బొంగలువాస్తవ్యులు శ్రీ జె. అనంద్ కుమార్తెనీలమ్మకుగుంతకల్లులో వివాహం జరిగింది.

ఏకగ్రీవ ఎన్నిక

సూర్యాపేట, జూన్ 27 :

సూర్యాపేట మండలంలోని యర్కారం గ్రామంలోని జాతీయ సూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సంఘానికి ఈ నెల 30వ తేదీన జరుగనున్న ఎన్నికలకు నామినేషన్‌లు వేసి ఈ నెల 17వ తేదీన నామినేషన్ గడువురోజున పోటీ చేసిన అభ్యర్థులందరు శ్రీ రెడ్డి చినమల్లారెడ్డికి అనుకూలంగా తమ నామినేషన్లను ఉప సంహరించుకొనగా శ్రీ రెడ్డిచినమల్లారెడ్డి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి శ్రీ మదన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు.

అధ్యక్షుడు శ్రీ చినమల్లారెడ్డిలో పాటు డైరెక్టర్లుగా రేసు వెంకటరెడ్డి, రెడ్డి మారంరెడ్డి, కుంట్లదిబ్బంరెడ్డి, కుంట్ల రామిరెడ్డి, వంగాల సోమిరెడ్డి, శివరాత్రి విజయకుమార్, దుర్వాక వెంకట రెడ్డి, గోగుసోమిరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. (కం)

ఆత్మహత్యలకు దారితీసిన అక్రమ సంబంధం

భద్రాచలం, జూన్ 27 : ఇక్కడ పోడే నరసింహారావు (35), గుంటుపల్లి దేవి(25) శనివారం రాత్రి పురుగుమందు త్రాగి కలసి ఆత్మహత్య చేసుకున్నారు.

నరసింహారావు దమ్మపేటకు చెందిన బంధువులోని రామారావు పేటకు చెందినవారని తెలుస్తోంది. కొన్ని సంవత్సరాల నుండి స్థానికంగా లారీ కాంట్రాక్టరుగా పనిచేస్తున్నారని, కొత్తగూడెంలో వ్యవసాయం కూడా చేస్తున్నారని తెలుస్తోంది.

ఇతనికి గరంలో పెళ్ళి జరిగింది. ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. నోళ్ళగట్ట గ్రామానికి చెందిన లక్ష్మీదేవితో గత కొద్ది కాలం నుండి అక్రమ సంబంధం పెట్టుకున్నారని, ఈ విషయం ఇంటి దగ్గర తన భార్యకు తెలియడంతో గత 4 రోజుల నుండి భార్యాభర్తల మధ్య తగాదాలు ఏర్పడటంతో శనివారం రాత్రి ఇద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు.

లక్ష్మీదేవికి బోగస పెళ్ళి జరిగిందని, భర్తతో కాపురం చేయడం ఇష్టం లేక నర్సింహారావుతో అక్రమ సంబంధం పెట్టుకుంది. నర్సింహారావు సి. పి. ఎం. కార్యకర్తగా చురుకుగా పనిచేసేవాడు. వారి మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎస్.ఐ. శ్రీ ఎర్. టి. దండ్రాజేశర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. (సవా)

నిన్న బ్రెజ్నెవ్ భవనం నేడు కళ్యాణమండపం

మాస్కో, జూన్ 27 :

దివంగత సోవియట్‌నేత శ్రీబ్రెజ్నెవ్ నివసించిన భవనాన్ని కళ్యాణ మండపంగా మార్చాలని అఖిల సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించినట్లు రష్యా దూరదర్శన్ ఒక కార్యక్రమంలో తెలిపింది.

1982వ సంవత్సరంలో శ్రీబ్రెజ్నెవ్ 'బాకు'అనే స్థలాన్ని సందర్శించినప్పుడు అక్కడ పొరాతతో ఒ అందమైన భవంతిని నిర్మించాడు. శ్రీ బ్రెజ్నెవ్ అధ్యక్షుడుగా కేవలం రెండురోజులే వున్నా ఆ తరువాత ఆ భవనాన్ని దేనికీ ఉపయోగించలేదు. కాస్పియన్ సముద్ర తీరంలో అందాలొలికే ఈ సుందరభవనం నిరుపయోగంగా వున్నదని తలచిన అఖిల సోవియట్ పార్టీ కేంద్ర కమిటీ దీనిని కళ్యాణమండపంగా మార్చి ప్రజలు ఉపయోగించుకోవడానికి వీలు కల్పించనున్నది.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు

ధరణిలో ధాంధంద్రుడు — ఘనదర్శన్ 35, రాజేశ్వర్, చిరంజీవి, శోభన, కోణార్క్, శ్రీరమణ, సురేష్, నవరంగ్, సత్యం, మీరా, జ్యోతి (రామచంద్రాపురం)

రాడీసెంబర్ 1 — తారకరామ, అంబిక, శ్రీకృష్ణ, శ్రీరామ, రావుగారిల్లు — కాంతి, చట్టంతో చదరంగం — వెంకటేశ్, శ్రీకనకమహాలక్ష్మీ థియేటర్స్ — సంధ్య 35, ప్యారడైస్ — సంధ్య 35, ద్వారకామాయి

ఖైదీ నంబర్ 786 — ఓడియన్, మనోహర్, సంపూర్ణ

యముడికి మొగుడు — సుదర్శన్ 70, షాలిమార్

మురళీకృష్ణుడు — శ్రీనివాస, ఘర్షణ — దేవి 70, వివాహభోజనంబు — సంధ్య 70, పృథ్వీరాజ్ — సుభాష్, శ్రీనివాస, (రామచంద్రాపురం) అభినందన — సప్తగిరి, రక్తతిలకం — కమల్, అందమైతిమ్మ — దీపక్, సిరిసిరిమువ్వ — రాజధాని, జ్వాల — శ్రీదేవి, చిన్నోడు పెద్దోడు — బాలాజి, తిరగబడ్డ తెలుగుబిడ్డ — వెంకటేశ్వర (పటాన్‌చెరు), అమరిపోరాటం — రాధిక, దొంగ — రామచంద్ర, చినబాబు — వర్షిణి, ఉప్పెన — టిగర్, అగ్నిపర్వతం — రాజ్యలక్ష్మి

హిందీ

కర్ణదాస్ — పరమేశ్వరి, అజంతా, అశోక్, రాజాడీలక్స్, సూరజ్, మీరాడీలక్స్, గోకుల్, రామాకమాండో — వెంకటరమణ, మరజ, అల్కా, రాధవేంద్ర, ఊర్మిళాకోజలాపూరంగా — రామకృష్ణ 70, తుఫాన్ — పద్మావతి, ఖద్రోంకె ఖిలాడి — హాలీస్, మిలన్, సర్వరిష్ — రామకృష్ణ 35, మేరానామ్ జోకర్ — పరమేశ్వరి, చోరీచోరీ — జమ్మూర్, ఫైరింగ్ — వెంకట్, అఫసానేదిల్‌కా — సంతోష్, సంగం — సుబాష్, జోకర్ — కాస్, అదుపుల, కయామత్ సేకయామతుతక్ — సప్న, విమల్, బుడ్‌గర్జ్ — అత, కూలీ — వెంకటాద్రి, లోటికపహాడ్‌పురమాన్ — అనురాధ, మిస్టర్ ఇండియా — అనంద్, నగీనా — శ్రీమహాల్, అబ్దుల్‌కాన్‌కలేగా — ప్రకాశ్, మీరా — పద్మ, ప్యార్‌కా సుందర్ — సంగీత, ప్యార్‌కా సుందర్ — కిర్బర్ థియేటర్ (రామచంద్రాపురం)

బాబీ — సుధా, అంధాకానూన్ — పల్లవిథియేటర్స్, భూతిమహల్ — అరాధన

మలయాళం

అయిన — లైట్‌హౌస్

ఉదయం ఆటలు

తెలుగు

ఖైదీనంబర్ 786, రామకృష్ణ 70, శ్రీ కనకమహాలక్ష్మి థియేటర్స్ ట్రూప్ — వెంకటేశ్, వివాహభోజనంబు — కాంతి, తిరగబడ్డ తెలుగు బిడ్డ — ఓడియన్, రావుగారిల్లు — సంధ్య 35, ప్రభాత్, పృథ్వీరాజ్ — దీపక్, అభినందన — షాలిమార్, కలెక్టర్ విజయ — శ్రీనివాస, రాజేశ్వర్, ప్రేమలోకం — సప్తగిరి, అంజలి, ఖైదీనంబర్ 786 — మహేశ్వరి, అన్వేషణ — దేవి70, రాడీ నెంబర్1 — సంధ్య70, కోణార్క్, శీష్‌మహల్, చట్టంలో చదరంగం — నటరాజ్, మురళీకృష్ణుడు — సుభాష్, మనోహర్, అమరావతి — వెంకటాద్రి, ఘర్షణ — తారకరామ, మీరాడీలక్స్, రక్తతిలకం — విమల్, యముడికి మొగుడు — సత్యం, సుఖ — మీరా, రేడీ నెం.1 — గోకుల్

హిందీ

ఖద్రోంకే ఖిలాడి — మంజు, కయామతుతే కయామత్ తక్ — మిలన్, పాదికి దునియా — సంతోష్, రామ్ అవతార్ — పద్మావతి, డాన్స్ డాన్స్ — వెంకటరమణ, మీరానా — సప్న, మొహబ్బతోంకే దుష్మన్ — సమ, అంబుష్ — కాస్, బోస్కీ — రాడాడీలక్స్, నగీనా — రామకృష్ణ 35, సత్య — జమ్మూర్, దిల్ తేరాదీవానా — అనంద్, లక్ష్మి — పరమేశ్వరి, హమాలాడ్ — శ్రీరమణ, శివశక్తి — శోభన, దరియాదిల్ — సూరజ్

ఇంగ్లీషు

ఎంథ్రలెసలవ్ — స్టెర్లింగ్, కాస్టవే — సంగీత్ 70

శ్రీలంకలో జె.వి.పి దాడులు : నలుగురి హతం

కొలంబో, జూన్ 27 :

శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని జాంద్రావాలా పట్టణంలో పోలీసు కానిస్టేబుళ్ళ కుటుంబానికిచెందిన నలుగురు వ్యక్తులను జనతా విముక్తి పెరుమన (జెవిపి)కుచెందిన తీవ్రవాదులు కాల్చి చంపారు.

శ్రీలంక వార్తాసంస్థ 'లంకపుచర్' ద్వారా విడుదలయిన అధికార ప్రకటనలో ఒక కానిస్టేబుల్ కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అతి దగ్గర నుండి చుట్టుముట్టి తుపాకులతో కాల్చి చంపారని పేర్కొన్నారు. ఈ దాడి జరిగిన సమయంలో ఆ కానిస్టేబుల్ ఇంట్లో లేడు.

మరో సంఘటనలో పైన జరిగిన దాడికి 10కిలోమీటర్ల దూరంలోవున్న మరో కానిస్టేబుల్ ఇంటిపై తీవ్రవాదులు దాడిచేసి విచ్చలవిడిగా జరిపిన కాల్పులలో కానిస్టేబుల్ భార్య, 82 ఏళ్ళ తండ్రి చనిపోయారు. ఈ దాడిలో గాయపడిన కానిస్టేబుల్ పరిస్థితి ఆందోళనకరంగావున్నట్లు తెలిసింది.

గతంలో జాంద్రావాలా కోట్టనుండి తప్పించుకోవాలని ప్రయత్నించిన తీవ్రవాదులను పైన పేర్కొన్న ఇద్దరు కానిస్టేబుల్స్ కాల్చివేసినందుకు ప్రతిచర్యగా ఈ దాడులు జరిగాయని పోలీసులు అనుమానిస్తున్నారు.

వ్యభిచార గృహాల్ని తొలగించాలి

హుస్నాబాద్, జూన్ 27 :

సుందిల్ల కేంద్రమయిన హుస్నాబాద్ పట్టణ నడిబొడ్డున వ్యభిచార గృహాలు సామాన్య జనజీవనానికి అడ్డంకంగా తయారయ్యాయని మండల కాంగ్రెస్(ఐ) కమిటీ కార్యదర్శి శ్రీ వి. రత్నాకర్ తెలిపారు. గుంటూరు, రామచంద్రాపురం, విజయవాడ, చింతలూరి సీమ వంటి నగరాల నుండి అమ్మాయిలను బలవంతంగా తీసుకువచ్చి ఈ వ్యభిచార గృహాలలో వారిచేత వ్యభిచారం చేయిస్తున్నారని, నీటిని వెంటనే రొంగించాలని అయన ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు నామమాత్రంగా కొంతమందిని అరెస్టు చేసినప్పటికీ స్థానిక రాజకీయ చేతులు అండదండలతో ఈ వ్యాపారం జరుగుతోందని అయన ఆరోపించారు.

తెలంగాణా రైతు సేవాసమితి ఆందోళన

కరీంనగర్, జూన్ 27 :

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద రైతులు ఇప్పటికే పరిసాగుకు కావల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని, పెట్టుబడులు పెట్టి నీటికొరకు ఎదురుచూస్తున్నారని, ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకు నిర్ణయించిన తరి భూములను మెట్టసాగు క్రింద మార్చటానికి అదేశాలు జారీచేయడం వల్ల తెలంగాణా రైతుసేవా సమితి అధ్యక్షుడు శ్రీవి. జగపతిరావు ఆందోళన వ్యక్తం చేశారు. నాట్లు వేయడానికి కావలసినపనులన్నీ ఇదివరకే జరిగినవని ఇప్పుడు ప్రభుత్వం తమ అదేశాలను ఉపసంహరించుకోనట్లయితే తీవ్ర పరిణామాలు ఉండగలవని అయన హెచ్చరించారు.

నీటి సరఫరా నిలిపివేయడంవలన రైతాంగం ఎన్నో బాధలు పడవల్సి వస్తుందని, దీని మూలంగా ఉద్రిక్త పరిస్థితివర్పడి రైతులు తమ న్యాయపరమైన హక్కునను కోల్పోకుండానికి శాంతియుత పోరాటం చేయవలసి వస్తుందని అయన తెలిపారు. దాదాపు 20 సంవత్సరాల క్రితమే జరిగిన లోకాయుక్త జేషన్ ప్రకారం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరును ఒకవంతు తరి, రెండువంతులు బుషి సాగుచేయాలని ప్రభుత్వం అదేశాలు జారీచేసిన విషయాన్ని అయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాలలో 1988 వరకు 6,66, 708ఎకరాల భూమికి ప్రాజెక్టు నీరు ఇవ్వబడుతున్నదని, దీనిలో 2,23, 439 ఎకరాలు తరి 4,43,269 ఎకరాలు బుషి సాగు చేయాలని రెవెన్యూ అధికారులనిర్ణయం ప్రకారం ప్రభుత్వం గెజిట్‌లో ప్రచురించిందని శ్రీ జగపతిరావు తెలిపారు. ఈ నిర్ణయం ప్రకారమే గత పదిహేను సంవత్సరాల నుండి నీరు వదిలిన భూములలో ఎక్కువభాగం తరి సాగుదారు జరుగుతున్నదని అయన తెలిపారు.

తరి సాగుదారు చేయటానికి రైతులు పెద్ద మొత్తాలలో పెట్టుబడులు పెట్టడం జరిగిందని, తమ స్వంత పెట్టుబడులతో పాటు ప్రభుత్వం నుండి, ఇతర బ్యాంకింగ్ సంస్థలనుండి పెద్దమొత్తాలలో అప్పు సేకరించి భూములను కౌలుకు పెట్టి అప్పులతో పరమతమవుతూ ఇప్పుడిప్పుడే ఉపయోగానికి వస్తున్న భూములపై ఆశలు పెట్టుకున్న రైతులకు ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం తీరని వ్యధ కలిగిస్తున్నదని శ్రీ జగపతిరావు అన్నారు. తరతరాలుగా అనావృష్టికి కడువుకాటాలకు గురవుతున్న తెలంగాణా పేదప్రజల అవసరాలను ప్రభుత్వం గుర్తిక్రపంపోవడం బాధ కరమనీ వైద్యం, విద్య, విద్యుచ్ఛక్తి, నీటిపారుదల మొదగు అన్ని అభివృద్ధి విషయాలలో ప్రభుత్వ పక్షపాతధోరణివలన తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కుంటుపడుచున్నదని అయన అన్నారు.

ప్రభుత్వం ఈ ఉద్దేశ్యము అమలు చేసే ప్రయత్నం విరమించవట్లయితే రైతులు తమ సమస్యల పరిష్కారానికి కావలసిన విధంగా న్యాయస్థానాల ద్వారా పోరాటం సాగిస్తారని అయన వివరించారు.

OIL & NATURAL GAS COMMISSION

కృష్ణా-గోదావరి ప్రాజెక్టు, రాజమండ్రి

No. CE/40/Advt/87-88. dt. 22-6-88

టెండరు ప్రకటన

ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రిజిస్టర్డు/అనుభవం గల కంట్రాక్టర్ల నుండి పి. డబ్ల్యు. డి. "8" ఫారములో సీల్డు బిడ్డు రేటు టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు	కాంట్రాక్టు విలువ	టెండరు జారీ తేదీ	టెండరు స్వీకరించు చివరి తేది	టెండరు తెరచు తేది
	ఎ) అంచనా విలువ బి) ధరావతుసొమ్ము సి) సెక్యూరిటీడిపాజిట్ డి) టెండరు ఫీజు	పరిమితి లేదు	సా. 4 గం. వరకు	అదుపు తేది సా.3గం. వరకు	తేది సా.3-30 గం.కు
1	2	3	4	5	6
1.	రాజోలు-ఎస్ డ్రిల్ సైటు వద్ద రోవరి పైపు దృఢపడ్డుట ఎ) రు 353420/- బి) రు 8836/- సి) రు 25171/- డి) రు 50/-	2 మాసములు	1-7-88 నుండి 15-7-88 వరకు	18-7-88	18-7-88
2.	పశ్చిమగోదావరిజిల్లా రాజోలు-ఎస్ డ్రిల్ సైటుకు వెళ్ళే అప్రోచ్‌రోడు మరియు డ్రిల్ సైటుకు బ్లాక్ కాటన్ స్టోరింగ్ మరియు లిటరేట్‌టోన్ రిటిట్‌షెంటు ఏర్పడుటకు ఎ) రు 175236/- బి) రు 4381/- సి) రు 15643/- డి) రు 50/-	1½ మాసములు	1-7-88 నుండి 15-7-88 వరకు	18-7-88	18-7-88
3.	కృష్ణా జిల్లా, కైకలూరు-సి డ్రిల్ సైటుకు మట్టి రోరి నింపుట మరియు అప్రోచ్ రోడ్డు నిర్మాణము ఎ) రు 657370/- బి) రు 13350/- సి) రు 40870/- డి) రు 100/-	3 మాసములు	8-7-88 నుండి 23-7-88 వరకు	27-7-88	27-7-88

టెండరు డాక్యుమెంట్లు, కంట్రాక్టునిబంధనలను సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్) ఓ.ఎన్.జి.సి. రాజమండ్రి-533 103 వారి ఆఫీసు నుండి పై తెలిపిన టెండరు ఫీజును పైనాన్స్ అండ్ ఎకౌంట్స్ ఆఫీసర్, ఓ.ఎన్.జి.సి., రాజమండ్రివారి పేర్న ప్రతి పనికి క్రాస్ చేసిన ఇండియన్ పోస్టలు ఆర్డరు లేదా జాతీయ బ్యాంకుపై క్రాస్ చేసిన డిమాండు డ్రాఫ్టు ద్వారా జమచేసి పొందవచ్చును.

ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు రిజర్వు చేసుకోబడినది. అర్హత గల కంట్రాక్టర్లు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్, జాతీయ బ్యాంకు నుండి సాల్వెన్సీ సర్టిఫికేట్‌లను మరియు అనుభవం సర్టిఫికేట్‌ను టెండరు పేపర్ల కొరకు పంపే దరఖాస్తులో జతపర్చాలి. పోస్టులో టెండరు పేపర్లు పంపబడవు.

OTS 1055/dt.23.6.88

No. CE/41/Advt/87-88 dt. 25-6-88

టెండరు ప్రకటన

ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రిజిస్టర్డు/అనుభవంగల కంట్రాక్టర్ల నుండి పి. డబ్ల్యు. డి. "8" ఫారములో సీల్డు బిడ్డు రేటు టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు	కాంట్రాక్టు విలువ	టెండరు జారీ తేదీ	టెండరు స్వీకరించు చివరి తేది	టెండరు తెరచు తేది
	ఎ) అంచనా విలువ బి) ధరావతుసొమ్ము సి) సెక్యూరిటీడిపాజిట్ డి) టెండరు ఫీజు	పరిమితి లేదు	సా. 4గం. వరకు	అదుపు తేది సా.3గం. వరకు	తేది సా.3-30 గం.కు
1	2	3	4	5	6
1)	వసర్లపూడి-1 డ్రిల్ సైటు మరియు డివిసివిలోకంటె ఏర్పాటుచేసి, బిగించుట మరియు ఇతర సివిల్ పనులు. ఎ) రూ. 139597/- బి) రూ. 3340/- సి) రూ. 12520/- డి) రూ. 50/-	2 నెలలు	30-6-88 నుండి 8-7-88 వరకు	12-7-88	12-7-88

టెండరు డాక్యుమెంట్లు, కంట్రాక్టునిబంధనలను సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్) ఓ.ఎన్.జి.సి. రాజమండ్రి - 533103 వారి ఆఫీసు నుండి పై తెలిపిన టెండరు ఫీజును పైనాన్స్ అండ్ ఎకౌంట్స్ ఆఫీసర్, ఓ. ఎన్. జి. సి., రాజమండ్రివారి పేర్న ప్రతిపనికి క్రాస్ చేసిన ఇండియన్ పోస్టలు ఆర్డరు లేదా జాతీయ బ్యాంకుపై క్రాస్ చేసిన డిమాండు డ్రాఫ్టు ద్వారా జమచేసి పొందవచ్చును.

ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు రిజర్వు చేసుకోబడినది. అర్హత గల కంట్రాక్టర్లు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్, జాతీయ బ్యాంకు నుండి సాల్వెన్సీ సర్టిఫికేట్‌లను మరియు అనుభవం సర్టిఫికేట్‌ను టెండరు పేపర్ల కొరకు పంపే దరఖాస్తులో జతపర్చాలి. పోస్టులో టెండరు పేపర్లు పంపబడవు.

OTS 1071/dt. 25-6-88

హోమో సెక్సుయల్ టీచరు అరెస్ట్

నంద్యాల, జూన్ 27 :

కర్నూలు జిల్లా నంద్యాలలోని సంతమార్కెట్టుకు సమీపంలోని లీడర్స్ మోడల్ రెసిడెన్షియల్ స్కూలు (పుల్లాజీరావు స్కూలు)లో టీచర్‌గా పనిచేస్తున్న రషీద్ (25) అనే పట్టభద్ర ఉపాధ్యాయుడు తనే చదువు చెప్పే 6 నుంచి 8 సంవత్సరాల పసి పిల్లలపై రాత్రిళ్ళు రోజూ ఒకరిని వంతున స్వలింగ సంపర్కం చేసి (హోమియోసెక్సుయల్) చేసినట్టు తెలిసింది. వారు తరచుకు రొంగని వారిని పెట్టులో దాచి దాడిచేశాడు. దాదాపు రెండేళ్ళ నుండి ఇదే పనిచేస్తూ ఉన్నాడు. రెసిడెన్షియల్ స్కూలు కనుక విద్యార్థులు అక్కడే పనుకొనే వారు ఉపాధ్యాయుడు శ్రీ రషీద్ వారి పని పట్టేవాడు. పాఠశాల యజమాని శ్రీ పుల్లాజీరావు, శ్రీమతి పుల్లాజీరావులకు లిఖిత పూర్వకంగా నోటిమాటగా పిల్లలు ఫిర్యాదు చేశారు. పెట్టులో కొట్టడం దురాగతానికి పాల్పడటం లాంటివి చెప్పి తమ తల్లిదండ్రులకు పిల్లలు కొందరు ఉత్తరాలు రాశారు.

విద్యార్థులు ఇటీవల వేసవిలో తమ తమ ఊళ్ళకు వెళ్ళారు. స్కూళ్ళు తెరుస్తున్నారు. వెళ్ళకుని- ఈ నెల మొదటివారంనుండే పిల్లల తలిదండ్రులు పిల్లలను తొందరపెట్టగా తాము పనే మిరా ఆసాతళాలకు వెళ్లమనీ అక్కడ రషీదు అనే ఉపాధ్యాయుడు పెట్టులో కొట్టి తమను గాయపడుస్తున్నాడనీ తమ పట్ల అసభ్యంగా పశువులా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. వెంటనే కర్నూలు, చుట్టుపట్ల ప్రాంతాలకు చెందిన ఈ బాధిత విద్యార్థుల తలిదండ్రులు తమ పిల్లలను తీసుకొని నంద్యాలకు వచ్చి లీడర్స్ మోడల్ రెసిడెన్షియల్ స్కూలు యజమాని శ్రీ పుల్లాజీరావును కల్సుకొని పిల్లలు చెప్పినవివరాలన్ని తెల్పగా ఆయన సమ్మక పోలీ జవాబిచ్చి పంపివేశాడు. ఈరోగా కర్నూలుకు చెందిన విద్యార్థుల తండ్రులు కొందరు స్థానిక ఒకటవటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఈనెల 14వతేదీన ఫిర్యాదుచేశారు. కేసు రిజిష్టరు చేసుకొని శ్రీ యస్.ఐ. శ్రీచంద్రశేఖర్ దాదాపు 8 మంది విద్యార్థులకు మెడికల్ చకప్‌నకు పంపి రిపోర్టులు తెప్పించారు. రషీద్ కోసం పోలీసులు తీవ్రంగా గాలించితనెం 16వ తేదీన అత్మకూరు బస్టాండ్‌లో ఉపాధ్యాయుడు రషీద్‌ను అరెస్టుచేసి ఈ నెలాఖరు వరకు రిమాండుకు పంపాడు. (కం)

బహిరంగ వేలము

కౌంటరిమిలి గడిచినప్పటికి విడిపించని వస్తువులు-

1) ఉమాపరమేశ్వర పాన్ ప్రోడక్ట్సు, వివియల్‌నెం.172డు, 8-1/3బజాజ్‌వీధి తిరుపతివారి లాబాకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 2-2-85 నుండి తేదీ22-9-86వ వరకు గల 14 వస్తువులు నేటాపేటలాగసరో వివరించిన ప్రకారం 29-6-88 తేదీని కాకుండా 11-7-88 తేదీ పుదయం 10 గంటల నుండి 8-1/3 బజారు వీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

2) ప్రకాంతి పాన్ ప్రోడక్ట్సు వివియల్ నెం91డు, 95 ప్రకారంరోస్టు, తిరుపతి వారి లాబాకు కాలపరిమితిగడిచినప్పటికి విడిపించని 5-6-86నుండి 10-5-87 వరకుగల వస్తువులు 9-7-88వ పుదయం 10గంటలనుండి 95 ప్రకారం రోస్టు, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

3) జె.పి.స్టాన్లి టెయిన్, పాన్ ప్రోడక్ట్స్ వివియల్‌నెం161డు, 8/164బజారువీధి తిరుపతివారి లాబాకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని17-10-86నుండి 9-5-87 వరకుగల వస్తువులు నేటి నేటలాగసరోవివరించిన ప్రకారం13-6-88న కాకుండా 12-7-88పుదయం10గం.ల నుండి 8/164 బజారువీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

4) శ్రీ వినాయక పాన్ ప్రోడక్ట్సు, వివియల్‌నెం67డు, 29ఎ, పెద్దకాపువీధి తిరుపతివారి లాబాకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 9-1-85 నుండి 17-7-85వ వరకు గల వస్తువులు 14-7-88వ పుదయం 10గంటలనుండి 29-ఎ పెద్దకాపు వీధి, తిరుపతిలో బహిరంగ వేలము జరుపబడును.

5) షా దాదులాల్ శివరాజ్, పాన్ ప్రోడక్ట్సు. వి ది యల్ నెం 7/79డు మెయిన్‌రోడ్డు, ద్రాడీపేట, గుంటూరు వారి లాబాకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 21-11-84 నుండి 22-10-85 వరకు గల 13 వస్తువులు 16-7-88 పుదయం 10గంటలనుండి మెయిన్‌రోడ్డు, ద్రాడీపేట, గుంటూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

6) రాజేంద్ర పైనాన్షియల్స్ వివియల్ నెం 11/84డు, 3వ లైను ద్రాడీపేట, గుంటూరు వారి లాబాకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 30-4-84నుండి 8-11-85వ వరకు గల వస్తువులు 16. తేది 16-7-88 మధ్యాహ్నం 2 గంటలకు 3వ లైను ద్రాడీపేటలో బహిరంగముగా వేలము జరుపబడును.

7) ఆలోక్ అండ్‌కో.పాన్ ప్రోడక్ట్స్ వివియల్‌నెం18డు, 5/19 ముత్యాలమ్మ గుడివీధి, శ్రీకాళహస్తివారి లాబాకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 23-8-84నుండి31-12-86వ వరకు గల వస్తువులు 25-7-88 పుదయం10గం. నుండి 5/19 ముత్యాలమ్మగుడి వీధి, శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

8) మెస్సర్స్ జనవర్‌లాల్‌దయాచంద్ గోధా, వివియల్ నెం 36డు, నెం.4డు, బజారువీధి, తిరుపతివారి లాబాకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 5.10.85నుండి 29-4-87వ వరకు గల వస్తువులు 25-5-88వ పుదయం 10గంటలనుండి నెం. 4డు, బజారువీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

9) డి. చిరంజి లాల్ జైన్, పాన్ ప్రోడక్ట్సు, వివియల్ నెం 154డు 4 బజారువీధి, తిరుపతి వారి లాబాకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 12-7-86నుండి29-4-87వరకు గల వస్తువులు26-8-88వ పుదయం10గంటల నుండి నెం.4డు బజారువీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

10) శ్రీ లక్ష్మి పాన్ ప్రోడక్ట్సు, వివియల్ నెం11/85డు. 10/559డు. సంతపేట, నెల్లూరువారి లాబాకు కాలపరిమితిగడిచినప్పటికి విడిపించని 7-1-85 నుండి 24-9-86 వరకు గల వస్తువులు 24-7-88 పుదయం 10గంటలనుండి 10/559 సంతపేట, నెల్లూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

11) గోకుల్‌చంద్ మాణిక్‌చంద్ పైన్ పాన్ ప్రోడక్ట్సు వివియల్ నెం 135డు, 1-72-2 పోస్టాఫీసువీధి. రేణిగుంటవారి లాబాకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని1-11-86నుండి22-1-87 వరకుగల వస్తువులు 27-7-88పుదయం 10గంటలనుండి 1-72-2 పోస్టాఫీసు వీధి, రేణిగుంటలో బహిరంగముగా వేలము జరుపబడును.

12) కె.ఆర్. నారాయణమూర్తి,పాన్ ప్రోడక్ట్, వివియల్ నెం 10/81-82 బజారువీధి, చిత్తూరువారిలాబాకు కాలపరిమితి గడిచినప్పటికివిడిపించని3-1-85 నుండి 25-6-86వ వరకుగల వస్తువులు 31-7-88 పుదయం 10గంటలనుండి బజారువీధి, చిత్తూరులో పై అంగడిలో బహిరంగముగా వేలము జరుపబడును.

కె. వి. రామకృష్ణారావు,
ప్రభుత్వము నియమించిన వేలంపాటదారు.
11/268 సంతపేట,నెల్లూరు.

ప్లాట్లు కొనేవారికి హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 27 :

జూబిలీహిల్స్ కోఆపరేటివ్‌హౌసింగ్ సొసైటీ వారి లేఅవుట్‌కు అమ్మకొని దుర్గం చెరువు వద్ద ప్రభుత్వభూమిని కొందరు భూ ఆక్రమణ దారులు పట్టాభూమిగా చూపుతూ, ప్లాట్లు చేసిఅమ్ముటకు సిద్ధపడుచున్నారని గోల్కొండ మండలాధికారి తెలియ జేశారు. పైన పేర్కొన్న స్థలంలో ఎవరైన ప్లాట్లు కొనే ముందు విజయనగర్ కాలనీలోని గోల్కొండ మండల కార్యాలయంలో రెవిన్యూ రికార్డులను పరిశీలించుకొని కొనవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

తీసుకొన్న రుణాలను సక్రమంగా తిరిగిచెల్లించాలి

నల్లగొండ, జూన్ 27 :

లబ్ధిదారులు తమకు ప్రభుత్వంచే మంజూరు చేసిన పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని అవకతవకలు చేసుకుంటే జైలుపాలవుతారని నల్లగొండ జిల్లాకలెక్టర్ శ్రీ పి. దయాకరి నల్లగొండకు సమీపంలోని అర్జాలబావి గ్రామంలో 13లక్షల వ్యయంతో నిర్మించిన కోళ్ళపెంపక సముదాయమును ప్రారంభిస్తూ వెల్లడించారు. లబ్ధిదారులు కోళ్ళపెట్టిన గుడ్లను, కోళ్ళను తామే తినుకుంటూ కూర్చుంటే అప్పుతీరదు. వాటిని మార్కెట్‌లో అమ్మి బ్యాంకు ఋణంతీరుస్తూ లాభపడాలనికోరారు.

గతంలో తాను పేరేజిల్లాలో పనిచేస్తున్నప్పుడు ముగ్గురు లబ్ధిదారులు కోడిగుడ్లు కోళ్ళ పెంపకంలో అవకతవకలుచేసి కేసుపెట్టిజైలుకు పంపినఉదంతాన్ని ఆయన ఉద్వాటించారు. లబ్ధిదారులకు సక్రమ మార్గాలు చెపుతూ అధికారులు కూడా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. దాదా పరపరా మండల పరపరా సక్రమంగా అధికారులు చూడాలని కోరారు.

జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు : శ్రీ బొందుగుల నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. నల్లగొండ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ బొరా సుధాకర్, రాష్ట్ర సహకార షెడ్యూల్ కులాల ఆర్థిక సంస్థ డైరెక్టర్ శ్రీ కర్తులసంజీవరావురాష్ట్రనిర్వహిస్తుంపంపు అధ్యక్షులు శ్రీ కె. పూర్ణచందర్‌రావు. జిల్లా పౌర సంబంధాలాధికారి శ్రీ కె. కుమార్. గ్రామ సర్పంచ్ శ్రీ కె. సోమిరెడ్డి సముదాయములో విద్యుదీపాలను ప్రారంభించారు. నల్లగొండ షెడ్యూల్ కులాల సంస్థ సంచాలకులు శ్రీ కమలానంద్ స్వాగతం చెప్పగా కోళ్ళ పరిశ్రమ పథకాన్ని సంచాలకులు డాక్టర్ నర్సింహ్మారెడ్డి వివరించి సమర్పణ చేశారు. (వి)

కార్మిక చట్టం సవరణలు నేతల అరికాళ్ల మంటలు

న్యూఢిల్లీ, జూన్ 27 :

కార్మిక చట్టాలలో ప్రభుత్వం తలపెట్టిన మార్పులు కార్మిక నాయకులకు అరికాళ్ల కింద మంటలు పెడుతున్నాయి. ఈ మార్పులు వారి అస్తిత్వాన్నే దెబ్బతీసేవిగా వుండటంతో వీటికి విరసన తెలుపుతున్నారు.

ఈ మార్పులలో ప్రధానమైనది చట్టబద్ధమైన సమ్మెలకు, లాకౌట్లకు బాధ్యులైన వారికి కఠినశిక్షలు ప్రవేశపెట్టడం. కారాగారవాసం. కార్మిక సంఘాల గుర్తింపు రద్దు యీ శిక్షలలో భాగాలు. ఒక సమ్మెకు పిలుపు యివ్వాలంటే యాజమాన్యం నెలకొల్పిన కార్మిక సంప్రదింపుల మండలి మొత్తం సభ్యులలో నాలుగింట మూడు వంతుల మంది మద్దతు వుండాలి.

కార్మిక సంఘాలు గుర్తింపుకోసం దరఖాస్తు చేయాలంటే 10మంది కన్నా ఎక్కువమంది కార్మికులున్న సంస్థలో వారిలో 10శాతం కార్మికులు వుండాలి దీనిలో ప్రస్తుతం ఏడుగురు సభ్యులు కలిసి ఒక సంఘాన్ని సమోదు చేసుకోవచ్చు. దీనివల్ల అనేక చిన్న చిన్న సంఘాలు ఏర్పడతాయి. ఈ ధోరణిని అరికట్టటానికి యీమార్పును ఉద్దేశించాడు.

అలాగే యీ కార్మిక సంఘం సభ్యులు తమ జీతాలలో నుండి సభ్యత్వ రుసుమును మినహాయించే అధికారం ఒక ప్రభుత్వ అధికారి ఎదుట యాజమాన్యానికి యివ్వాలి. అందువల్ల ఎప్పటికప్పుడు కార్మిక సంఘ సభ్యత్వం ఎంతవుందో తెలుస్తూ వుంటుంది. ఈ రుసుమును కార్మిక సంఘాలకు సరిగా చెల్లించకపోతే యాజమాన్యానికి శిక్ష విధిస్తారు.

ప్రస్తుతం కార్మికసంఘ కార్యవర్గాలలో సగంమంది బయటివారే వుంటున్నారు. కార్మిక చట్టంలో మార్పుద్వారా యీ సంఖ్యను రెండుకి పరిమితం చేస్తాడు, మంత్రులుగానీ, పారిశ్రామిక సంబంధాల చట్టం కింద శిక్షవిధింపబడిన వారు కానీ యీ సంఘాలలో వుండరాదు.

ఏ కార్మికుడినైనా తొలగించినా, ఉద్యోగ నిబంధనలను మార్చినా అతడు నేరుగా కార్మిక న్యాయస్థానానికి పోవచ్చు. జీతాలు, పింఛను, సీనియారిటీ, ప్రమోషన్, శలవు నిబంధనలు వాటిలో వచ్చే వివాదాలన్నిటినీ పారిశ్రామిక వివాదాలుగానే పరిగణిస్తోంది.

పనిలో జాప్యానికి, పని నిలిచిపోవటానికి కారణమైన సంఘానికి కార్మిక న్యాయస్థానం గుర్తింపు రద్దుచేయవచ్చు. ఆ సమయంలో కార్మికులకు చెల్లించవలసిన వేతనాలను యీ న్యాయస్థానం నిర్ధారిస్తుంది.

ఈ ప్రతిపాదనవల్ల యింతకాలమూ కార్మిక సంఘాల పెత్తనం చెలాయిస్తున్న బయటివారి అస్తిత్వానికి తీవ్రంగా దెబ్బతగులుతుంది. అందుకే యీ బిల్లుకు నిరసనగా మోర్చాలు, సమ్మెలు, దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించటానికి కార్మిక నాయకులు సిద్ధమవుతున్నారు. "కార్మిక సంఘాలు, పారిశ్రామిక వివాదాలు (సవరణ) బిల్లు"గా పేర్కొన్న యీ బిల్లువల్ల పుట్టగొడుగుల్లా మొలిచే కార్మిక సంఘాలు రద్దవుతాయి. కార్మికులలో నుండే నాయకత్వం రూపొందుతుంది. పారిశ్రామిక రంగంలో చీటికి మాటికి సమ్మెలు, లాకౌట్లు పరిస్థితిని అరికట్టవచ్చు.

అయితే యీ బిల్లులో లోపాలు కూడా లేకపోలేదు. కార్మిక సంఘానికి గుర్తింపు కావాలంటే మొత్తం కార్మికులలో 10 శాతం మద్దతువుండాలనే సూత్రం అవరణలో కష్టసాధ్యమవుతుంది.

స్టీల్ అథారిటీ అఫ్ ఇండియా వంటి సంస్థలో ఒక భాగమైన బొకారో ఉక్కు కర్మాగారంలోనే 65 సంఘాలున్నాయి. మొత్త కార్మికులు 50 వేలకు పైగా వుంటారు. ఒక సంఘానికి గుర్తింపు కావాలంటే 5000 మంది సభ్యులు వుండాలి. ఇది కష్టసాధ్యమని కార్మికుల భావన. పశ్చిమబెంగాల్ విద్యుత్‌బోర్డులో 44వేలమంది కార్మికులున్నారని, రాష్ట్ర వ్యాప్తంగావున్న వీరిలో 4400 మంది సంతకాలు సేకరించటం ఆచరణసాధ్యం కాదని సిపిఐ పార్లమెంటు సభ్యుడు శ్రీ గుడదాస్ గుప్తా అన్నారు.

ఇక బయటివారి నాయకత్వం కూడదంటే ఎంతోమంది రాజకీయ నాయకులు సంప్రదాయ చేతిలోనుండి యీ సంఘాలు జారిపోతాయి. అఖిలభారతరేవులు, దాక్ కార్మికుల సమాఖ్యలో బయటివారు ముగ్గురు కార్యదర్శులుగా, ముగ్గురు సహాయ కార్యదర్శులుగా, ఒకరు కోశాధికారిగా వున్నారు. పశ్చిమబెంగాల్ రవాణామంత్రి శ్రీ క్యాసల్ చక్రవర్తి చేతిలో 10 పెద్దకార్మిక సంఘాలున్నాయి. కార్మిక మంత్రి శ్రీ మటక్, ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసులకు ఐ. ఎన్. టి. యు. సి.తో సంబంధాలున్నాయి. ఇవన్నీ 'బంద్'అయిపోతాయి.

చట్ట విరుద్ధమైన సమ్మెలకు తీవ్ర శిక్షలు విధించటం ఉద్దేశం సమ్మెలను నిషేధించటమేనని కార్మిక నాయకులు, ఎం.పి. శ్రీ దత్తాసామంత్ ఆరోపిస్తున్నారు. "బ్రిటిష్‌వారే సమ్మెలను నిషేధించాలని కోలేదు. స్వతంత్ర భారత దేశంలో శ్రీరాజీవ్ ఆపనిచేస్తున్నాడు" అని ఆయన విమర్శించారు.

కార్మిక సంఘాలసభ్యత్వరుసుమును యాజమాన్యమే జీతాల నుండి మినహాయించే విషయంలో కూడా అభ్యంతరాలు తలెత్తుతున్నాయి. దీనివల్ల ఒక సంఘంలో చేరవలసిందిగా యాజమాన్యం కార్మికులను ఒత్తిడి చేయవచ్చునని, కార్మికులు ఏ సంఘంలో వున్నారో బహిరంగంగా తెలుస్తుంది కనుక యితర సంఘాల "గూండాలు" వారిపై దాడులు చేయవచ్చునని యీ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నవారు విమర్శిస్తున్నారు.

కార్మికులు తమ యిబ్బందులను నేరుగా కార్మిక న్యాయస్థానానికి విన్నవించటంవల్ల యింత కాలమూ వాటిని అధారంగా చేసుకొని యాజమాన్యంలో బేరాలాడే సంఘాలకు వాటి నాయకులకు అ అవకాశం పోతుంది.

ఇలాటి బిల్లునే 1978లో జనతా ప్రభుత్వం రూపొందించి కార్మిక రంగం నుండి ఎదురైన తీవ్రవ్యతిరేకత కారణంగా మూల పడేసింది. 1986లో కార్మికస్థాయీ సంఘం యాజమాన్యం కార్మికులు ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన త్రైపాక్షిక సంఘం కార్మిక చట్టాలలో సంస్కరణలు రావాలని సిఫార్సు చేశాయి.

ప్రస్తుతం తలపెట్టిన బిల్లులో వ్యతిరేకించవలసినదేమీలేదని ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ రామానుజం అన్నాడు. దీనికి వస్తున్న అభ్యంతరాలన్నీ రాజకీయపరమైనవేనని ఆయన విమర్శించాడు. బిల్లులో వున్న లోపాలను యాజమాన్యం, కార్మికులతో సంప్రదించటం ద్వారా తొలగించవచ్చునని ఎంప్లాయిర్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్యక్షుడు శ్రీ కేశబ్ మహేంద్ర అన్నాడు.

ఈ బిల్లును ప్రవేశ పెడకారా లేకపోయినా సాధారణ ఎన్నికలదృష్ట్యా 1978లో వలెనే మూల పెడకారా అన్నది వేచిచూడాల్సిందే.

ప్రజల్ని మోసగిస్తున్న వకీల్ ఫైనాన్స్ కార్పొరేషన్

హుస్నాబాద్, జూన్ 27 :

వరంగల్ పట్టణంలో శ్రీసాయి బాబా దర్శపల్లి ఫైనాన్స్ కార్పొరేషన్ అనే సంస్థ ఒకటి తక్కువవడ్డీకి అప్పులిస్తామని చెప్పి ప్రజల్ని మోసగిస్తున్నదని ఈ కార్పొరేషన్ హుస్నాబాదు శాఖ మేనేజరు శ్రీ పి. శ్రీరాములు ఒక పత్రికాప్రకటనలో ఆరోపించారు.

ఈ కార్పొరేషన్‌కు కేంద్రమంత్రి శ్రీ జనార్దన్ పూజారి అండదండలున్నాయని చెబుతూ తక్కువ వడ్డీతోడబ్బులు పొందుదామని వచ్చే రైతులను, నిరుద్యోగులను మిగతా అమాయకప్రజల్ని మోసం చేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ సంఘటనపై విచారణ జరిపిన ప్రభుత్వాధికారులు, కార్పొరేషన్ ప్రొప్రయిటర్‌లు అయిన శ్రీ అల్లాడి రాజేశ్వర్‌రావు, అల్లాడి జగదీశ్వర్‌రావు, అల్లాడి శివకుమార్‌లను కక్షించి 2నెలలు కారాగారశిక్ష విధించినా వాళ్ళు బెయిల్‌పై విడుదలై తిరిగి ఆ వ్యాపారాన్ని కొనసాగిస్తూ ప్రజల్ని మోసగిస్తున్నారని శ్రీ శ్రీరాములు ఆరోపించారు.

ఇంజనీరింగ్ కాలేజీల భవిష్యత్ అటో ఇటో

న్యూఢిల్లీ, జూన్ 27 :

గడచిన 20ఏళ్ళ కాలంలో దేశవ్యాప్తంగా ముక్కగొడుగుల్లా పుట్టుకు వచ్చిన దాదాపు 142 గుర్తింపు పొందని ఇంజనీరింగ్ కళాశాలల భవిష్యత్తు రెండునెలల్లో తేలిపోతుంది. ఈ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో చాలామటుకు 1980తర్వాత వెలిసినవే ఈ కళాశాలల్లో దాదాపు లక్ష మందివిద్యార్థులు ఇంజనీరింగ్‌చదువుతుండగా, వారి తల్లిదండ్రులు తమ పిల్లలకు పాతికవేల నుంచి లక్షరూపాయల దాకా డబ్బు కుమ్మరించి సీట్లు కొనుక్కున్నారు. విద్యా ప్రమాణాలు దిగనాసిల్లిన ఈ ఇంజనీరింగ్ కాలేజీలు, పాలిటెక్నిక్‌లు వంటివి తగిన వసతులు లేకుండా సైకిల్‌షెడ్లు, కాడి గ్యారేజీల వంటి ప్రదేశాల్లో కూడా నిర్వహిస్తుండడం వల్ల అఖిలభారత సాంకేతిక విద్యా మండలి ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం మానవవనరుల శాఖగా స్థాయి పెరిగిన కేంద్ర విద్యా శాఖ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల పెరుగుదలకు కళ్లెం వేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నో సర్క్యులర్‌లు పంపినప్పటికి ప్రయోజనం లేకుండా ఉంది.

సాంకేతిక విద్యా మండలి మొదట్లో పరహాసంగా ఏర్పడింది గనుక రాష్ట్రాలను హెచ్చరించడం మినహా దీనికి చట్టబద్ధమైన అధికారాలు లేవు. అయితే ఈవేదాది మేలో దీని హోదా మారిపోయి చట్టబద్ధమైన అధికారాలు సంక్రమించాయి. ప్రస్తుతం దీని ప్రథమ కర్తవ్యం ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల భవిష్యత్తు నిర్ణయించడం. అయితే ఈ ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల జీవితాలతో ముడిపడ్డ సమస్య గనుక ఇది అతి సున్నితమైన వ్యవహారం. నానిరకం విద్యా ప్రమాణాలతో నడుస్తున్న ఈ ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలను మూయించడంలో సాంకేతిక విద్యా మండలి విజయం సాధిస్తుందా అన్నది ప్రశ్న. ఎందుకంటే వీటిలో చదువుతున్న విద్యార్థులు సంపన్న కుటుంబీకులు గనుక తమ పదవితో ఈ కళాశాల మూతను అడ్డుకునే సామర్థ్యం వారికి ఉంటుంది. కాకపోతే ఈ కళాశాలల్లోనూ ప్రతిభా వ్యుత్పత్తులున్న కొందరు విద్యార్థులకు గుర్తింపు పొందిన ఇంజనీరింగ్ కళాశాలల్లో స్థానం దొరుకుతుందా లేదా అన్నది ఆలోచించవలసి ఉంటుంది.

చట్టబద్ధమైన అధికారాలు సంక్రమించిన సాంకేతిక విద్యా మండలి కొలిపారి జులై 6వ తేదీ సమావేశమవుతున్నది. సాంకేతిక విద్యా నిపుణుల బృందం ఒకటి ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు సందర్శించి అక్కడి వసతులు తనిఖీ చేసిన మీదట వాటి భవిష్యత్తు నిర్ణయించాలని ఈ సమావేశం భావించవచ్చు. ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో కొని కళాశాలను ఏర్పాటు చేసిన కర్ణాటక రాష్ట్రంలో ప్రస్తుతం ఇటువంటి 27 కాలేజీలు అత్యధిక మొత్తంలో కాపిటేషన్ ఫీజు, ట్యూషన్‌ఫీజు గుంజుతున్నాయి. ఈ విషయంలో అన్ని రాష్ట్రాల కంటే మహారాష్ట్ర పై మెట్టున ఉంటూ 55 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలను, 102 పాలిటెక్నిక్‌లను నడుపుతోంది. ఇవన్నీ 1983 నుంచికేవలం రెండేళ్ల లోపు పైకి వచ్చినవే. దేశంలో కర వేగంతో ప్రైవేటు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు అవతరిస్తున్న తీరు దిగ్భ్రాంతి కలిగించక మానదు. సాంకేతిక విద్యాభ్యాసానికి పెరుగుతున్న గిరాకీని తట్టుకోగల శక్తి ప్రభుత్వానికి లోపించిందన్న విషయం ఈ పరిస్థితి రుజువు చేస్తోంది. 1947-48లో దేశంలో కేవలం 38 డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యలో డిప్లమా ఇచ్చే 53 విద్యా సంస్థలు మాత్రమే ఉండేవి. ఏటా అప్పట్లో సుమారు మూడు వేల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు, 4 వేల మంది డిప్లమా హోల్డర్లు బయటపడుతుండేవారు. ఇంజనీరింగ్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు ఆనాడు అసలేలేవు. కానీ ప్రస్తుతం గుర్తింపు పొందిన 160 ఇంజనీరింగ్ కాలేజీలు, 500 పాలిటెక్నిక్‌లు నడుస్తున్నాయి. 80 పోస్టుగ్రాడ్యుయేట్ కళాశాలలున్నాయి.

1983 వరకు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు మూడింటిలో మాత్రమే ప్రైవేటు ఇంజనీరింగ్ టెక్నికల్ కళాశాలలుండేవి. కేంద్ర ప్రభుత్వం వెంట తడుముతూ తీసుకున్న చర్యల వలితంగా 1983 జూన్‌లో ఆంధ్రప్రదేశ్, బీహార్ కాపిటేషన్ ఫీజు రద్దు చేశాయి. అయితే కాలవ్యవధిలో క్రమంగా కాపిటేషన్ ఫీజును నిర్మూలించేందుకు కర్ణాటక శాసనం చేసింది. అయితే ఈ లోపల మహారాష్ట్ర ప్రభుత్వం లెక్కలేన్నని ప్రైవేటు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటుకు పచ్చజెండా ఊపింది. గుర్తింపు పొందిన ప్రభుత్వ కళాశాలలు 300 నుంచి 500 రూపాయలవరకు ట్యూషన్ ఫీజు వసూలు చేస్తుండగా ఈ ప్రైవేటు కాలేజీలు ఏటా 6 వేల నుంచి 6,500 రూపాయల వరకు ట్యూషన్ ఫీజు లాగుతున్నాయి. ఇక సీటు సంపాదించడానికి విద్యార్థులు రహస్యంగా ఎంత ముడుపులు చెల్లిస్తున్నారో ఊహించవచ్చు. ఈ కాలేజీల సీట్లలో 10 శాతం మాత్రమే సీటీ యాజమాన్యాలు తమ కోటా కింద ఇచ్చుకునే అవకాశం ఉంది. మిగతా సీట్లు మెరిట్ మీద కేటాయించవలసి ఉంది. గత రెండేళ్ల కాలంలో ఈ రాష్ట్రంలో ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి గ్రాంటు కింద తీసుకోకుండా స్వంత పెట్టుబడితో అవతరించిన ఇంజనీరింగ్ కళాశాలలు 24,పాలిటెక్నిక్‌లు 112 ఉన్నాయి.

గుర్తింపు పొందకపోయిన ఈ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలకు మాజీ ముఖ్యమంత్రులు, దేశ నాయకుల పేర్లు పెడుతుంటారు. ఎల్. పి. సాహి పేరిట సామాజిక, వృత్తి విద్యా బోధన జరిపేందుకు ముజఫర్‌పూర్‌లో ఉన్న విద్యాసంస్థకు ఇటీవల విద్యా సాంస్కృతిక వ్యవహారాల సహాయ మంత్రి పేరుపెట్టారు. దర్భంగాలో జగన్నాథ్‌మిశ్రా పేరు మీద ఒకసాంకేతిక విద్యా సంస్థ ఉంది. బొంబాయిలో గత నాలుగేళ్ళ కాలంలో రామారావ్ ఆదిక్ ఇన్‌స్టిట్యూట్ అనే బెంగాలీ, వసంత దాదాపాటిల్ ప్రతిష్ఠాన్ వంటి సాంకేతిక విద్యా సంస్థలు లెక్కలేనన్ని మొలుచుకొచ్చాయి. పంజాయ్‌గాంధి, జవహర్‌లాల్ నెహ్రూల పేర్లు పెట్టుకున్న గుర్తింపు పొందని ఇంజనీరింగ్ కాలేజీలెన్నో ఉన్నాయి. ఇలాంటి పేర్లు పెట్టుకున్న కాలేజీలకు ప్రభుత్వం గుర్తింపు ఉందనీ, లేకున్నాపాంత పక్షం అరిడరంతలుంటాయనీ ప్రజలు నమ్ముతుంటారు. మరికొత్త అధికారాలు సంక్రమించిన సాంకేతిక విద్యామండలి ఈ కాలేజీల భవిష్యత్తు ఎటు తేలుస్తుందో వేచి చూడవలసిందే. 51 మంది సభ్యులతో సాంకేతిక విద్యా మండలి విస్తృత పరిమాణంలో ఏర్పడింది. కేంద్ర మానవ వనరుల శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చైర్మన్‌గా సాంకేతిక విద్యా శాఖ సలహాదారు శ్రీ అశోక్ చంద్ర కార్యదర్శిగా, ఈ మండలి దేశంలో సాంకేతిక విద్యా వ్యవస్థను క్రమబద్ధం చేస్తుందని భావిస్తున్నారు. సాంకేతిక విద్యా సంస్థల పనితీరు సమీక్షకు మండలి ఒక బోర్డును ఏర్పాటు చేస్తుందని తెలుస్తోంది. ఈ బోర్డుకు సాంకేతిక విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయడానికి, గ్రాంట్లు నిలుపు చేయడానికి అధికారాలుంటాయి. సాంకేతిక విద్యా శాఖ నిధులన్నీ ఈ బోర్డు చేతుల మీదే కేటాయింపు జరుగుతుంది. ప్రస్తుతం సాంకేతిక విద్యకు బడ్జెట్‌లో కేటాయించిన 200 కోట్ల రూపాయలు చాలవనీ, సాంకేతిక విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలంటే 1600 కోట్ల రూపాయలు అవసరమనీ భావిస్తున్నారు.

పుదుచ్చేరి ప్రభుత్వము

రెవెన్యూ శాఖ

జి. ఓ. ఎమ్. ఎస్. నెం. 63, తేది : 23-6-88

ప్రకటన

పుదుచ్చేరి ప్రభుత్వము వారు ఈ విగువ షెడ్యూలులో చూపబడిన భూములు ప్రజోపయోగము నిమిత్తము అనగా యానాంలోని అగ్నిమాపక కేంద్రము అగ్నిమాపక సిబ్బంది వసతి గృహనిర్మాణమునకు తగినవిగా యున్నవని భావించి, సదరు భూములను సేకరించవలసి, ఇందుకుగాను దాఖలుచేయబడవలసిన పూర్తిపరిహారమును ప్రభుత్వనిధులు(పబ్లిక్ రెవెన్యూ) నుండి మంజూరు చేయవలసి య

'మన్మథ సామ్రాజ్యం'లో రము, పద్మలత

గ్రంథాలయాల అభివృద్ధికి విస్తృతంగా చర్యలు

(విత్తులూరి వెంకటేశ్వర్లు)

హైదరాబాద్, జూన్ 27:

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేధావులకు విద్యావంతులకు మంచి ప్రోత్సాహం లభిస్తుందని హైదరాబాద్ నగర గ్రంథాలయసంస్థ అధ్యక్షుడు, యువ న్యాయవాది శ్రీ అడ్డా శ్రీనివాస్ "ఆంధ్రపత్రిక"కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపాడు.

తాను 1982లో యువ న్యాయవాదుల సంఘాన్ని స్థాపించి దానికి కార్యదర్శిగా ఎన్నికై వారి సమస్యలు పరిష్కరిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రారంభం కాకముందే రామారావును కలుసుకొని వారికి యువన్యాయవాదుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించామని తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరి హైదరాబాద్ నగర కమిటి సంయుక్త కార్యదర్శిగా, సికింద్రాబాద్ సివిల్ కన్వీనర్‌గా పని చేసి నగరంలో భారీఎత్తున సభ్యులను చేర్పించానని నగరంలో అనేక మందికి వాహనాలపై స్టేటస్ తొలగించి పేద ప్రజలను అదుకున్నామని సికింద్రాబాద్‌లోని అనేక కాలనీ సంఘాలకు సలహాదారుగా ఉన్నానని అయన తెలిపాడు.

హైదరాబాదునగరంలోగలనగర గ్రంథాలయం ఆంధ్రప్రదేశ్‌లోకెల్ల అన్ని సౌకర్యాలుగల అతిపెద్ద గ్రంథాలయమని దీనిలో 86 బ్రాంచీలు, రెండు సంచార గ్రంథాలయాలు ఉన్నాయని ఇందులో మూడు శ్రీలకు బాలలకుఒకటి ఉన్నాయని దీనిని 1974లో నిర్మించారనిఅయినా దీనిలోఇవ్వాల్సౌకర్యాలున్నట్లు చాలా మందికి తెలియదని ఈ లైబ్రరీలో అది, మంగళవారాలలో దృశ్య శ్రవణ యంత్రాల ద్వారా వైజ్ఞానిక ఆరోగ్య విషయాలపై ప్రదర్శన నిర్వహిస్తారని అంతేగాక 16 యం. యం. ప్రొజెక్టర్ ద్వారా లైబ్రరీలోని అన్ని బ్రాంచీలలో రోజు ఒక బ్రాంచీలో లైబ్రరీల ప్రాముఖ్యత గురించి ప్రదర్శన నిర్వహిస్తామని అయన తెలిపాడు.

నగరంలోని లైబ్రరీలో7,89.745 పుస్తకాలు ఉన్నాయని ప్రతి సంవత్సరం 35 లక్షల మంది లైబ్రరీలకు వస్తున్నారని సుమారు 44,154 మంది శాశ్వత సభ్యులు ఉన్నారని అయన అన్నాడు.

1962 నుండి నేటివరకు ముఖ్యమైన అన్ని పత్రికలు క్రమపద్ధతిలో భద్రపరిచారని, అంతేగాక ఈ లైబ్రరీలో పాఠ్య పుస్తకాలు గూడా వుంటాయని ప్రతిరోజు 200 మంది చదువుకొని వెళ్తారని అయన తెలిపాడు. త్వరలో తాను అన్ని బ్రాంచీలు సందర్శించి అన్ని బ్రాంచీలలో రిపేర్లు చేయించి క్రొత్త రకాల పుస్తకాలు తెప్పించి పునర్వ్యవస్థీకరిస్తానని, లైబ్రరి ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు వాటి పని తీరుపై సమీక్ష చేసి ప్రజలకు అందుబాటులో వుండే విధంగా వాటిని తీర్చిదిద్దుతానని. ఇంత వరకు నిర్లక్ష్యం చేయబడిన ప్రాంతాలలో క్రొత్త బ్రాంచీలను నెలకొల్పుతానని అయన తెలిపాడు.

బాలల గ్రంథాలయంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి నూతన పంథాలో మరికొన్ని బాలల గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తానని, బ్రాంచి గ్రంథాలయాలు లేని బోర్డు సంచార గ్రంథాలయ సౌకర్యం కల్పిస్తామని గ్రంథాలయాలు సామాన్య మానవుడికి సైతం అందుబాటులో వుండే విధంగా కృషి చేస్తానని అయన తెలిపాడు.

భారతదేశంలో మొట్టమొదటి సారిగా మన రాష్ట్రంలోని నగర గ్రంథాలయంలో పబ్లిక్ వీడియో లైబ్రరీ కోరకు ప్రభుత్వం ద్వారా కృషిచేసి దానిని నెలకొల్పుతానని అయన హామీ ఇచ్చాడు.

కాలానుగుణంగా ముఖ్యమైన, నవీన క్రొత్త పద్ధతిలో విద్యార్థులకు యువకులకు, శాస్త్రజ్ఞులకు, రచయితల వారికి అందరికి అందుబాటులో ఉండేవిధంగా లైబ్రరిని ఏర్పాటు చేస్తానని అయన హామీ ఇచ్చాడు.

గత 18 నెలల నుండి పుస్తకాలు కొనుగోలు చేయలేదని లైబ్రరీల పునర్వ్యవస్థీకరణ పూర్తి అయినతర్వాత అన్ని లైబ్రరీలలో క్రొత్త పుస్తకాలు తెప్పిస్తామని పుస్తకాలకై ఎక్కువనిధులు కేటాయిస్తామని అయన తెలిపాడు.

వివిధ రంగాలలో నిష్ణాతులను కమిటీ మెంబర్లుగా ఏర్పాటుచేసి పుస్తకాలు కొనుగోలు చేస్తామని రాష్ట్ర దుర్యోగసంత్రిణనై వుంచిననమ్మకాన్ని వమ్ము చేయకుండాలైబ్రరీసఅభివృద్ధిచేస్తానని అయన హామీ ఇచ్చారు.

ఖుచ్చయ్య చౌదరి పదవీకాలం పొడిగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 27:

రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ జి. బుచ్చయ్య చౌదరి పదవీకాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం జూలై 11వ తేదీ నుంచి మరో సంవత్సరం పాటు పొడిగించింది.

జూలై 4న మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్, జూన్ 27:

రాష్ట్రమంత్రివర్గ సమావేశం జూలై 4వ తేదీ ఉదయం 10గంటలకు సచివాలయంలో జరుగుతుంది.

విద్యుత్ కోతకు బ్రేకులు లేవు

సూర్యాపేట, జూన్ 27:

లక్ష్యం కలిసివస్తే ఈ నెలలో మన జలాశయాలలోకి సరిపడే నీరు వస్తే జూలైనెలలో విద్యుత్ కోతను ఎత్తివేయవచ్చు. కాం ప్రభావం ఇదేవిధంగా ఉంటే ఏమి చెప్పలేమని, సూర్యాపేట తాలూకాలోని మోతె మండలంలోని హుజిళ్ళగూడెం గ్రామంలో ఆదివారం నాడు 33/11 కె. వి. విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ సందర్భంగావిలేఖరులు అడిగిన ప్రశ్నకు, విద్యుత్‌శాఖమంత్రి శ్రీ నిమ్మ రాజిరెడ్డి చెప్పారు. శ్రీ రాజిరెడ్డి మరొక ప్రశ్నకు జవాబిస్తూ, లోవోల్టేజి సమస్యను తీర్చుటకు విద్యుత్ కేంద్రాలను నిర్మిస్తున్నామని, వాటి నిర్వహణ దాధ్యతఐ.టి.ఐ. డిప్లొమా హోల్డర్లకు ఒప్పచెప్పాలని, దీని వలన నిర్వహణ భద్రత లగ్గుతుందనే భావనలో తెలుగుదేశం ప్రభుత్వం ఉందని, దానికి విద్యుత్ ఉద్యోగ సంఘాలు అడ్డుతగలడంవల్ల ఇవి నిరుపయోగంగాఉన్నవని. జూలై నెలలో ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరిపి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మంత్రి శ్రీ రాజిరెడ్డి వివరించాడు.

గ్రామాధికారుల వ్యాజ్యం

హైదరాబాదు, జూన్ 27:

(58)సంవత్సరముల వయోపరిమితి ఉన్న గ్రామాధికారులనందరిని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుప్రకారం గ్రామ సహాయకులుగా నియమించటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందున గ్రామాధికారుల సంఘం హైకోర్టులో వేసిన "కోర్టు ధిక్కరణ వ్యాజ్యం" ఈనెల 17నరోజు న్యాయమూర్తులు జస్టిస్, శ్రీజయసంధ్రారెడ్డిజస్టిస్ రార్డర్ అలీఖాన్, జస్టిస్ శ్రీ పాండురంగారావు గారలతో కూడిన ఫుల్‌బెంచి ముందు విచారణకు వచ్చి, లడ్డ్యుమెంట్లు పూర్తి అయ్యి 24వ రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలుచేయుటకు ఆదేశించినదని ఆంధ్రప్రదేశ్ అర్హత కలిగిన గ్రామాధికార సంఘ అధ్యక్షుడు శ్రీ సి. ప్రసాదరావు తెలిపాడు.

గ్రామాధికారుల తరపున ప్రముఖ సీనియర్ న్యాయవాది శ్రీ ఎస్. రామచంద్రరావు హాజరైనాడు.

మూడునమ్మకంతో బాలుని బలి

గ్వాలియర్, జూన్ 27:

దాయిజ్ఞి బలియిస్తే గుప్త నిధి దొరుకుతుందన్న దురాశలో ఒక పసికందును బలియిచ్చిన ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది.

పంచమపూర్ సర్వేసీ గ్రామంలో రామస్వరూప్‌సికార్వర్ అనే వ్యక్తి తమ్ముడు రామ్‌జిలాల్‌తోను మరో వ్యక్తి సహాయంతో అదే గ్రామానికి చెందిన 'సోను' అనే 4 సంవత్సరాల బాలుణ్ణి గత శనివారం గుప్త నిధి ఉన్న స్థలం దగ్గరకు తీసుకువెళ్ళి బలి ఇచ్చాడు. ఆ వెంటనే ఆ స్థలాన్ని త్రవ్వి చూస్తే నిధి దొరకలేదు సరికదా చేతులకు బేడీలు పడ్డాయి.

సోను అనే బాలుని తండ్రి శ్రీసొబరన్ సింగ్ సికార్వర్ గత శనివారం నుండి తన కొడుకు కనపడటంలేదని దోగ్రా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, ఆ సబ్ డివిజనల్ అధికారి ఒక పోలీసు బృందంతో గ్రామాన్ని మొత్తం శోధించారు. రామస్వరూప్ ఇంట్లో రక్తం మరకలతో వున్న సోను దుస్తులు కనబడటంతోరామస్వరూప్‌ను, అతనికి సహకరించిన ఇద్దరినీ సోమవారం అరెస్టు చేశారు.

పరారయిన భర్తపై క్రూరత్వం అభియోగం

భోపాల్, జూన్ 27:

పెళ్ళయ్యి నెలరోజులయిన భార్యతో కలవక క్రూరత్వానికి పాల్పడ్డారన్న నేరంపై పోలీసులు ఓ భర్తపై వింత కేసును నమోదు చేశారు.

శ్రీమతి సంధ్యాశర్మకు, ఆమెభర్త శ్రీ సుధీర్ శర్మలకు వివాహమై నెలరోజులే అయింది. అయితే అప్పటి నుండి తన భర్త కనపడటం లేదని, అంతేగాక తాను రు.25 వేలు కట్నంగా తేలేదని వేధించాడని శ్రీమతి సంధ్యాశర్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు మహా తెలివిగా ఆ 'కనిపించని' భర్తపై భార్యతో కంపలేదని, ఇది క్రూరమైన చర్య అని దూషిస్తూ కేసు నమోదు చేశారు.

స్థానిక హైదరగూడాలో అపోలో డయాగ్నోస్టిక్ క్లినిక్‌ను వైద్యఆరోగ్య శాఖ మంత్రి డా॥ డి. వెంకటేశ్వరరావు సోమవారం ప్రారంభించినప్పటి దృశ్యం. ఈ చిత్రంలో సంస్థ యాజమాని డాక్టరు వి. సి. రెడ్డి కూడా ఉన్నారు.

ఆ రామునికి హనుమాన్, ఈ రామునికి రాజేశ్వర్

హైదరాబాద్, జూన్ 27:

రాష్ట్ర లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడిగా మనకొనగర్ శాసన సభ్యుడు శ్రీ శ్రీపతి రాజేశ్వర్ సోమవారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టారు.

బషీర్‌బాగ్‌లో పరిశ్రమ భవన్‌లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో అసంఖ్యాకమైన ప్రజావెల్లువ మధ్య పలువురు రాష్ట్ర మంత్రుల సమక్షంలో శ్రీ శ్రీపతిరాజేశ్వర్ నూతన బాధ్యతలను స్వీకరించారు.

ఈ సందర్భంగా పార్లమెంటులో తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ పి. ఉపేంద్ర మాట్లాడుతూ శ్రీరాజేశ్వర్‌ను చూసినప్పుడు రామభక్త హనుమాన్ జ్ఞాపకం వస్తారని అనాడు శ్రీరామచంద్రుడికి అంజనేయుడు ఎలా ఉన్నాడో ఈనాడు అన్నగారికి శ్రీరాజేశ్వర్ అలా ఉన్నారని అన్నారు.

మనం అంతా తెలుగుదేశంపార్టీ పెట్టిన తరువాత పార్టీలో చేరాము. శ్రీ ఎన్టీఆర్ పార్టీపెట్టకముందే మూడు దశాబ్దాలక్రితం ఎన్టీఆర్ అభిమాన సంఘంపెట్టి ఎన్టీఆర్‌కుఅభిమానపాత్రుడయ్యారని ఆయన అన్నారు.

ఈనాడు విద్యుత్‌కొరత కారణంగా పెక్కు పరిశ్రమలు మూతపడుతున్నాయని ఈ తరుణంలో శ్రీ రాజేశ్వర్ గురుతరమైన బాధ్యత వహించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

నూతన బాధ్యతలు చేపట్టిన శ్రీశ్రీపతిరాజేశ్వర్ మాట్లాడుతూ అన్నగారు ఏ విశ్వాసం తనపై ఉంచి ఈ బాధ్యతలు అప్పచెప్పారో వాటిని సక్రమంగా నిర్వహిస్తానని అన్నాడు.

మీలో ఒక వ్యక్తిగా యీ కార్యక్రమాలలోపాలుపంచుకుంటానని ఆయన అన్నారు.

ఈకార్యక్రమానికి రాష్ట్ర టూరిజం శాఖామంత్రి డాక్టర్ అల్లాడి రాజకుమార్ అధ్యక్షత వహించాడు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర పండా యన్‌రాజ్ శాఖమంత్రి శ్రీ కరణం రామచంద్రరావు, రోళ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ కె.ఆనారెడ్డిసహకార శాఖ మంత్రి శ్రీ ఎస్. యడిరాజారావు చిన్నతరహా నీటివనటుల శాఖ మంత్రి శ్రీ దుమ్మల నాగేశ్వరరావు, సాంకేతికశాఖ మంత్రి శ్రీ డి. సత్యనారాయణ, న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. వి. నర్సింగరావ్, మాజీ అధ్యక్షుడు శ్రీ టి. కృష్ణారెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ కె. రామమోహన్‌రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ వి.వి.ఆర్. శాస్త్రి పలువురు అధికారులు అనధికారులు హాజరైనారు.

పూరీ శంకరులను ప్రాసిక్యూట్ చేయండి : బి.జె.పి డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 27:

హిందూధర్మాన్ని విచ్ఛిన్నం చేసే విధంగా, ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రకటనలు చేస్తున్న పూరీ శంకరులను ప్రాసిక్యూట్ చేయమని బి.జె.పి అఖిల భారత కార్యదర్శి శ్రీ ఇంగాడు లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.

హరిజనులను, బడుగువర్గాల వారిని కించపడుస్తున్న నిరంజన్ దేవతీర్థ అదిశంకరుడు పీఠానికి అధిపతి అవటం సిగ్గుచేటని ఆయన విమర్శించాడు.

ఈ సంవత్సరపు అత్యంత శృంగారమయ చిత్రం,

జూలై 1 శుక్రవారంనాడు బ్రహ్మాండమైన విడుదల

స్కైలైన్ 70mm ఆసంద్ 70mm

రోజూ 4 ఆటలు 1-45 4-00 6-45 9-45

"ఫ్లేమ్ ఇన్ అన్ రియో", "గ్వెండోలైన్" మరియు "ఆడమ్ & ఈవ్" వంటి శృంగార చిత్రాలను మించిన శృంగారమయ చిత్రం.



"ది సిన్ ఆఫ్ ఆడమ్ & ఈవ్"

అడ్వాన్స్ బుకింగ్ : స్కైలైన్‌లో ఉ. 11 గంటల నుండి సా. 6 గంటల వరకు నిర్విరామంగా గలదు. ఆసంద్‌లో ఉ 11 గం. నుండి మ. 1 గంట & సా. 4-30 నుండి 5-30 గం. వరకు.

— సాయి కిరణ్ ఎంటర్‌ప్రైజెస్ రిలీజ్ ఫోన్ : 75203.

తాజా సంచికలోని మజాలు!

నవ చలనచిత్ర వారపత్రిక

సినిమారంజని

★ అందాల వేదికగా "యువరత్న" పుట్టిన రోజు పండుగ విశేషాలు!!
★ కళాబంధు కొత్త చిత్రంలో హీరో ఎవరో... తెలుసుకోవాలని వుందా?!
★ కాశ్మీర్ వెళ్ళొచ్చిన 'సినిమా రంజని'
★ తమిళ అమ్మాయి- తెలుగు అబ్బాయి ప్రేమించుకుంటే ఏమవుతుంది?!
★ రా...! రా...! నువ్వే నా సర్వస్వం... నాకో బిడ్డనివ్వు అంటుందో వన్నెల సుందరి... ఎవరా సుందరి?!
★ రేలంగికి 'వారసుడొచ్చాడు' ఎవరా వారసుడు?! తెలుసుకోవాలని వుందా?! వెంటనే తాజా సంచిక చూడండి.
★ వేలాది అభిమానుల మధ్య బాలకృష్ణ కొత్త చిత్రం ప్రారంభ విశేషాలు!!

ముద్దులొలికే ముఖచిత్రంలో 'డేషింగ్ హీరో' కృష్ణ

ముచ్చటైన మధ్యపేజీ మనోరంజనిలో 'జానకి రాముడు' నాగార్జునతో విజయశాంతి

ఆఖరి పేజీ అందాల్లో 'సిల్క్ సుందరి స్మిత'

టి.వి. రామాయణం- సంచలన చర్చా వేదిక, సీరియల్- మూవీ ముచ్చట్లు, మజాలు, మరెన్నో హాట్ హాట్ వార్తలు తాజా సంచికలో విశేషాలు!!

24 పేజీలు - వెల రెండు రూపాయిలే!

సినిమా రంజని ★ ఆంధ్రపత్రిక సంస్థ నుంచి మరో ఆణిముత్యం!



28 జూన్, 1988

ఉ. 7-00 ఉదయం ప్రసారాలు
మ. 12-45, 4.00 ఉన్నత విద్యా కార్యక్రమాలు
సా. 6-00 యువజన కార్యక్రమం
6-25 వయోజన విద్య
6-35 నిత్య కృష్ణస్వామి భరత నాట్యం
6-45 వ్యవసాయదారుల కార్యక్రమం
7.00 స్వరరాగసుధ-సీరియల్
7-30 వార్తలు
7.40 జాబులు-జవాబులు
8.10 మహిళల కార్యక్రమం స్వల్పకాలిక వసతి గృహాల వివరాలు

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాచార్
9-00 నిర్మల-సీరియల్
9-30 ఇంగ్లీషులో వార్తలు
9-50 జాతీయ సంగీత కార్యక్రమం-ఎ. కన్యా కుమారి వయొలిన్ వాద్యం
10-20 మహారాజారంజిత్ సింగ్ ప్రత్యేక కార్యక్రమం
10-40 దిలీప్ ఫాల్కే-సీరియల్



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Hyderabad - 29. Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : 68092 68037